18-10Pg1FKV.qxd:18-10Pg1FKV.qxd 1/1/02 7:42 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 257 పేజీలు: 16 వెల: 6.50

బీహార్‌లో మళ్లీ గెలుస్తాం: అమిత్ షా 5లో

అమెరికాలో మిన్నంటిన దీపావళి వేడుకలు







సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలిచిన విద్యార్థులతో సీఎం చంద్రబాబు

## భవిష్యత్తుకు బాటలు
# సంస్కరణలే

**'సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్' పోటీల విజేతలకు బహుమతులు అందించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ అక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా.. సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లోని విజేతలు శుక్రవారం ముఖ్యమంత్రిని రాష్ట్ర సచివాలయంలో కలిశారు. 13 ఉమ్మడి జిల్లాలకు చెందిన 17మంది విద్యార్థినీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా విజేతలకు సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీఎస్టీసంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా?అని వారిని సీఎం అడిగారు. నిత్యావ >>2


మీడియాతో చత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్

# వనం వీడి జనంలోకి..
## మావోయిస్టు అగ్రనేత ఆశన్న సహా
# 218 మంది లొంగుబాటు


శుక్రవారం లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత ఆశన్న

**లొంగిపోయినవారికి మూడేళ్లపాటు ఆర్థిక సాయం: చత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్**

**జనజీవనంలోకి వచ్చిన వారికి సహకరిస్తాం: హోంమంత్రి విజయ్‌శర్మ**


శుక్రవారం జగ్దల్‌పూర్‌లో ఆయుధాలు వదిలి లొంగిపోయిన మావోయిస్టులు

**ఆయుధాలు వీడినా ఉద్యమ పంథా మారదు**

**లొంగిపోయే వారు నాకు ఫోన్ చేస్తే సహకరిస్తా: ఆశన్న**

**చర్ల, అక్టోబరు17, ప్రభాతవార్త:** వనం వీడి జనంలోకి వచ్చిన మావో యిస్టు అగ్రనేత తక్కెళ్లపల్లి వాసుదేవరావు (ఆశన్న) రూపేస్ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ సభ్యులు రాజమన్, రనిత, బాస్కర్, మీనా ప్రసాద్‌తో సహ వివిధ కేడర్లకు చెందిన 218 మావోయిస్టులు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి అరుణ్ సావో, హోం మంత్రి విజయ్ శర్మ, డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ సమక్షంలో శుక్రవారం లొంగిపోయారు. బీజాపూర్ కాంకేర్‌లో ఆయుధాలతో లొంగిపోయిన వారందరినీమూడు ప్రత్యేక బస్సుల్లో జగ్దల్‌పూర్ తరలించారు. ఆశన్నకు ప్రత్యేక వాహనం సమకూర్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో >>2


హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ రమేశ్‌తో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

# హైకోర్టు జడ్జిగా జస్టిస్ రమేష్ ప్రమాణం

**విజయవాడ,అక్టోబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ దొనాడి రమేశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ రమేశ్ చే న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. గతంలో ఎపి హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తూ జస్టిస్ రమేశ్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. మరలా ఎపి హైకోర్టుకు న్యాయమూర్తిగా తిరిగి బదిలీ కావడంతో ఆయనతో చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాస్, అదనపు >>2

# రాష్ట్రంలో 1.58 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** పేదలకు మెరుగైన వైద్యసేవలు చేరువ చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీపీఎం-జేఎవై), ఎన్టీఆర్ వైద్యసేవ ఆరోగ్య భీమా పథకాలకు అర్హత పొందిన కుటుంబాలు ఆంధ్రప్రదేశ్‌లో 1.58 కోట్లు ఉన్నాయని జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) వెల్లడించింది. రాష్ట్రంలో ఏబీపీఎం-జెఏవై కింద 78,65, 341 కుటుంబాలు ఉంటే, ఎన్టీఆర్ వైద్య సేవకింద 90,30,658 కుటుంబాలు ఉన్నట్లు పేర్కొంది. భోపాల్‌లో నిర్వహించిన పీఎం-జేఏవై,ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఏబీడీఎం)జాతీయ సమీక్షలో 2024-25వార్షిక నివేదికను గురువారం విడుదల చేశారు. ఈకీలక పథకాల ద్వారా దేశంలో ఆరోగ్యరంగం బలోపేతానికి >>2

# శనగ రైతును ఆదుకుంటాం


వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడఅక్టోబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** రబీ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా శనగ పంట సాగు చేసే రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మంత్రి భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా రైతుల పట్ల కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు అభ్యున్నతే మా లక్ష్యం. ప్రతి రైతు అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన విత్తనాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు వ్యవసాయ శాఖ ఇప్పటికే జిల్లాల వారీగా అం చనా వేస్తోందని, ప్రతి రైతు అవసరాలకు సరిపడే విత్తనాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు కష్టపడి పండించే ప్రతి గింజ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమవుతుంది. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని అన్నారు. రైతు కోసం కొత్త ఆలోచనలు, సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయం లాభదాయకంగా మారాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ప్రత్యేక దిశానిర్దేశాలు ఇచ్చారు. రైతు ఆదాయాన్ని పెంచే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అని మంత్రి పేర్కొన్నారు.

# చేయి దాటిన పసిడి



**రూ. 1.35 లక్షలు పైనే**

**కిలో వెండి రూ. 2.03 లక్షలు**

## బులియన్ మార్కెట్‌పై ధన్‌తేరాస్ ఎఫెక్ట్

**ముంబయి, అక్టోబరు17:** దేశవ్యాప్తంగా బంగారం ధరల్లో ఎక్కడా తగ్గుముఖం కనిపించడంలేదు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 కేరట్ల బంగారం 1.35 లక్షలు దాటింది. శుక్రవారం పదిగ్రాముల మేలిమి బంగారంధర రూ.1,35,250కిచేరింది. 22 కార్యట్ల ఆభరణాల బంగారం పదిగ్రాములు 1,21,725కి పెరిగింది. కిలో వెండి రూ.1.81 లక్షలకు పెరిగింది.అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి యుఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, ఇండో అమెరికా వాణిజ్య ఒప్పందంలో జాప్యం, భౌగోళిక ఉద్రిక్తతలు, వంటివాటికితోడు ధంతేరస్, పెళ్లిళ్ల సీజన్ >>2

# కౌలు రైతులకూ విశిష్ట గుర్తింపు

**భూములున్న రైతులతో సమానంగా ప్రయోజనాలు**

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కౌలురైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీని ద్వారా భూములున్న రైతులతో పాటే వీరు కూడా వివిధ రాయితీ పథకాలు,ప్రయోజనాలు పొందే వీలుంటుంది. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం భూములున్న రైతులకే విశిష్టగుర్తింపు సంఖ్య ఇస్తోంది. వెబ్ లాండ్ ఆధారంగా రైతుల భూముల వివరాలను అనుసంధానం చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలకు అనుగుణంగా వ్యవసాయశాఖ కౌలు రైతుల గుర్తింపు సంఖ్య జారీపై దృష్టిపెట్టింది. ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించి విధి విధా >>2

## ఉప్పాడ మత్స్యకారుల కోసం
# 100 రోజుల ప్రణాళిక



**వారి జీవితాల్లో మార్పుతెస్తాం**

## చేపలవేట సామర్థ్యం పెంచుతాం:డి సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకువచ్చేందుకు పవన్ కల్యాణ్ అధికార యంత్రాంగం, శాస్త్రవేత్తలతో చర్చించారు. క్యాంపు కార్యాలయంలో 100 రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విశాఖ శాస్త్రవేత్తలతో సమీక్ష నిర్వహించారు.మత్స్యకారులలో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించేందుకు ఉన్న అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా చర్చించారు. కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలు అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని తెలిపారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం తదితర అంశాలపై విశాఖ సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఆయన సూచనలను అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు. **100 రోజుల సమయం ఇవ్వాలి:** ఇటీవల ఉప్పాడలో పర్యటించిన పవన్ కల్యాణ్ ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్‌ను కచ్చితంగా నిర్మిస్తామని హామీఇచ్చారు. ఇందుకు కేంద్రం >>2

# ఎక్కడి గొంగళి అక్కడే!

**విజయనగరం జిల్లాలో కార్యాచరణ అంతంతమాత్రమే!**

**గుణపాఠాలు నేర్చుకోని టిడిపి నేతలు!**

**తేలని పార్టీ అధ్యక్షుని ఎంపిక**

**విజయనగరం,అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పూర్వాశ్రమంలో ఎదురైన అనుభవాల నుంచి తెలుగుదేశం పార్టీ గుణపాఠాలు నేర్చుకోవడం లేదనిస్తుంది. పావలా పనికి ముప్పావలా ప్రచారం చేసుకుంటూ కాలక్షేపం చేస్తోంది గానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితికి అనుగుణంగా అడుగులు వేయలేకపోతోంది. ఇందుకు ఇప్పటికే అనేకానేక సంఘటనలు ఆవిష్కృతమయ్యాయి. 'ప్రజలే దేవుళ్ళు-కార్యకర్తలే పునాది' అనే నినాదం కేవలం సినిమా డైలాగ్ లాగానే మిగిలిపోయింది తప్పించి వాస్తవానికి ఎంతో దూరంగా ఉందనేది నిర్వివాదాంశం. ప్రస్తుత సో కాల్డ్ ఎమ్మెల్యేలు, మంత్రుల్లో చాలామంది 'తప్పించుకు తిరుగు వాడు ధన్యుడు సుమతి' అనే టైపులో ఇటు పిలిస్తే అటు, అటుపిలిస్తే ఇటు చూస్తూ ప్రజలు, క్యాడర్‌తో డిస్టెన్స్ మెయింటెన్ చేస్తున్నారనేది కూడా నిత్యానుభవమే. తమ పరిస్థితి ఇలా తయారైందేంటి చెప్మా అని కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు నిర్వేదంతో బాధ పడుతూ ఓ పనీ లేక, ఓ పదవీ లేక, చేతికి చిల్లి గవ్వ కూడా వచ్చే అవకాశం రాక "ఎవడి గోల వాడిదే" అనే చందంగా ఉన్న ప్రస్తుత నేపథ్యంలో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ' డామిట్ మళ్ళీ కథ అడ్డం తిరిగింది' అని నసుక్కుంటూ అంత్య రథనానికి గురవుతున్నారు.

**పార్టీ ఆఫీసు ఊసే లేదు:** జిల్లా పార్టీ ఆఫీసు మార్చేస్తున్నామంటూ ఆ మధ్య పార్టీ నాయకులు నానా యాగీ చేశారు. పెళ్ళి ఊరేగింపుకెళ్ళినట్టు పదుల సంఖ్యలో నాయకులు డజనుకి పైగా కార్లు, బళ్ళేసుకుని ఊరి చివర జాగాలో ఫొటోలకి ఫోజులిచ్చి 'అదిగో పులి అంటే..ఇదిగో తోక' అనే చందంగా అంతా అయిపోయింది. ఇక రేపో మాపో కొబ్బరికాయ కొట్టేసి సాధ్యమైనంత త్వరలోనే బిల్డింగ్ కూడా లేపేస్తామని ఊదరగొట్టారు. కానీ వాస్తవానికి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అధికారమూ ఉంది.అర్థ బలం, అంగ బలం కూడా ఉంది. పైగా ఎమ్మెల్యేలు, సచివులు కూడా స్వంత >>2



# 51లక్షల మె.ట ధాన్యం కొనుగోలు లక్ష్యం
## మంత్రి నాదెండ్ల

**విజయవాడ, అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధేశించిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం >>2

18-10pg2exHMNWJQE.qxd:18-10pg2exHMNWJQE.qxd 1/1/02 7:39 AM Page 1





శుక్రవారం గనులు శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

# చేయి దాటిన పసిడి

>> వంటివి పసిడికి మరింతగా ధరలు పెంచాయి. వచ్చే ఏడాదినాటికి పదిగ్రాముల బంగారంధరలు రూ.1.50 లక్షలవరకూ ఉంటుందని బులియన్‌నిపుణులు అంచనాలువేస్తున్నారు. రానున్న కాలంలో 30శాతంవరకూ పెరిగే ప్రమాదం లేకపోలేదు. సెంట్రల్ బ్యాంకులు భారీగా బంగారం కొనుగోళ్లు, అమెరికా ఫడ్‌జిజర్వు రేట్‌కట్స్ అంచనాలు వంటివి బంగారం ధరలను అమాంతం పెంచేసాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్ పదిగ్రాములకు లక్ష దాటేసింది.
ఔన్స్ బంగారం అంతర్జాతీయ మార్కెట్‌లో 4180గా ఉంది. 2025లో సెంట్రల్ బ్యాంకులు సుమారు 1000కిపైగా టన్నులు బంగారంకొంటాయన్న అంచనాల నేపథ్యంలోబంగారం ధరలు మరింత పెరిగాయి. ఇటిఎఫ్‌ల్లో కూడా గోల్డ్ ఇటిఎఫ్‌లు రికార్డుస్థాయిలో ఉండటం ఇన్వెస్టర్ల ఆసక్తిని చూపిస్తోంది. గత ఏడాది లక్షలోపే ఉన్న పదిగ్రాముల బంగారం ఈఏడాది తొలినాళ్లనుంచి గణనీయంగాపెరుగుతూ వచ్చింది. 50శాతం వరకూ ధరలు పెరిగినట్లు బులియన్ నిపుణులుసైతం హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా వెండిధరలు కూడా హైదరాబాద్‌లో గణనీయంగాపెరిగాయి. కిలో వెండి మూడువేల రూపాయలు పెరిగి 2.03లక్షలకు చేరినట్లు అంచనా.

## ఇన్ఫోసిస్‌లో ఉన్నంతమాత్రాన సర్వజ్ఞులా..

### ఇన్ఫోమూర్తి వ్యాఖ్యలపై సీఎం సిద్దరామయ్య గరంగరం

**బెంగళూరు, అక్టోబరు 17:** కర్ణాటకలో జరుగుతున్న సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి, రచయిత్రి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి సిద్దారామయ్య శుక్రవారంనాడు ఘాటుగా స్పందించారు. తాము చేపట్టినది వెనుకబడిన తరగతుల సర్వే కాదని, జనగణన అని చెప్పారు. అది వాళ్లకే వదిలిపెట్టాను. ఇది వెనుకబడిన తరగుతల సర్వే కాదు. వాళ్లకి అర్థం కాకపోతే నేను ఏం చేయగలను ఇన్ఫోసిస్‌లో ఉన్నంత మాత్రం వాళ్లు సర్వజ్ఞులా. ఇదెంత మాత్రం వెనుకబడి తరగతుల సర్వే కాదని 20 సార్లు చెప్పాం. ఇది మొత్తం జనాభాను లెక్కించే సర్వే అని సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక వెనుకబడి తరగతుల కమిషన్ చేపట్టిన సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సర్వేలో పాల్గొన రాదని నారాయణ మూర్తి దంపతులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్యూమరేషన్ కోసం ఆ దంపతుల ఇంటికి వెళ్లినప్పుడు తమకు సర్వే అక్కర్లేదని చెప్పినట్టు అధికారులు తెలిపారు. తాము వెనుకబడిన తరగతులకు చెందిన వారముకాదని, ఆ సామాజిక వర్గం కోసం నిర్వహిస్తున్న సర్వే కావడంతో తాను ఇందులో పాలుపంచుకోవడం లేదని నారాయణ మూర్తి దంపతులు తెలిపారు. తమ విషయంలో సర్వేకు ఎలాంటి ఔచిత్యం లేదని ప్రకటిస్తూ సర్వే ఫారంపై సుధామూర్తి సంతకం చేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్టు పేర్కొంటూ మూర్తి దంపతులు డిక్లరేషన్ కూడాఇ న్ఫోసిస్ నారాయణ మూర్తి దంపతులు సోషల్ అండ్ ఎడ్యుకేషన్ సర్వేకు దూరంగా ఉండాలని తీసుకున్న నిర్ణయంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ, సర్వేలో పాల్గొనమని తాము ఎవరినీ బలవవంత పెట్టడం లేదని, ఐచ్ఛికంగా సర్వేలో పాల్గొనవనచ్చని చెప్పారు. ఇన్ఫోసిస్ మాజీ సీఈవో మోహన్‌దాస్ పాయ్ సైతం కులసమీకరణపై విమర్శలు గుప్పించారు. ఉద్యోగులకు లభిస్తున్న పెద్ద పేమెంట్లు, ప్రయోజనాలతో పోల్చుకుంటే ఇది చాలా చిన్నది. కర్ణాటకలో మంత్రలకు మంచి ఉద్యోగాలు, టక్నాలజీ, అభివృద్ధి కంటే కులం, కుల సర్వేలు, బుజ్జగింపులపైనే ఎక్కువ ఆసక్తి ఉందని అన్నారు. కర్ణాటక హైకోర్టు కూడా ఇటీవల తమ ఉత్తర్వుల్లో సోషియోఎకానమిక్, ఎడ్యుకేషన్ సర్వే తప్పనిసరి కాదని బహిరంగంగాప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివరాలపై సర్వేయర్లు పట్టుబట్ట రాదని, సేకరించిన సమాచారం మొత్తం బీసీ కమిషన్‌కు మినహా పూర్తి కాన్ఫిడెన్సియల్‌గా ఉంచాలని ఆదేశాలిచ్చింది. వెనుకబడిన తరగతుల వారికి ప్రయోజనాలు చేకూర్చేందుకు ఉద్దేశించిన సర్వేలోని సమాచారం పౌరుల హక్కులను ఉల్లంఘించేలా ఉండరాదని పేర్కొంది.

## అమెరికాతో రక్షణ ఒప్పందానికి సిద్ధమవుతున్న సౌదీ అరేబియా!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** పాకిస్థాన్-సౌదీ అరేబియాల మధ్య ఇటీవల వ్యూహాత్మక రక్షణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సౌదీ అరేబియా అగ్రరాజ్యం అమెరికాతో రక్షణ ఒప్పందం చేసుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఫైనాన్షియల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ మరికొన్ని రోజుల్లో వైట్‌హౌస్ సందర్శనకు వస్తున్నారు. ఆ సమయంలో ఈ ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నట్లు సమాచారం. సౌదీ ప్రిన్స్ వచ్చినప్పుడు ఓ ఒప్పందంపై సంతకాల గురించి చర్చలు జరిగాయని, కానీ వాటి వివరాలు అస్పష్టంగా ఉన్నాయని ట్రంప్ పరిపాలనలోని సీనియర్ అధికారి తెలిపారు. హమాస్ నాయకులే లక్ష్యంగా ఖతార్‌పై ఇటీవల ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. దీని తర్వాత యుఎస్-ఖతార్‌ల మధ్య కీలక ఒప్పందం జరిగింది. ఖతార్‌పై ఏ సాయుధ దాడి జరిగినా అది అమెరికాకు ముప్పుగా పరిగణించే ఒప్పందం అది. అలాంటిదాన్నే ఇప్పుడు సౌదీతోనూ చేసుకునేందుకు అగ్రరాజ్యం సిద్ధమైనట్లు సమాచారం. ఇక, సౌదీతో చేసుకొనే ఈ రక్షణ సహకారం తమ ప్రాంతీయ వ్యూహానికి బలమైన పునాది అని అమెరికా విదేశాంగ అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒప్పందానికి సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ రక్షణ ఒప్పందం కథనంపై అటు వైట్‌హౌస్ గాని.. ఇటు సౌదీ ప్రభుత్వం గానీ ఇప్పటివరకు ఏ ప్రకటనా చేయలేదు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సౌదీ అరేబియా ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్‌ల మధ్య ఇటీవల కీలక ఒప్పందం జరిగింది. రెండు దేశాల్లో దేనిపైనైనా జరిగిన దాడిగా భావిస్తామని, అప్పుడు ఇరువురూ ప్రత్యర్థితో పోరాడాలన్నది ఆ ఒప్పందం సారాంశం.



శ్రీలంక ప్రధాని అమరసూర్య శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ దృశ్యం

## 1.58 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా

>> చేపట్టిన చర్యలు,క్లెయింల నిర్వహణ,లబ్ధిదారుల కవరేజీ,డైనమిక్ ఎంపానల్‌మెంట్,పోర్టబులిటీలో ప్రగతిని ఈ నివేదికలో వివరించారు. దేశవ్యాప్తంగా ఏడీపీఎం-జేఎవై పథకాన్ని రాష్ట్రాలు తమ సౌలభ్యం మేరకు అమలు చేసుకునే స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ పథకం అమల్లో రాష్ట్రాల సన్నద్ధత,సామర్థ్యం,దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఇన్సూరెన్స్,హైబ్రిడ్ మోడళ్ళలో ఎంచుకునే అవకాశం ఇచ్చింది. 2025 మార్చి 1 నాటికి 25 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ పద్దతులు అమలవుతుంటే అత్యధిక రాష్ట్రాలు ఎంచుకున్న ట్రస్ట్ మెడల్‌లో ఆంధ్రప్రదేశ్‌లో పథకం అమ లవుతోందని నివేదికలో వివరించారు. ఏపీలో ఏబీపీఎం-జేఎవై లబ్దిదారుల్లో 55 శాతం పురుషులు,45 శాతం మహిళలు ఉన్నట్లు పేర్కొందిద. రాష్ట్రంలో ప్రభుత్వం ఆస్పత్రుల్లో లక్ష జనాభాకు 2018-19లో 99 పడకలు అందుబాటులో ఉంటే...2024-25కి 433 పడకలకు పెరిగినట్లు నివేదిక పేర్కొంది. బీ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమల్లో ఏపీ ముందంజలో ఉన్నట్లు ఎన్‌హెచ్‌ఏ నివేదిక పేర్కొంది. నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ కింద ఆరోగ్య వృత్తి నిపుణులు,ఆరోగ్య సదుపాయాలు డిజిటల్ నమోదుల్లో 92 శాతం ప్రగతి సాధించిందని వెల్లడించింది.

### 100 రోజుల ప్రణాళిక

>> సానుకూలంగా ఉందన్న పవన్ నిధుల విషయమై చర్చిస్తున్నట్లు తెలిపారు. సముద్రంలో మత్స్య సంపదకు విఘాతం కలిగిస్తున్న పరిశ్రమల వ్యర్థాలు, కాలుష్య నివారణకు ఓ ప్రణాళికతో వస్తానన్న ఆయన అందుకు తనకు 100రోజుల సమయం ఇవ్వాలని కోరారు. అదే సమయంలో పారిశ్రామి కవేత్తలపైకి ఎగదోసే రాజకీయ నేతల వలలో పడొద్దని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

# భవిష్యత్తుకు బాటలు సంస్కరణలే

>> సరాల్లోని చాలా వస్తువులు సున్నా శాతం, 5 శాతం స్లాబ్ పరిధిలోకి వస్తున్నాయని.. దీని వల్ల చాలా వరకు ధరలు తగ్గుతాయని విద్యార్థులు చెప్పారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇస్తున్నట్లు... సంస్కరణలను ఇప్పుడు అమలు చేస్తే కొన్ని రోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం వివరించారు. జీఎస్టీ వంటి సంస్కరణలను అర్థం చేసుకుని వాటిపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లు, పెయింటింగ్, ఉపన్యాస పోటీల్లో పాల్గొనడం... వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందించదగ్గ విషయమని ముఖ్యమంత్రి అన్నారు.పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదు వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడం, అందరితో సమానంగా ముందుకు నడిపించడమని సీఎం చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పని చేస్తోందని వెల్లడించారు. 16 నెలల్లో రూ.1 లక్ష కోట్లకు మించి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని సీఎం తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 207 అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఖిదీపం 2.0ఖి పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని వెల్లడించారు. అలానే పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి ఖితల్లికి వందనంఖి కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు.స్త్రీ శక్తిఖి పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, అలానే రైతులకు ఖిఅన్నదాత సుఖీభవఖి పథకం కింద మొదటి విడతగా రూ.7,000 జమ చేసామని గుర్తు చేశారు.మత్స్యకారుల సేవలోఖి పథకం కింద రూ.246 కోట్లు, ఖిఆటో డ్రైవర్ సేవలోఖి కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే పీ4 జీరో పావర్టీ కార్యక్రమమని తెలిపారు. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదామని పిలుపునిస్తూ పీ4 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 51లక్షల మె.ట ధాన్యం కొనుగోలు లక్ష్యం

>> హోటల్ తాజ్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ తన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజున తన తండ్రి చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పదిమందికి ఉపాధి కల్పించాలని, గౌరవం కోసం రైస్ మిల్లులు ఏర్పాటు చేసి, పనిచేస్తున్న రైస్ మిల్లర్ల లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న అందర్నీ కలుపుకొని పనిచేస్తున్నారన్నారు.
గత ప్రభుత్వం చేసిన 1674 కోట్ల రూపాయల బకాయిలను తీర్చడంలోనూ, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మిల్లర్లకు చెల్లించవలసిన 763 కోట్ల రూపాయలు చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తుంది అన్నారు. గత ఏడాది 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామన్నారు. ఈ ఏడాది 202526 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 51లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. బ్యాంక్ గ్యారంటీలు 1:2 ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకుగాను 35 బ్యాంకు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. కొన్ని జిల్లాలలో రైస్ మిల్లుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రియల్ టైం గవర్నెన్స్ చేసి చూపిస్తామన్నారు. **సంస్కరణలలో భాగంగా వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్:** హాయ్ అని పంపగానే కొనుగోలు ప్రక్రియ ప్రారంభం. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు గుర్తు చేశారు. పేపర్ లెస్ ఆర్గనైజేషన్ మొదలగు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.మార్పు కోసం కలిసి పని చేద్దాం అని మంత్రి పిలుపునిచ్చారు. పిడిఎస్ బియ్యం స్మగ్లింగ్ అరికట్టడంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వం తోడుగా నిలవాలి. రైతు కోసం కలిసి పనిచేద్దాం, వ్యవస్థను గౌరవిద్దాం అన్నారు.
గత సంవత్సరం అనుభవంతో, తేమ శాతం కొలిచే యంత్రాలు, రవాణా సదుపాయాలు, క్వాలిటీ గన్నీ బ్యాగులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని, పని చేసే విధానం పారదర్శకంగా ఉండాలన్నారు. గత సంవత్సరం ధాన్యం కొనుగోలు అనుభవంతో అవసరమైనన్ని క్వాలిటీ కలిగిన గన్ని బ్యాగులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడ సమస్య లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా తేమ శాతం నిర్ధారించే మిషన్ల విషయంలో మరియు ట్రాన్స్పోర్ట్ విషయములు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈనెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 3013 రైతు సేవా కేంద్రాలు, 2061 పీపీసీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు,మొత్తం 10,700 సిబ్బందితో ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నట్టు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ ప్రతినిధులకు ముందుగానే మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ వివరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ ఎండీ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈరోజు జాయిన్ అయినా నేను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. 2024-2025 సంవత్సరం ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ . గోవిందరావు,జి ఎం విజయ్ కుమార్ యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూరి ప్రకాష్ రావు, కోశాధికారి రంగయ్య నాయుడు, మరియు 26 జిల్లాల రైస్ మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 218 మంది లొంగుబాటు

>> మొదట లొంగిపోయిన మావోయిస్టులకు రాజ్యాంగ ప్రతిని గులాబి పువ్వును అందజేసారు.రాయ్‌పూర్ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో జగదల్‌పూర్‌కి వచ్చిన ముఖ్యమంత్రి సాయి సభా ప్రాంగనానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా అక్కడ పండుగ వాతావరణం కన్పించింది. లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలను అప్పగించారు. అనంతరం జరిగిన సభలో సి.ఎం సాయి మాట్లడారు. లొంగిపోయిన నక్సల్స్‌కు ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థికసాయం అందిస్తుందని వీరందరూ పునరావాస పాలసీకి సంబంధించి పూర్తి ప్రయోజనాలు పొందుతారని అన్నారు.నివాసం ఉండటానికి ఇళ్ల భూమి ఇస్తామన్నారు. బస్తర్ ప్రాంతం ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తుందని కరెంట్, రేషన్ ప్రజలకు చేరుతుందని రహరాలు సైతం నిర్మిస్తున్నామని అన్నారు. బస్తర్ సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**నిర్ణిత సమయానికి లక్షాన్ని సాదిస్తాం.హోం మంత్రి విజయ్ శర్మ**
మార్చి 31,2026 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా లక్ష్యంగా పెట్టుకున్నారని ఈ లక్షాన్ని నిర్ణీత సమయంలోపు సాధిస్తామని విజయ్ శర్మ అన్నారు.మాఢ్ డివిజన్ కమిటీ మొత్తం లొంగిపోయినట్లు తెలిపారు.ప్రభుత్వానికి కంటే సమాజం చాలా గొప్పదని నక్సలైట్లు గ్రహించారని అందుకే వారందరూ సమాజంలోనే లొంగిపోయే మార్గాన్ని ఎంచుకున్నారని వారందరికీ అభినందనలు తెలిపారు.
**అందరూ కలిసి సహరిస్తే బస్తర్ అభివృద్ధి : డిజిపి అరుణ్ గౌతమ్**
అటవి ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీల కోసం పోరాడుతున్నారని నక్సల్స్ అనుకుంటున్నారని కాని వాస్తవానికి బస్తర్ ప్రజల కోసం పోరాటం లేదని నిజానికి వారికి హని చేస్తున్నారని చత్తీస్ ఘడ్ డిజిపి అరుణ్ దేవ్ గౌతమ్ అన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి కి నోచుకోని బస్తర్ ప్రాంతం జరగబోయే అభివృద్ధి కి వారందరూ కలిసి సహకరిస్తే అభివృద్ధి చెందుతుందని అన్నారు.కాగా లొంగిపోయిన వారిలో 208 మంది మావోయిస్టులు ఉండగా వీరిలో 110 మహిళలు 98 మంది పురుషులు ఉన్నారు.వీరిలో 153 మంది ఆయుధాలతో లొంగిపోయారు.ప్రభుత్వానికి అప్పగించిన ఆయుధాలలో 18, ఏకే47 (18) యూజీబీఎల్23 ఐఎన్ఎస్ఏఎస్17 ఎస్ఎల్ఆర్ 4, 303 రైఫిల్స్ 36 మరికొన్ని హ్యాండ్ గన్లు ఉన్నాయి. మఢ్ డివిజన్ నుండి 156 మంది లొంగిపోగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ దళ సభ్యులు 50 మంది ఉన్నారు.
**ఆయుధాలే వీడాం, ఉద్యమ పందా మర్చుకోం : ఆశన్న**
అనవరసరంగా సహచరుల ప్రాణాలు పోతున్నాయనే ఆయుధాలు వీడి లొంగిపోతున్నామే తప్పా భయపడి కాదన్నారు. ఆయుధాలు వీడినంత మాత్రాన ఉద్యమ పంధాలో ఎటువంటి మార్పు ఉండదని మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆశన్న లొంగిపోయే ఉందు మీడియా తన సుదీర్ఘ సందేశం ఇచ్చారు.ప్రస్తుత పరిస్థితిలో లొంగిపోవడమే సరైన మార్గమని లొంగిపోయే వారు ఉంటే తన వంతు సహాయక సహకారాలు అందిస్తానని మిగిలిన సహచరులకు సూచించారు.ఈ మేరకు ఓ ఫోన్‌నంబర్‌ను సైతం తెలిపారు.ఉద్యమ బాట వీడి జనజీవనంలోకి వచ్చిన ఆశన్న కోసం కుటుంబ సభ్యులు ఎప్పుడు వస్తున్నాడో అన్న ఆశక్తితో ఎదురుచూస్తున్నట్లు తెలిసింది.కాగా లొంగిపోయిన నక్సల్స్ ప్రభుత్వం తరుపున అందాల్సిన తక్షణ సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సావో బస్తర్ ఎంపి మహేష్ కశ్యప్ జగదల్ పూర్ ఎంఎల్ ఏ కిరణ్ దేవ్ చిత్రకూట్ ఎంఎల్ ఏ వినాయక్ గోయల్ తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలోని నాసిక్ ఎయిర్‌బేస్‌లో తేజస్ ఎంకె 1ఎ యుద్ధవిమానం

**ముంబయి, అక్టోబరు 17:** లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ ఎంకె 1ఎ యుద్ధవిమానం మహారాష్ట్రలోని నాసిక్ ఎయిర్‌బేస్‌లో ఎగిరింది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు చెందిన మూడవ ఉత్పత్తి కేంద్రం నుంచి ఆ విమానాన్ని తయారు చేశారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సమక్షంలో ఈ విమానం తన విన్యాసాలు ప్రదర్శించింది. ఎల్‌సిఎ ఎంకె 1 ఎకు చెందిన మూడవ ప్రొడక్షన్ లైన్‌ను మంత్రి ప్రారంభించారు. దీంతో పాటు హిందూస్తాన్ టర్బో ట్రైనర్ 40కి చెందిన రెండో ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఆయన స్టార్ట్ చేశారు. హిందూస్తాన్ టర్బో ట్రైనర్ విమానాన్ని స్వదేశీ పరిజ్ఞానంతో డిజైన్ చేసి డెవలప్‌చేశారు. భారతీయ వైమానిక దళంకోసం దీన్ని వినియో గించనున్నారు. ఎల్‌సిఎ తేజస్ ఎంకె 1ఎ యుద్ధ విమానానికి నాసిక్ ఎయిర్‌బేస్‌లో వాటర్ సెల్యూట్ చేశారు. తేజస్ ఫైటర్ విమానాలను ఇప్పటికే బెంగళూరులోని రెండు కేంద్రాల్లో ఉత్పత్తి చేస్తున్నారు. అక్కడ ప్రతి సంవత్సరం 16 విమానాలను తయారు చేస్తున్నారు. అయితే కొత్తగా నాసిక్‌లోనూ ప్రొడక్షన్ కేంద్రాన్ని మొదలుపెట్టారు. సుమారు 150 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని స్థాపించారు. ఇక్కడ నుంచి కూడా ప్రతి ఏడాది కొత్తగా 8తేజస్ యుద్ధ విమానాలు తయారీ అవుతాయి. దీంతో యుద్ధ విమానాల ఉత్పత్తి సామర్థ్యం24కు పెరగనుంది. ఎల్‌సిఎ ఎంకె 1ఎ అడ్వాన్స్‌డ్,మల్టీరోల్ ఫైటర్ విమానం. మిగ్ 21 స్థానంలో దీన్ని వినియోగించాలని భావిస్తున్నారు. తేజస్‌లో ఎంకె 1ఎ అడ్వాన్స్‌డ్ వేరియంట్. దీంట్లో కొత్తగా ఎయిర్ టు ఎయిర్ రీఫ్యుయలింగ్ సామర్థ్యం ఉన్నది.

# ఎక్కడి గొంగళి అక్కడే!

>> పార్టీ వాళ్ళే.వీటన్నింటికీ మించి పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న అశోక్ గజపతి కుటుంబం కూడా తమ వంతు ఆర్థిక సాయం చేస్తామని కూడా ప్రకటించింది. ఇంతటి నేప థ్యంలో కూడా పార్టీ నిర్మాణం అనేది ఆమడ దూరంలోనే ఉంది. కొత్త ఆఫీసు నిర్మాణానికి ఓ రాయి వేద్దామనే ప్రయత్నం కూడా మరి ఏ సైంధవుడు అడ్డుపడుతున్నాడో గానీ ఒక అడుగు ముందుకి-నాలుగడుగులు వెనక్కి అనే చందంగానే ఉంది. ఎందుకూ, ఏంటి అనడిగితే కనీసం చెప్పగలిగే పరిస్థితి కూడా లేదు.
నిన్న గాక మొన్న పార్టీకి చెందిన ఓ సీనియర్ ఎమ్మెల్యే ప్రస్తుతం పార్టీ కార్యాలయంగా ఉన్న అశోక్ గజపతి బంగ్లాలో కాకుండా అతిథిగృహంలో ప్రెస్‌మీట్ పెట్టారు. ఇది జనానికి, క్యాడర్‌కి ఎలాంటి సంకేతమిస్తుందనేది కూడా ఎవరూ ఆలోచించడం లేదు.. అవలోకించడం లేదు. మరి..ఎందుకో..ఏమో!?.
**అధ్యక్షుడి ఎంపికలో కూడా నాన్చుడు ధోరణే:** జిల్లా అధ్యక్షుడి ఎంపికలో కూడా అధిష్టానం ఏదీ తేల్చకుండా నాన్చుడి ధోరణినే అవలంభిస్తోంది. అధ్యక్షుడిగా ఎవరిని ఎంపిక చెయ్యాలనే దానిపై అధినేతలు ఇంకా ఓ నిర్ణయానికి రాకుండా మల్లగుల్లాలు పడుతున్నారు. మార్చే ఉద్దేశ్యం మాత్రం ఉన్నట్టు కనిపిస్తోంది.
కాబట్టే ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇంటర్‌పోల్ తరహాలో ఇన్వెస్టిగేషన్ కూడా పూర్తయింది.
ఊరూ వాడా అందర్నీ కెలికేసి, అందర్నీ అడిగేసిన తర్వాత కూడా ఏదీ చెప్పకుండా, ఏమీ తేల్చకుండా ఇంకా నానుస్తుండడం క్యాడర్‌తో పాటు ఆశావహుల్ని కూడా విసిగిస్తోంది.అయితే వారు ఈ విషయంలో ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారని పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఎందుకూ అంటే ముమ్ముందు స్థానిక సమరం ఉంది కాబట్టి. స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కోగలిగిన సత్తాతో పాటు రూక ఉండడమే కాకుండా చేతి చమురు వదిలించుకునే తెగింపు కూడా ఉండడం, ఇద్దరు మాజీ మంత్రులు (కిమిడి కళా వెంకట్రావు, కోండ్రు మురళి), ప్రస్తుత మంత్రి (కొండపల్లి శ్రీనివాస్), ఇద్దరు రాజ వంశీయులు (విజయ నగరం అదితి గజపతి,బొబ్బిలి బేబీనాయన), తాజా ఎమ్మెల్యేలు,తాజా మాజీ ఎమ్మెల్యేలు, పార్టీలో కాళ్ళూ చేతులూ కొంకర్లు తిరిగిపోయిన సీనియర్ల తల్లో నాలుకలా ఉంటూ జిల్లాలో పార్టీల పట్లు, నేతల సిగపట్లు, రాజకీయ విన్యాసాలు తెలిసిన వ్యక్తి కోసం అధినేతలు అంజనం వేసి వెతుకుతున్నారట.ఈ నేపథ్యం లోనే డిలే అవుతోందని పార్టీలో డిబేట్ జరుగుతోంది.
**వినాయక వ్రత కల్పమా?**
పార్టీ అధ్యక్షుడి ఎంపిక వ్యవహారం వినాయక వృత కల్పం కథని గుర్తు చేస్తోంది. అధ్యక్ష పదవి రేస్‌లో ఉన్న వాళ్ళు ఎవరి స్టైల్లో వాళ్ళు లాబీయింగ్ చేసుకుం టున్నారట. ఓ కరణం పొంగూరు నారాయణ చుట్టూ కాళ్ళకి చెప్పుల రిగేలా తిరుగుతున్నాడని, మరో మునసబు పూర్వా శ్రమంలో ఉన్న పరిచయంతో అధినేతలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో ఆ ఇద్దరి చుట్టూ గింగిరాలు తిరుగుతున్నాడని పార్టీలో ప్రచారం జరుగుతోంది.
మరో ఆశావ హుడు అక్కడో ఎక్కడో ఇంకెక్కడో ఎందుకను కున్నాడో ఏమో గానీ వినాయక వ్రత కల్పం కథలోని కుమారస్వామి-వినాయకుడి ఎపిసోడ్‌ని మననం చేసుకుంటూ జిల్లా తెలుగుదేశం పార్టీకి కేంద్ర బిందువు, పార్టీలో అధికారానికి అసలు సిసలు నిర్వచనంగా చెప్పుకునే నిఖార్సయిన వ్యక్తి చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడని పార్టీ వర్గాలు బాహాటంగానే చెబుతున్నాయి.
కొసమె రుపు ఏంటంటే, ఇంత జరుగుతోందని తెలిసినా హై కమాండ్ నుంచి ఉలుకూ పలుకూ లేకపో వడం. హై కమాండ్ మొదటి నుంచి అనుసరిస్తున్నదే అయినా ఈ నాన్చుడి ధోరణి నేపథ్యంలో ఆశావహులతో పాటు క్యాడర్ కూడా 'అన్నా...ఎవరే అతగాడు' అని కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ నిరీక్షిస్తున్నారు.
పార్టీ ఆఫీసుని ఇప్పటికిప్పుడు మార్చాలని గానీ మారిస్తే అద్భుతాలేవో జరిగిపోతాయని గానీ ఎవరూ అనడం లేదు..అనరు కూడా.
అలాగే అధ్యక్షుడి ఎంపికలో కూడా సేమ్ డైలాగ్ రిపీట్. కానీ దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే పెద్దల మాటను అనుసరిస్తూ ఎప్పుడు చెయ్యాల్సిన పని అప్పుడు చేస్తేనే బాగుంటుంది.

## వారం - వర్జ్యం

18-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
ద్వాదశి మ.12.21
పూర్వఫల్గుణి మ.3.44
వర్జ్యం : రా.11.34-1.18
దు.ఉ.6.01-7.34
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం** :దూరప్రాంతాల నుండి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.
**వృషభం** : చర్చాగోష్ఠులలో పాల్గొంటారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.
**మిథునం:** స్త్రీతో వివాదాలు ఏర్పడకుండా జాగ్రత్తలు పాటించండి.
**కర్కాటకం** : ఆస్తి వివాదాలు, కోర్టు కేసులు పరిష్కార దశకు చేరుకుంటాయి.
**సింహం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు పొందుతారు. వస్తు లాభం.
**కన్య** : జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.
**తుల** : ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.
**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. స్పెక్యులేషన్ లాభించదు.
**ధనుస్సు:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు తొలుగుతాయి. వాహన యోగం.
**మకరం:**మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. గృహం కొనుగోలుచేస్తారు.
**కుంభం:** పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలము చేసుకోవటానికి కృషి చేస్తారు.
**మీనం** : వ్యాపారాభివృద్ధి పట్ల దృష్టి సారిస్తారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం.
- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## జస్టిస్ రమేష్ ప్రమాణం

>> సొలిసిటర్ జనరల్ ధనంజయ,అదనపు అడ్వకేట్ జనరల్ ఐ సాంబశివ ప్రతాప్,రిజిస్ట్రార్ జనరల్ వైవిఎస్బిజి పార్థసారధి,హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్, పలువురు రిజిస్ట్రార్లు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు

>>నాలపై చర్చించింది. గురువారం సచివాలయంలో జరిగిన సమావేశంలో వీటిని ఖరారు చేశారు. సాంకేతికంగా పరీక్షించిన తర్వాత అమలు చేయనున్నారు. అగ్రిస్టాక్ కేంద్ర అధికారి రాజీవ్ చావ్లా,కేంద్ర సాంకేతిక సలహాదారు సమర్థరామ్,రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, వ్యవసాయ,ఉద్యానవన శాఖ డైరెక్టర్లు మనజీర్ జిలాని,కె.శ్రీనివాసులు తదితర అధికారులతో వ్యవసాయశాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కౌలు రైతు రిజిస్ట్రీకి సంబంధించిన వివరాలను ఆయన తెలియచేశారు. దేశం లోనే మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ లోనే దీనికి సంబంధించిన విధానాలు రూపొందించామని రాజశేఖర్ పేర్కొన్నారు. దీని ద్వారా కౌలు రైతులు కూడా భూములున్న వారితో సమానంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే వీలుంటుందని చెప్పారు. సీసీఆర్సీ కార్డులు కలిగిన రైతులు గడువు లోగా ఇ- పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ మనజీర్ జిలాని సూచించారు.

# ప్రధాని సభ సక్సెస్

## మంత్రులు, అధికారులను అభినందించిన సీఎం చంద్రబాబు

**కర్నూలు, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** కర్నూలులో నిర్వహించిన ప్రధానమంత్రి బహిరంగ సభ సక్సెస్ అయిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు, ఉన్నతాధికారులు, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల అధికారులను ఆయన అభినందించారు. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కార్యాలయం నుండి మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు మరియు సంబంధిత విభాగాధిపతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాలుగోసారి సందర్శించారని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, ముఖ్యంగా కర్నూలులో జరిగిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ అత్యంత విజయవంతంగా జరిగిందని ఆయన తెలిపారు. సభ రాష్ట్రానికి మంచి సందేశాన్ని అందించిందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసిన తీరు ప్రశంసనీయమని సీఎం అభినందించారు. ప్రధాని మోదీ పర్యటనను ఎంతో ఆస్వాదించారని, శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ఆయన ప్రత్యేక సంతోషాన్ని వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి వివరించారు. అదేవిధంగా, సూపర్ జీఎస్టీ కార్యక్రమాల అమలు పట్ల ప్రధానమంత్రి కూడా ప్రశంసలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. జీఎస్టీ నెల రోజుల కార్యక్రమాలపై సమగ్ర నివేదికగా ఒక పుస్తకాన్ని ప్రచురించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆర్డీవో సందీప్ కుమార్, కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ నీరజ, డీటీసీ శాంతకుమారి, సీపీఓ భారతి, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డీఆర్‌డీఏ మరియు డీడబ్ల్యూఎంఏ ఏపీడీలు పాల్గొన్నారు.



## రాజకీయ వ్యవస్థలో యువతను భాగస్వామ్యం చేస్తాం

### - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయ వాడ, అక్టోబరు17, ప్రభాత వార్తప్రతినిధి:** రాజకీయ వ్యవస్థలో నవ తరం యువతను భాగస్వామ్యం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షి ంచే అవకాశం ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా "సేనతో సేనాని మన నేల కోసం కలిసి నడుద్దాం" అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమం జనసేన పార్టీ నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ యువకులు తమకు నచ్చిన అంశాలను ఎంచుకుని సేవలు అందించడానికి ఈ వేదిక కల్పించనుందన్నారు. మార్పు కోరుకుంటే రాదని, ప్రయత్నిస్తే మార్పు వస్తుందని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాలుపంచు కునేం దుకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, లేదా ఈ లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎక్స్ లో ట్వీట్ చేశారు.

### తిరుమల కొండపై జడివాన - చలిగాలులు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఈశాన్యరుతుపవనాలు సకాలంలో కరుణించడంతో వరుణదేవుడు తిరుమలపై కరుణిస్తున్నాడు. గత రెండురోజులుగా జోరువాన, బలమైన తుంపరజల్లులతో పలకరిస్తున్నాడు. శుక్రవారం ఉదయం కొంతసమయం జోరువానకురిసింది. మళ్ళీ మధ్యాహ్నం ఉన్నఫళంగా తిరుమలలో వర్షం కురుస్తోంది. జల్లుల జడివానతో తిరుమల ఆలయం ముందు, మాఢవీధులు వర్షపునీరు చేరింది. కురుస్తున్న వర్షాలతో తిరుమల పూర్తిగా వాతావరణం మారిపోయింది. ఆలయంలోనికి వెళ్ళే భక్తులు వర్షానికి తడుస్తూ దర్శనానికి చేరుకుంటున్నారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశి పర్వదినాలపై టిటిడి కీలక నిర్ణయం

### - ఉద్యోగాల భర్తీపై చర్చించే అవకాశం - 28న బోర్డు సమావేశం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** ధనుర్మాసంలో పవిత్రమైన ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో తిరుమల ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచి దర్శనం కల్పించే అంశంపై ఈ సారి టిటిడి కీలక నిర్ణయం తీసుకోనుందనే తెలుస్తోంది. ఇప్పటికే ఆలయంలో వైఖానస ఆగమోక్తంగా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్న విషయం విదితమే. ఈ పదిరోజుల దర్శనాల్లో ఈ ఏడాది జనవరి 8వతేదీ తిరుపతిలో చోటుచేసుకున్న కొన్ని విషాద సంఘటనలతో టిటిడి అధికారులు పదిరోజులు కొనసాగించాలాలేకరెండురోజులు (వైకుంఠ ఏకాదశి,ద్వాదశి)మాత్రమేనా అనేది 28వతేదీ బోర్డు సమావేశంలో వెల్లడించనున్నారు. ఇదే విషయంపై ఇప్పటికే కీలకంగా సమావేశమైన టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అధికారులు ఓ నిర్ణయం తీసుకున్నా అధికారికంగా ఎలాంటి స్పష్టత బయటకు రాలేదు. ఇదే సమయంలో పరకామణిలో చోరీ చేస్తూ పట్టుబడిన కేసును హైకోర్టు తిరిగి సిఐడితో విచారణ చేయించనుందనేది హాట్‌టాపిక్‌గా మారింది. అదే జరిగితే అనుసరించాల్సిన వ్యూహంపై, అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. టిటిడిలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ, ఉద్యోగుల పదోన్నతి, డిప్యూటీ ఇఒల బదిలీలు, ఇతర అధికారుల బదిలీలు, అన్యమత ఉద్యోగులపై తీసుకోవాల్సిన చర్యలు, టిటిడి కళాశాలల్లో హాస్టల్ వసతి పెంపు తదితర అంశాలపై చర్చించనుంది. 28వతేదీ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన జరగనున్న బోర్డు సమావేశం ఇఒగా సింఘాల్‌కు రెండవ సమావేశంకానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించి ఆమోదించనున్నారు. ఇప్పటికే టిటిడిపై అసత్యప్రచారాలు, సామాజికమాధ్యమాల్లో ప్రచారాలు ఎక్కువవడంతో ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించేందుకు సైబర్‌క్రైమ్ విభాగాన్ని ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు వెల్లడించనున్నారు.

## శ్రీవారికి కొప్పెర హుండీ విరాళం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా కానుకల రూపంలోసమర్పించుకునేందుకు అవసరమైన కొప్పెరహుండీని ఓ దాత విరాళంగా శుక్రవారం ఉదయం అందజేశారు. తిరుపతి చంద్రగిరి సమీపంలోని కొప్పెరవాండ్లపల్లికి చెందిన కొప్పెర సాయిసురేష్ 70కిలోల బరువున్న హుండీని టిటిడికి అందించారు. 1821వ సంవత్సరం నుండి వంశపారంపర్యంగా వస్తున్న ఆనవాయితీని కొనసాగిస్తూ కొప్పెర సాయిసురేశ్ 2.50లక్షలు రూపాయలు విలువైన రాగి ఇత్తడితో కలిపి తయారుచేసిన హుండీని ఉదయం ఆలయం వద్ద పోటు ఎఇఒ శ్రీనివాసులుకు, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావుకు అందజేశారు. శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలని వేడుకున్నారు.

## శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాత వార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్ష దైవం శ్రీవేంక టేశ్వర స్వామిని శుక్ర వారం ఉదయం పలువురు ప్రోటో కాల్ బ్రేక్‌లో ప్రముఖులు దర్శించుకున్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ సభ్యుడు డాక్టర్ ఆనంద్, సినీనటుడు నారారోహిత్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమల పరకామణి కేసు 27కి వాయిదా

### - కౌంటర్ దాఖలు చేయకపోవడంతో టిటిడి ఇఒ హాజరుకావాలని ఆదేశం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో అమెరికన్ డాలర్లు చోరీ కేసుకు సంబంధించి సీజ్‌చేసిన వివరాలు సిఐడి అధికారులు సీల్డుకవర్‌లో అందించిన సమయానికి టిటిడి తరపున కౌంటర్ దాఖలుచేయకపోవడంతో హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వెలిబుచ్చింది. కౌంటర్ వేయకుండా జాప్యం చేసినందుకు 27వతేదీ టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ స్వయంగా హైకోర్టు ధర్మాసనం ముందు హాజరుకావాలని ఆదేశించింది. లేకుంటే ఏపిన్యాయవాదుల అసోసియేషన్‌కు 20వేల రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే గతనెల 19వతేదీనే కౌంటర్ దాఖలుకు టిటిడి గడువుకోరినా ఇప్పటి వరకు కౌంటర్ దాఖలు చేయపోవడంపై హైకోర్టు ఆగ్రహం చెందింది. టిటిడి అధికారుల తీరుపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. తదుపరి ఈ కేసు విచారణ ఈనెల 27కి న్యాయమూర్తి వాయిదావేశారు. మూడు సంవత్సరాల క్రిందట తిరుమల పరకామణిలో విధులు నిర్వహించే కోయం బత్తూరు వెంకట రవిమకుమార్ అనే ఉద్యోగి చేతివాటం చూపించి 2023 మార్చినెలలో 920 అమెరికన్ డాలర్ల చోరీచేశాడు. దీనిపై తిరుమల వన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ తరువాత చట్టప్రకారం విచారణ, దర్యాప్తు చేయాల్సిన పోలీసు అధికారులు టిటిడి బోర్డు పెద్దలతో మధ్యవర్తిత్వం నడిపి లోక్‌అదాలత్‌ద్వారా రాజీకుదుర్చుకుని భారీ మొత్తంలా లాభపడ్డారనేది ప్రధాన ఆరోపణలు. దీనిపై శ్రీనివాసులు హైకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేయడంతో విచారణకు ఆదేశించింది. ఈ కేసులో తొలినుండి టిటిడి జాప్యం, తప్పిదాలు చేస్తూనే ఉంది. నిందితుడుగా పట్టుబడిన సివి రవికుమార్ రెండు దశాబ్దాల పాటు పరకామణి విధుల్లో ఉంటూ ఏకంగా 140కోట్లరూపాయలు మేరకు అక్రమాస్తులు కూడగట్టారనేది ప్రధాన ఆరోపణలు. ఈ ఆస్తుల్లో కేవలం 14కోట్ల రూపాయలు మాత్ర మే అతని పేరున, భార్యపేరున ఉన్న వాటిని వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి విరాళంగా ఇచ్చారనేది అప్పటి టిటిడి పాలకమండలి పెద్దలు బోర్డులు తీర్మానించిన విషయం. అయితే ఇటీవల హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో ఈ కేసుకు సంబంధించి 2023లో నమోదైన ఎఫ్ఐఆర్, సిడిఫైళ్ళు, దర్యాప్తు రికార్డులు, సిసిపుటేజీలు శుక్రవారం సిఐడి అధికారులు హైకోర్టు రిజిష్టర్‌కు అందజేశారు. రికార్డులు పరిశీలించిన తరువాత హైకోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందోనని టిటిడి, పోలీసు వర్గాల్లో ఉత్కంఠగా మారగా టిటిడి కౌంటం్‌దాఖ లు చేయకపోవడంతో 27కి వాయిదాపడింది.

## పిహెచ్‌సి వైద్యులకు మరోసారి వైద్యశాఖ నోటీసులు

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్ సర్వీస్ పీజీ కోటాను పునరుద్దరించాలని, ఇతర సమస్యల పరిష్కారానికి సమ్మెబాట పట్టిన పీహెచ్‌సీ వైద్యులకు వైద్యారోగ్యశాఖ గురువారం మరోసారి నోటీసులు జారీచేసింది. సమ్మె తక్షణం విరమించి, విధుల్లో చేరకపోతే చర్యలు తప్పవని హెచ్చరించింది. ఏపీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం పిలుపు మేరకు వైద్యులు విధులు బహిష్కరించి గత నెల 30 నుంచి ఆందోళన చేస్తున్నారు. సమస్యలపై స్పందించిన ఉన్నతాధికారులు సంఘం ప్రతినిథులతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. ప్రభుత్వ ప్రతిపాదనలను వైద్యులు అంగీకరించకపోవడంతో సమస్య కొలిక్కిరాలేదు. సమ్మె కారణంగా రోగులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని చోట్లా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. సమ్మె చేస్తే ఏపీ సివిల్ సర్వీసెస్ నియమావళి, అత్యవసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) ప్రకారం చర్యలు తీసుకుంటామని వైద్యారోగ్యశాఖ కమీషనర్ వీరపాండియన్ కలెక్టర్లు, డీఎంహెచ్‌ఓల ద్వారా హెచ్చరించినా వైద్యులు లెక్కచేయలేదు. సమ్మె విరమించాలని ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసినా పీహెచ్‌సీ వైద్యులు స్పందించకపోవడంతో మరోమారు గురువారం డీఎంహెచ్‌ఓల ద్వారా నోటీసు-3 ప్రతులను పీహెచ్‌సీల వైద్యాధికారులు సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పంపారు.

## తిరుమల రెండో ఘాట్‌లో చిరుత సంచారం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వచ్చేరెండోఘాట్‌లో శుక్రవారం వేకువజామున చిరుతపులి సంచారాన్ని వాహనదారులు గుర్తించారు. వేకువజామున 3గంటలకు ఘాట్‌లో వాహనాలను అనుమతినిస్తారు. ఈ సమయంలో అలిపిరికి సమీపంలో అడవిలోంచి చిరుతపులి ఘాట్‌దాటుతుండటాన్ని వాహనదారులు గమనించారు. వెంటనే సెల్‌ఫోన్‌లో వీడియోతీసి సామాజిక మాధ్యమంలో పోస్టుచేయడంతో సాయంత్రం వెలుగులోకి వచ్చింది. టిటిడి అధికారులు అప్రమత్తమై చిరుత కనిపించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. తిరుమల ఘాట్‌లో చిరుతల సంచారంపై నిఘా పెట్టాలని భక్తులు కోరుతున్నారు. ఘాట్‌లో ప్రయాణించే ద్విచక్రవాహనదారులు అప్రమత్తంగా ఉండాలని విజిలెన్స్, టిటిడి అటవీశాఖ హెచ్చరించింది.

# ఉగ్ర కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండండి

## జైష్ ఎ మొహమ్మద్ ఉగ్రవాదుల అరెస్ట్ : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**సత్యసాయి జిల్లా, అక్టోబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలు ఉగ్ర కార్యకలాపాలపై ప్రమత్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలియజేశారు. పాకిస్తాన్ఐ ఎస్ ఐ ఆధారిత జైష్ఎమొహమ్మద్ కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉన్న ఉత్తర్ ప్రదేశ్ నివాసి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నివాసి తౌఫీక్అల్ శ్రీకం లను జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, గతంలో ధర్మవరం పట్టణానికి చెందిన కోత్వాల్ నూర్ మొహమ్మద్ (42) పాకిస్తాన్‌ఐ ఆధారిత జైష్ఎమొహమ్మద్ (జే ఈ ఎం) కు చెందిన పలువురు వాట్సాప్ గ్రూప్‌లలో సభ్యుడిగా ఉంటూ, భారతీయ భూభాగం లో రాడికల్/జిహాది కార్యకలాపాలలో పని చేస్తుండడం తో అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. పాకిస్తాన్‌లోని జిహాది కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండి భారతదేశం వ్యతిరేక చర్యలు చేపట్టే యత్నాలు చేస్తారని గుర్తించడం జరిగిందన్నారు. మరింత దర్యాప్తులో, ఇంటెలిజెన్స్ సమాచారంపై ఆధారపడి, మరొక ఇద్దరు జిహాది సభ్యులను గుర్తించామని, ఉత్తర్ ప్రదేశ్ నుండి సాజాద్ హుస్సైన్ మరియు మహారాష్ట్ర నుండి తౌఫీక్ అలామ్ షేక్ లను 13.10.2025 న, ఏపీ పోలీస్ బృందాలు, ఉత్తర్ ప్రదేశ్ పోలీస్‌ల సహకారంతో అమ్రోహా లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సాజాద్ హుస్సైన్ (ఎ 2) ను అరెస్టు చేశారన్నారు. అతను జమా మదరాసలో అలిం కోర్సు చేస్తున్నాడని , అతని వద్ద నుండి ఎలెక్ట్రానిక్ గాడ్జెట్స్ మరియు జిహాది మెటీరియల్ స్వాధీనము చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీలో భాగంగా జంపర్వా లోని సజాద్ హుస్సైన్ నివాసం ఉంటున్న ఇంటి నుండి ఒక సింగిల్ బారెల్ రైఫిల్ కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇది అతని బంధువుది అని, సదరు ఆయుధంను జిహాదీ కార్యా క్రమాలను ఉపయోగించేవారని తెలిసిందన్నారు. అదే రోజు (13.10.2025) ఏపీ పోలీస్ మరియు మహారాష్ట్ర ఏటిఎస్ బృందాలు రైడ్‌లు నిర్వహించి తౌఫీక్ ఆలమ్ షేక్ (ఎ 3) ను నాసిక్, మలేగావుల్లో అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టు సమయంలో ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు జిహాది మెటీరియల్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ ఇద్దరు ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో ఉన్న జైష్ఎ ఆధారిత వాట్సాప్ గ్రూప్‌లు, చానల్స్‌లలో క్రియాశీలక సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు. వీరు జే ఈ ఎం ఆపరేటర్లతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి తల్హా భాయ్ (మోలానా మసూద్ అజార్ సోదరుడుచీఫ్ ఆఫ్ జే ఈ ఎం అండ్ అదర్స్), యువతను జిహాది కోసం రాడికలైజ్ చేస్తూ, వారు పాకిస్తాన్‌లో మిలటరీ శిక్షణ తీసుకొని భారతదేశం పై యుద్ధం చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి, స్థానిక న్యాయస్థానాల్లో హాజరు పరచిన అనంతరము ట్రాన్సిట్ వారంట్లపై వారిని ధర్మవరంకు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో సంబంధిత న్యాయస్థానాల్లో జడిషియల్ రిమాండ్ కోసం కు పంపడం జరుగుతుందన్నారు. భారత దేశం లో నిషేదిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పి ఎఫ్ ఐ) ఇంకా వీటి యొక్క ప్రతినిధులు ఇంకా ఇతర నిషేదిత సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, సామాజిక సేవ పేరుతో ఉగ్రవాద (జిహాది) కార్యాకలాపాలను సాగిస్తున్నారని, యువతను ఉగ్రవాదులుగా చేస్తున్నారన్నారు.



ప్రధాని మోడీకి కర్నూలులో స్వాగతం పలుకుతున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

## ప్రధాని సభ విజయవంతం కావడంపై మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి హర్షం

**సచివాలయం,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రధాని ఆధ్వర్యంలో కర్నూలులో నిర్వహించిన సూపర్ జిఎస్టి-సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా, రాయలసీమ నలుమూలల నుండి వ్యయ ప్రయాసలను ఓర్చుకొని వచ్చిన కూటమి పార్టీనేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంత పెద్ద సక్సెస్ కావడానికి తోడ్పాడు అందించిన పోలీసు అధికార యంత్రాంగానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. బనగానపల్లె నియోజక వర్గం నుంచి సభకు హాజరైన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## 2026 జనవరి నెల టిక్కెట్లు రేపు ఆన్‌లైన్‌లో విడుదల

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి రోజువారీ, వారాంతపు 2026 జనవరి నెలాకోటా టిక్కెట్లు ఆదివారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల దర్శన సమయం సాయంత్రం 4.30గంటలకు నిర్ణయించింది. అంగప్రదక్షిణ టోకెన్లు విడుదల సమచారం తాత్కాలికంగా నిలుపుదలచేశారు. జనవరి నెలకు సంబంధించి రేపు ఆదివారం 19వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 21వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 23వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది. 23న ఆన్‌లైన్‌లో వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. శ్రీవాణి టిక్కెట్లు 24న ఉదయం 11గంటలకు, వృద్దులు దివ్యాంగులు దర్శన కోటా 24వతేదీ మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 25న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కెట్లును "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఓవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

# కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**విజయవాడ,అక్టోబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** కడప టిడిపి ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవిరెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో తీసుకున్న తీర్మానాలను రద్దు చేసే అధికారం కమిషనర్‌కు లేదన్న హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అభిప్రాయపడిన ధర్మాసనం కడప మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారానికి సంబంధించి ఆమె దాఖలు చేసిన అప్పీల్ ను హైకోర్టు కొట్టివేసింది. మున్సిపల్ కార్పోరేషన్ సమావేశంలో తీసుకున్న తీర్మానాలను రద్దు చేసే అధికారం కమిషనర్‌కు లేదని, రాష్ట్ర ప్రభుత్వానికే ఆ అధికారం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఏడాది జూన్ 20న కార్పొరేషన్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మానాలపై సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఎమ్మెల్యే మాధవిరెడ్డి దాఖలు చేసిన అప్పీల్‌పై నిన్న హైకోర్టు విచారణ జరిపింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్. రఘునందన్‌రావులతో కూడిన ధర్మాసనం కేసు విచారణ జరిపి తీర్పు ఇచ్చింది. తీర్మానాలను రద్దు చేస్తూ, కొత్త తేదీల్లో సమావేశం నిర్వహించాలని సూచిస్తూ కడప మున్సిపల్ కమిషనర్ జూన్ 30, జూలై 1 తేదీల్లో ఇచ్చిన నోటీసులను అప్పటి మేయర్ సురేశ్‌బాబు హైకోర్టులో సవాలు చేశారు. విచారణ అనంతరం సింగిల్ జడ్జి కమిషనర్‌కు తీర్మానాలను రద్దు చేసే అధికారం లేదని స్పష్టం చేస్తూ, జూన్ 20న చేసిన తీర్మానాలను అమలు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.


विश्वविद्यालय अनुदान आयोग
University Grants Commission
(Ministry of Education, Govt. of India)

G20

**ప్రకటన నం. 43 / 2025**

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, న్యూఢిల్లీ, స్టాఫ్ కార్ డ్రైవర్ (SCD) (ఆర్డినరీ గ్రేడ్) కొరకు డిప్యుటేషన్ ప్రాతిపదికన నియామకానికి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

| ఉద్యోగం పేరు | జీతం యొక్క స్కేల్ |
|---|---|
| స్టాఫ్ కార్ డ్రైవర్ (ఆర్డినరీ గ్రేడ్), 2 ఉద్యోగాలు | పే మేట్రిక్స్ యొక్క పే లెవెల్-2 (రూ.19900-63200) |

యోగ్యతా ప్రమాణం, అర్హతలు, స్కేల్ ఆఫ్ పే మరియు ఇతర వివరాలను UGC వెబ్‌సైట్ ugc.gov.in / Tenders/Jobs పై పొందవచ్చును.

దరఖాస్తు యొక్క ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ, ప్రకటన యొక్క ప్రచురణ నుండి 45 రోజులు.

CBC 21205/12/0010/2526 కార్యదర్శి, UGC



టెలి నం. 011-46060501
వెబ్‌సైట్ : www.slbsrsv.ac.in

**శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం**
(సెంట్రల్ యూనివర్సిటీ)
B-4, కుతుబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూఢిల్లీ-110016


**ప్రకటన నం. 03 / 2025**

అర్హులైన అభ్యర్థుల నుండి ఒక అసోసియేట్ ప్రొఫెసర్ (సర్వ దర్శన్), ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఎడ్యుకేషన్), ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ (ధర్మశాస్త్ర) మరియు లైబ్రేరియన్ ఉద్యోగం(లు) యొక్క నియామకం కొరకు ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. అర్హతా ప్రమాణం, దరఖాస్తు ఫీజులు, దరఖాస్తుల యొక్క చివరి తేదీ, నియామకం యొక్క సవివర నియమాలు మరియు నిబంధనలతోసహా వీక్షించటానికి అభ్యర్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.slbsrsv.ac.in మరియు UGC యొక్క Chayan పోర్టల్ (https://curec.samarth.ac.in/index.php/search/site/index) ద్వారా వెళ్లవలసి ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 17.11.2025.

CBC 21371/12/0010/2526 సం/- రిజిస్ట్రార్ (I/C)


# బిసి బిల్లు సాధనకై జెఎసి ఏర్పాటు

**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ సభా అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో కుల సంఘాల సమావేశం నిర్వహించారు. జరిగింది. దాదాపు 40 సంఘాలనుద్దేశించి డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు గారు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో బీసీ బిల్లు పై చర్చించాలన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదిగే అవకాశం ప్రస్తుతం తరుణంలో ఉన్నదని ఓబీసీల గుండెల్లో చంద్రబాబు నాయుడు గారు చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. సమావేశంలో ఏకవాఖ్య తీర్మానంగా పార్లమెంటులో బీసీ బిల్లుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ నెల 26వ తేదీన విజయవాడ వేదికగా బిసి కుల సంఘాల సమావేశం నిర్వహించబోతున్నట్లు ఆ సమావేశంలో పేర్కొన్నారు.

వార్త

చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# బీమారుకు కాయకల్ప చికిత్స

బీహార్ రాష్ట్రానికి ఎన్నికల జ్వరమొచ్చింది. రాజకీయాల్లో టక్కుటమార గోకర్ణ విద్యలన్నీ సహజంగా చూస్తుంటాము. ఈ రాష్ట్రంలో అలాంటి విద్యలు తెలిసిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సొంత పార్టీ 'జనసురాజ్' కూడా రంగంలో ఉంది. బీహార్‌లో అధికారం నుంచి ప్రస్తుత ఎన్డీఏను పదవీచ్యుతిని చేయాలని ఆయన ఆకాంక్ష. ఇతరత్రా పార్టీల వారు హేమాహేమీలు. రాజకీయాల్లో తన మాటే నెగ్గించుకోటానికి ఎంతకైనా వెనుకాడని నితీష్ కుమార్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం, పశుదాణా కుంభకోణంలో తనకు తానే సాటి అని కటకటాలను చూసొచ్చిన లాలూ ప్రసాద్ యాదవ్, ఇప్పుడాయన వారసులు కూడా ఎవరికి వారే అన్న చందాన బీహార్ ఎన్నికల్లో ఎవరి పాత్రవారు నిజాయితీగా పోషిస్తున్నట్లే చెప్పాలి. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవని అందరికి తెలిసిందే. ఇప్పుడదే జరిగింది. లాలూప్రసాద్ వారసుడిగా చెలామణి అవుతున్న తేజ్‌ప్రతాప్ యాదవ్, మరోపక్క లాలూ వారసత్వానికి తానే సరైన వారసుడనిపించుకున్న తేజస్వియాదవ్‌లు రాజకీయ వ్యూహా ప్రతి వ్యూహాలు పన్నుతున్నారు. బీహార్‌కు ఏ అంశం కలిసి వస్తుందో ఇప్పుడే చెప్పలేమని విశ్లేషకులు తమ కళ్లెదుట జరుగుతున్న రాజకీయాలను పరిశీలిస్తున్నారు. జెడియు నేత నితీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి అభ్యర్థుల ఖరారులో చాలా లుకలుకలు ఎదురు చూసాయి. కాని చిన్న చిన్న పార్టీలు తమ అసంతృప్తిని బాహాటంగానే వెళ్లగక్కారు. విపక్ష ఫ్రంట్‌గా చెప్పబడే ఆర్‌జెడి, కాంగ్రెస్‌ల మధ్య ఇంకా సర్దుబాట్లు పూర్తిస్థాయిలో జరుగలేదు. లాలూ తనయుడు జనశక్తి జనతాదళ్ స్థాపించాడు. ఆ పార్టీకి లాలూ తనయ రోహిణి ఆచార్య ఆశీస్సులున్నాయి.ఇలా లాలూ సామ్రాజ్యం చీలికలు పేలికలు అయినా, ఆయన మరో కుమారుడు తానే కాబోయే ముఖ్యమంత్రినని స్వయంగా ప్రకటించుకుని మహా కూటమిని నిర్దేశించే పనిలో పడ్డాడు.ఇంటిపోరు అలా ఉండగా కాంగ్రెస్‌తో చెలిమి చేయడంలోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోతున్నాడు.ఇవన్నీ అవకాశంగా తీసుకుని జనసురాజ్ అన్ని స్థానాల్లోనూ పోటీ చేసే స్థాయిలో ఉందని చెప్పుకుంటూ ప్రశాంత్ కిషోర్ తాను ప్రస్తుతానికి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దిగడంలేదు.ఇది కూడా ఒక వ్యూహమే. ఆ పార్టీకి వ్యూహకర్త, ఆకర్షణీయ శక్తి ఆయనే కనుక జనం ఎలా స్వాగతిస్తారో చూడాలి. నితీష్‌కుమార్‌తో విభేదించి బయటపడినప్పటి నుంచి ప్రశాంత్ ఊరూరా ఇంటింటికీ తిరుగుతూ జనాన్ని ఆకట్టుకున్నారు. ఇప్పుడు ఓటర్లను ఆకట్టుకునేందుకు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్నికల కమిషన్ బీహార్‌లో అమలు చేస్తున్న ఓటర్ల సంస్కరణ 'సర్'తో విభేదించి జనంలో బాగా గుర్తింపు వచ్చింది. అధికార పార్టీకి అనుకూలంగా ఎన్నికల కమిషన్ డ్రామాలాడుతోందని ప్రజలే పసిగట్టే పరిస్థితి ఏర్పడింది. రాహుల్ గాంధీతో తలపడి ఆనక సుప్రీంకోర్టు మొట్టికాయలు తిన్న ఎన్నికల కమిషన్ కాస్త పరువుని కూడా కోల్పోయింది. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే పనిలో ఆ ప్రభుత్వ సంస్థ బాగా తంటాలుపడుతోంది. అధికార పార్టీ ఎన్నికల ప్రచారంలో స్వయంగా దిగడమే కాకుండా నలుగురు ఎన్డీయే రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ప్రచారగోదాలోకి దింపింది.సర్దుబాట్లు జరిగినా జరుగకపోయినా దాదాపు ప్రధాన పార్టీలు ముందస్తు జాగ్రత్తలతో తమ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించేశారు. ఇలాంటి వ్యూహం జెడియుకిస్తే చివరాఖరుకు 'రెబెల్స్' బెడదతో ఇబ్బంది పడే అవకాశం లేకపోలేదు. బీహార్‌లో తమకు 40 స్థానాల్లో ముస్లిం జనాభా ఉన్నందున అక్కడ తామెందుకు పోటీ చేయరాదని అనుకున్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలో థర్డ్ ఫ్రంట్ ఏర్పడి రంగంలోకి దిగింది. సర్దుబాట్లు, సమాలోచనలు ఒకపక్క జరుగుతుండగానే ఏయేపార్టీకి ఎవరెవరు స్టార్ కంపెయినర్లుగా ఉండాలో యోచన చేస్తున్నారు. ఈసారి ఆ రాష్ట్రంలో ఎన్నికలు అలాంటిలాంటి వ్యూహాలతో నడవవని అర్థమవుతోంది. ఎన్డీయేకు కూడా అంతర్గతంగా భాగస్వామ్య పక్షాలలో విభేదాలు పొడచూపాయి. చిరాగ్ పాశ్వాన్ (ఎన్‌జెపి) జితన్ మాంఝీ, (హిందుస్థానీ అవామా మోర్చా) ఉపేంద్ర కుష్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా) లు తమకు కేటాయించిన సీట్లు, స్థానాల విషయంలో ఏ మంత సంతోషంగా లేరు. కాగా భారత్‌లో ఎన్నడూ లేని విధంగా రాజకీయ వ్యూహాలు ఎన్నికల కమిషన్, పార్టీల ప్రాభవం, ఓటర్ల ప్రలోభాలు వంటి వాటికి ఈసారి జరుగుతున్న బీహార్ ఎన్నికలు నమూనాగా ఉండగలవని అంచనావేస్తున్నారు. బీహార్‌లో దాదాపు చిన్న చితకా పార్టీలు ఒంటరిగానో, పెద్ద పార్టీలతో కలిసో సీట్ల పంపకాలు చేసుకుని పోటీలోకిదిగాయి. మహాగఠబంధన్ నుంచి వికాస్ శీల్ ఇన్సాఫ్ పార్టీ బయటపడింది. ఏ పార్టీ మహిళలకు తగిన దామాషాలో సీట్లు కేటాయించలేదని తేలిపోయింది. ఎన్నికల నిర్వహణ విషయానికొస్తే తాము సజావుగానే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆపసోపాలు పడుతోంది. ఏమయితేనేం అన్ని అగ్ని పరీక్షలను తట్టుకుని నిలబడుతూ ఓటర్ల జాబితాను సిద్ధం చేసింది. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనానికి తెలియచేసింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ సర్వే విశ్వసనీయతను దెబ్బతీసేందుకు కొన్ని రాజకీయ పార్టీలు, ఎన్‌జిఓలు సుప్రీంలో పిటిషన్లు వేసాయని ఇసి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నిబద్ధతతో ఎన్నికల నిర్వహణ ఒక్కటే ఎన్నికల కమిషన్ బాధ్యతగా మిగిలింది.

అవసరానికి ఆదుకొనే స్నేహితులుండటం అదృష్టం. అసలు స్నేహితుల అవసరం రాకపోవడం ఇంకా అదృష్టం.



ఆస్కార్‌వైల్డ్

ఎప్పుడు ఎలా చనిపోయేదీ నీవు నిర్ణయించలేవు. ఇప్పుడు ఎలా జీవించాలన్నదే నీవు నిర్ణయించగలవు.



రామకృష్ణ పరమహంస

# చూసి పోయేవారే..చేయూతనిచ్చేవారేరి?

**మరో జీవ నాధారం లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో మాత్రమే వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి రైతులు కాడి కింద పెడితే అంతకంటే ప్రమాదకర పరిస్థితి మరొకటి ఉండదు. ఇలాంటి సమయంలో ప్రజాపాలకుల మని చెప్పుకునేవారు ఆపన్నహస్తం అందివ్వాలి. కానీ నేతలు వాగ్దానాలు, వాచావాత్సల్యాలతో సానుభూతి వర్షాలు కురిపిస్తున్నారు. ఇవి రైతుల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. అందుకే ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. కమిటీలు, సమీక్షలు, నివే దికలంటూ కాలయాపనకు ఇది తరుణంకాదు. అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమం కాదు. ఎద్దు విడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదనే విషయం పాలకులు విస్మరించరాదు.**

దామెర్ల సాయిబాబ

'వానలో తలకడుకుందామని వెళ్లితే వడగండ్లు పడ్డట్టు'గా ఉంది తెలుగు రాష్ట్రాల్లో రైతుల పరిస్థితి. ఒకప్పుడు చుక్కనీటి కోసం వెంపర్లాడిన అన్నదాతలు గత నాలుగైదు నెలలుగా విడవకుండా కురుస్తున్న వర్షాలతో విలవిల్లాడిపోతున్నారు.ఈ పంట, ఆపంట అని కాదు పండ్ల తోటలతోసహా దాదాపు అన్ని పంటలకు అపారనష్టం జరిగింది, జరుగుతున్నది. రైతులపై పగబట్టిందా? లేక పిచ్చి పట్టిందా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం పరిస్థితి ఇలానే ఉన్నా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరింతగా విపత్కర పరిస్థితులు అలుముకుంటున్నాయి. గత రబీ సీజన్‌లో అకాల వర్షాలు, వరదలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. చేతికి అంది వస్తుందనుకున్న సమయంలో విరుచుకుపడిన వరుణదేవుడి ప్రభావం రైతుల నెత్తిన పిడుగుపాటుగా పరిణమించింది. అక్కరకురాని సమయంలో కురిసిన ఆ వర్షాలతో రైతులకు అపారనష్టం జరిగింది. ఇక వానాకాలం పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. గత రెండు, మూడు నెలలుగా కురుస్తున్న వర్షాలు మెట్టపంటలకు తీవ్రనష్టం కలిగించాయి. ముఖ్యంగా వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. దిగుబడులు సగానికి సగం తగ్గిపోయాయి. మరొకపక్క మార్కెట్ దగాఉండనే ఉంది. గతంలో క్వింటాలుకు పది, పన్నెండు వేలకుపైగా అమ్మిన పత్తి నేడు ఆరేడు వేలకు మించడంలేదు. అది కూడా దళారుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇంకొకపక్క విడవని వర్షాలు భయపెడుతున్నాయి. ఒక్కపత్తి రైతులే కాదు,కూరగాయలు మొక్కజొన్న, వరి రైతుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. నష్టాలు అంచనాల్లో అధికారులు మునిగి తేలుతున్నారు. ఇప్పటికీ ఎంతమేరకు నష్టం జరిగిందో స్పష్టంగా తెలియడం లేదనే చెప్పొచ్చు. కేంద్ర బృందాలు కూడా పర్యటించి, పరిశీలించిపోయాయి. పరామర్శలకు, పర్యటనలకు విరామం లేదు కానీ సహాయం ఎప్పుడు చేస్తారో? ఎలా చేస్తారో? చెప్పేవారు లేకుండా పోతున్నారు. అందుకే చూసిపోయేవారి కానీ చేసేవారు కన్పించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పుడు మళ్లీ రబీ సాగు ముంచుకొస్తున్నది. నవంబరులో ఈ ఖరీఫ్ ముగిస్తే డిసెంబరు, జనవరి నాటికి రబీ సాగు నాట్లు, విత్తనాలు విత్తడం పూర్తి కావాల్సి ఉంటుంది. దీనికి మళ్లీ పెట్టుబడి కావాలి.రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మరొకపక్క ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. రైతులను ఆదుకొనేందుకు అంతో ఇంతో చేస్తున్నా వాగ్ధానాల వర్షాలు కురిపిస్తున్నా హాలికులకు నమ్మకం కుదరడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపు చేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు పెట్టుబడిని రెట్టింపు చేశారు. కనీస మద్దతు ధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు సాగు ఖర్చులు కూడా పొంతన లేకుండాపోతున్నది.తాజాగా దేశంలో వందవెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయరంగంలో సమూల మార్పులు తీసుకవచ్చేందుకు ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని మొన్న శనివారం నరేంద్రమోడీ ప్రారంభించారు. దాదాపు 24వేల కోట్ల రూపాయలతో పదకొండు మంత్రిత్వ శాఖలకు చెందిన 36 పథకాలను కలగలిపి ఈ సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారు, 11 వేల 440 కోట్ల రూపాయలతో మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్‌ను లాంచనంగా మోడీ ప్రారంభించారు. పశుపోషణ మత్స్య, ఆహారశుద్ధి రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను ప్రధాన మంత్రి ప్రారంభించారు. గతంలో కూడా రైతుల

## ఒక్క మాట

సంక్షేమం కోసమే లక్షలకోట్ల వ్యయంతో అనేక పథకాలు చేపట్టారు,ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. గత పది, పదిహేనేళ్లలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నోపథకాలు ప్రవేశపెట్టాయి. కోట్లాది రూపాయలు వ్యవసాయరంగానికి కేటాయించారు. కొన్ని రాష్ట్రాలు ఉచిత విద్యుత్ బకాయిలు రద్దు లాంటి కార్యక్రమాలు చేపట్టాయి. ఇక తెలంగాణలో (రైతుబంధు) రైతుభరోసా , రుణమాఫీ లాంటి కార్యక్రమాలు కొంత ఊరట ఇచ్చిన మాట వాస్తవమే. ఇన్ని రకాలుగా రైతులకు చేయూతనిస్తున్నా వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగు పడకపోగా రోజురోజుకు మరింత దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలో కూరుకుపోతున్నది. అందుకు కారణాలేమిటో? కారకులెవరో పాలకులకు తెలియంది కాదు. ప్రకృతి సృష్టిస్తున్న విపత్తులను ఏదోరకంగా రైతులు భరిస్తున్నారు. కానీ తోటి మానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలిపోతున్నాడు. వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. క్రిమిసంహారక మందులు అనేది అందరికి తెలిసిందే. విత్తే దగ్గర నుండి విక్రయించే వరకు అన్ని స్థాయిల్లో తోటి మనుషులు దగాకు గురవుతున్నారు. రైతులను నిలువునా మోసం చేస్తున్న ఈ దళారుల నుండి రైతులను కాపాడడంలో పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్న రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరఫరాకాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టానికి మరింత పదును పెడతామని, గత రెండు,మూడు దశాబ్దాలుగా చెప్తూనే ఉన్నారు. కొన్నిరాష్ట్రాల్లో ఈ నకిలీ, నాసిరకం విత్తనాల వ్యాపారులను పట్టుకోవడానికి పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు.ఆ తనిఖీల్లో కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకం సరుకులు పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. కానీ ఆ కేసుఏమౌతున్నాయి?అదే నకిలీ వ్యాపారులు తమ కార్యక్రమాలను మళ్లీ ఎలా కొనసాగించగలుతున్నారు? అన్నీ ప్రశ్నలే. ఇక కొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు అన్నీ ఇన్నీ కావు. మొన్న హన్మకొండ జిల్లా శాయం పేట ప్రాంతంలో కొనుగోళ్లలో జరిగిన భారీ మోసం పరాకాష్ఠగా చెప్పొచ్చు. రైతులనే కాదు ఏకంగా ప్రభుత్వానికి కూడా కుచ్చుటోపి పెట్టారు. బహుశా దేశంలోనే ఇలాంటి దగా ఎక్కడా జరిగి ఉండకపోవచ్చు. కొందరు ఉద్యోగులు తమ బినామీ పేర్లపై వడ్లు పండించినట్లు, మార్కెట్‌కు తీసుకువచ్చినట్లు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆ వడ్లను తూకం వేసి గోడౌన్‌కు తరలించినట్లు రికార్డులు సృష్టించారు. రవాణా, హమాలీ, తూకం ఖర్చులన్నీ లెక్కలు రాశారు. కోటిఎనభైఆరు లక్షల రూపాయలు పన్నెండు మంది రైతుల ఖాతాల్లో బ్యాంకుల్లో జమచేసుకొని భోంచేశారు. ఫిర్యాదు అందడంతో విజిలెన్స్ విభాగం చేపట్టిన దర్యాప్తులో విస్తుపోయే విషయాలు తెలిసింది. అసలు వడ్లు లేవు. మొత్తం అంతా బోగసే. అన్ని రికార్డులు సృష్టించి డబ్బు భోంచేశారు. కేసు నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నది. ఇలాగా రైతులనుమోసం చేసే దళారులు ఎందరో ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వ్యవసాయరంగంపై వెచ్చించిన లక్షలాది కోట్ల రూపాయల్లో పదో వంతు నిజమైన రైతులకు చేరి ఉంటే భారత దేశంలో వ్యవసాయరంగం పరిస్థితి ఇలా ఉండేది కాదేమో. ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యాలు రైతుల వెన్నువిరిచేస్తున్నాయి. ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నా రాష్ట్రాలకు కేంద్రం అందిస్తున్న సహాయం కంటితుడుపుగానే ఉంటుంది. రైతు లేనిదే రాజ్యమేలేదు. రైతు సంక్షేమ ప్రభుత్వం రైతుశ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకుంటున్న పాలకులు అపారనష్టాలతో అప్పుడు ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రైతుల పరిస్థితి ఆవేదన భరితంగా ఉందని చెప్పొచ్చు. మరో జీవనాధారం లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో మాత్రమే వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగి రైతులు కాడి కింద పెడితే అంతకంటే ప్రమాదకర పరిస్థితి మరొకటిఉండదు. ఇలాంటి సమయంలో ప్రజాపాలకుల మని చెప్పుకునేవారు ఆపన్న హస్తం అందివ్వాలి.కానీ నేతలు వాగ్దానాలు, వాచావాత్సల్యాలతో సానుభూతి వర్షాలు కురిపిస్తున్నారు. ఇవి రైతుల్లో విశ్వాసం కల్పించలేకపోతున్నాయి. అందుకే ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. కమిటీలు, సమీక్షలు, నివేదికలంటూ కాలయాపనకు ఇది తరుణంకాదు. అన్నదాతల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతినడం దేశానికి క్షేమంకాదు. ఎద్దు విడిచిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదనే విషయం పాలకులు విస్మరించరాదు. ●

# మహాసముద్రాలను ఛేదిస్తున్న సాంకేతికత

డి.మోహన్

భారతదేశ వైజ్ఞానిక ఆకాంక్షలు అంతరిక్షానికే పరిమితం కాకుండా ఇప్పుడు మహాసముద్రాల అట్టడుగున ఉన్న అగాధాలను కూడా ఛేదిస్తున్నాయి. ఇటీవల ఇండోఫ్రెంచ్ సహకారంలో భాగంగా ఇద్దరు భారతీయ శాస్త్రవేత్తలు అట్లాంటిక్ మహాసముద్రంలో 5,000 మీటర్ల లోతుకు విజయవంతంగా ప్రయాణించారు. ఈ చారిత్రక విజయం దేశ వ్యూహాత్మక, శాస్త్రీయ, ఆర్థిక భవిష్యత్తుకు కొత్త ద్వారాలు తెరిచింది. గతంలో ఇస్రో చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో అంతర్జాతీయ వేదికపై తన సత్తాను నిరూపించుకోగా ఇప్పుడు మన దేశం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ వంటి సంస్థల ద్వారా సముద్ర పరిశోధనలో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దశాబ్దాలుగా లోతైన సముద్ర అన్వేషణ అనేది అమెరికా,రష్యా, ఫ్రాన్స్, చైనా, జపాన్ వంటి కొన్ని అగ్రశ్రేణి దేశాల ఆధిపత్యంలో ఉంది. ఈ దేశాలు మాత్రమే సముద్రాల క్లిష్టమైన వాతావరణాన్ని తట్టుకోగల అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయి. లోతైన సముద్రంలో ఉండే అధిక పీడనం, శీతల ఉష్ణోగ్రతలు, పూర్తి చీకటి వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యాధునిక డిజైన్, బలమైన మెటీరియల్స్ అవసరం. ఈ నేపథ్యంలో, భారత శాస్త్రవేత్తలు సాధించిన విజయం ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ ఘనత మన దేశం ఈ అగ్రశ్రేణి దేశాల సరసన నిలవగలదని నిరూపించింది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమేకాకుండా, దేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక దార్శనికతకు ఒక సంకేతం. భూమి ఉపరితలంలో ఉన్నదాదాపు 70 శాతం సముద్రమే అయినా అందులో 5 శాతం కంటే తక్కువ భాగాన్ని మాత్రమే మనం పూర్తిగా అన్వేషించాం. ఈ లోతైన సముద్రాలు అపారమైన ఖనిజ వనరులకు నిలయాలు. వీటిలో ముఖ్యమైనవి చూస్తే మొదటివి పాలిమెటాలిక్ నోడ్యూల్స్. ఈ బంగాళాదుంప ఆకారపు ఖనిజాలు నికెల్, కోబాల్ట్, రాగి మాంగనీస్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి, పునరుత్పాదక ఇంధన సాంకేతికతకు అత్యంత అవసరం. రెండోది హైడ్రోథర్మల్ సల్ఫైడ్‌లు. ఇవి బంగారం, వెండి, రాగి, ఇతర లోహాలతో కూడిన ఖనిజాలు. ఇవి సముద్ర అడుగున ఉన్న అగ్నిపర్వతాల వద్ద ఏర్పడతాయి.చివరివి రేర్ ఎర్త్‌మెటల్స్. ఇవి స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, రక్షణ రంగ పరికరాల తయారీలో కీలకమైనవి. భవిష్యత్తులో ఈ ఖనిజాల కోసం దేశాల మధ్య పోటీ తీవ్రం కానుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ఈ వనరుల ప్రాముఖ్యత పెరుగుతున్న దృష్ట్యా, వాటిపై స్వయంప్రతిపత్తిని సాధించడం మనదేశ జాతీయ భద్రతకు, ఆర్థికాభివృద్ధికి అత్యంత కీలకం. ఈలక్ష్యాలను సాధించడానికి ఈ అన్వేషణలు ఒక పునాది వేస్తాయి. భారతదేశం ఇప్పటికే ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ ద్వారా మధ్య హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మైనింగ్ సైట్‌ను కేటాయించుకుంది.ఈ సైట్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి,లోతైన సముద్ర అన్వేషణ, మైనింగ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఈ చారిత్రక ఘనత సాధించడంలో ఫ్రాన్స్‌తో ఉన్న భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. ఫ్రెంచ్ సబ్‌మెర్సిబుల్ సహకారంతో లోతుకు వెళ్లడం, భారతీయ శాస్త్రవేత్తలకు క్లిష్టమైన డీప్‌సీ ఆపరేషన్లలో విలువైన అనుభవాన్ని అందించింది. ఈ సహకారం మన శాస్త్రవేత్తలకు నైపుణ్యాన్ని అందించడమే కాకుండా మన స్వదేశీ ప్రాజెక్టు అయిన మత్స్యఆరువేల సబ్‌మెర్సిబుల్ అభివృద్ధికి కూడా ఉపయోగపడింది. ●

# ట్రంప్ నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం


వి.వి.కే.సురేష్

స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో ప్రపంచ దేశాలకు ఆర్థిక నీతి సూత్రాలు వల్లించిన అమెరికా ఆర్థికంగా తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కుంటోంది. అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీ సుంకాలతో ఏకపక్ష వాణిజ్య యుద్ధానికి (ట్రేడ్ వార్) తలపడ్డాడు. 2008లో ప్రారంభమైన అమెరికన్‌ఆర్థిక సంక్షోభం నేటికీ కొనసాగుతోంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఆర్థిక సంక్షోభాలు సహజ సిద్ధమని ఎన్నోసార్లు రుజువైంది. సంక్షోభాల ప్రభావానికి ప్రధానంగా గురయ్యేది సామాన్య ప్రజలే, సంపన్నులు కాదు. ఒక వైపు లాభాపేక్ష, దురాశ మరో వైపు తీవ్రస్థాయి యాంత్రీకరణ, ఉపాధి కొరత వంటి కోట్లాది మంది ప్రజల జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి.తాజాగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్‌డౌన్‌కు గురైంది. ప్రభుత్వ నిధుల విడుదల ఆగిపోయింది. ఫలితంగా ఆర్థిక కార్యకలాపాలు నిలిచిపోయి అక్కడి ఆర్థిక వ్యవస్థ చిక్కుల్లో పడింది. గత కొన్ని నెలలుగా ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ అనేక ప్రకటనలు చేశాడు. అమెరికా అగ్రవాదానికి, పెత్తనానికి సవాళ్లు ఎదురయ్యాయి. డాలర్ ఆధిపత్యాన్ని కాపాడుకునేందుకు ట్రంప్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చైనా, బ్రెజిల్, ఇరాన్ వంటి కొన్ని దేశాలు వెంటనే ధీటుగా స్పందించాయి. ఏకపక్షంగా సుంకాలు విధించడాన్ని అమెరికన్ ఫెడరల్ కోర్టు కూడా తప్పు పట్టింది. ట్రంప్ తీసుకున్న పలు ఏకపక్ష నిర్ణయాల పట్ల అమెరికా ప్రజల నుండి కూడా తీవ్రవ్యతిరేకత వ్యక్తమవుతోంది. భారత్ తమపై అత్యధిక శాతం టారిఫ్‌లు విధిస్తోందని, రష్యా నుండి చమురు దిగుమతులను వెంటనే నిలిపివేయాలని, లేకుంటే మరో 25 శాతం అదనపు సుంకాలు విధిస్తామని, అసలు రష్యా ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి భారత్, చైనాలే కారణమని ఇలా అనేక ఆరోపణలు ట్రంప్ భారత్ పై వరుసగా చేస్తూనే ఉన్నాడు. వివిధ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలు సవ్యంగా జరిగేలా చూసేందుకుగాను గాట్ స్థానంలో 1995లో ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఒ) ఏర్పడిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఉనికి కూడా నేడు ప్రశ్నార్థకంగా మారిపోయింది. మన దేశంపై ట్రంప్ మొత్తం 50 శాతం దిగుమసుంకాలు విధించడంతో వాణిజ్యంలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది.మరోవైపు అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు. చర్చలు కొనసాగుతున్నాయి. అయితే భారత్‌కు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి వ్యవసాయోత్పత్తులు, పాలపొడి వంటి ఇతర ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఎగుమతి చేయాలని, 140 కోట్లకు పైగా జనాభా కల్గిన ఇండియాలోని భారీ మార్కెట్‌ను చేజిక్కించుకోవాలని అమెరికా తహతహలాడుతోంది. అందుకుగాను సరళమైన సుంకాలతో తమకు అనుమతి



ఇవ్వాలని కొన్ని దశాబ్దాలుగా అమెరికా మన దేశంపై ఒత్తిడి చేస్తోంది. మన ప్రభుత్వం తలొగ్గితే దేశీయ చిన్న,సన్నకారు రైతులు, పాడి రైతుల జీవితాలపై తీవ్ర దుష్ప్రభావం పడుతుంది. భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడానికి అమెరికా 50 శాతం సుంకాలు విధించడంతో జౌళివస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, వజ్రాలు, స్వర్ణాభరణాలు, పాదరక్షలు, సుగంధ ద్రవ్యాలు,రబ్బర్, రొయ్యలు, చేపలు, ఇతర మత్స్య సంపదతో సహా వీటన్నిటి ఉత్పత్తిలో భాగస్వాములైన కొన్నిలక్షల మందిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ట్రంప్ సుంకాల దెబ్బకు పెద్ద ఎత్తున ఎగుమతులు ఆగిపోతున్నాయి. అమెరికాను మళ్లీ గొప్ప దేశంగా అభివృద్ధి చేస్తానని, తయారీ రంగంలో దేశాన్ని మేటిగా నిలుపుతానని, అన్నింటా అమెరికాయే ఫస్ట్ అని నినదిస్తూ, శ్వేతజాతి దురహంకారాన్ని రెచ్చగొట్టిరెండో దఫా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ పెట్రేగిపోతున్నాడు. భారత్‌పైనే గాక బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో, కెనడా తదితర దేశాలపై భారీ సుంకాలు విధించి అమెరికా మళ్లీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని, ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి చేస్తున్న యత్నాలు అంతర్జాతీయ వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. అమెరికాలో విడుదలయ్యే మన సినిమాలపైన 100 శాతం, ఫార్మాకు సంబంధించి బ్రాండెడ్ ఔషధాలపై 100శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే మన దేశం ఎక్కువగా జనరిక్ మందులను ఎగుమతి చేస్తుండటంవల్ల ప్రస్తుతానికి పెద్ద ప్రమాదం తప్పింది. అలాగే మన కలపపై 10 శాతం, ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలు మోపుతామని చెప్పారు. అమెరికా జారీ చేసే హెచ్1బి వీసాలపై ట్రంప్ ఎన్నో ఆంక్షలు విధించారు. అన్ని రంగాల సంస్థలు కృత్రిమ మేధ (ఏ.ఐ) సాంకేతికతను వినియోగించడంపైన దృష్టి సారించాయి. ఐ.టి రంగ నిపుణులకు ఇది పెద్ద పిడుగు లాంటి వార్త. హెచ్ 1బి వీసాల సహాయంతో అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి పలు ఐ.టి కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేస్తాయి. సుమారు 70 శాతం మంది భారతీయులే ఉంటారు. ఇప్పుడు కొత్త ధరఖాస్తుదారులు లక్ష డాలర్ల రుసుం చెల్లించాల్సి ఉంటుంది. గత సంవత్సర కాలంలో హెచ్ 1బి వీసాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడం గమనార్హం. ట్రంప్ నిలకడలేని నిర్ణయాలవల్ల అనేకమంది యువత భవిష్యత్ అగమ్యగోచరంగా వుంది. హెచ్1 బీ వీసా ధరఖాస్తుల ఫీజు పెంపుదలకు వ్యతిరేకంగా పలు సంస్థలు, యూనివర్శిటీ ప్రొఫెసర్లు అమెరికాలోని న్యాయస్థానంలో ఇటీవల దావాదాఖలు చేయడం జరిగింది. ఏ దేశంతోనైనా వాణిజ్యపరమైన సంబంధాలు, ఒప్పందాలు పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికగానే జరగాలి. ట్రంప్ నిర్ణయాలు అమెరికాకు నష్టం కలిగిస్తాయని ఆయుధ తదితర పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళనవ్యక్తం చేయటంతో పెంటగన్ సూచనపై కంపెనీలు తమకు అవసరమైన నిపుణులను ఉద్యోగాలలోకి తీసుకోవచ్చునని మినహాయింపు ఇవ్వడం కొంత మేరకు ఊరట కలిగించేదే. భారత్ అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారయితే, అది ఎంత వరకూ మన దేశ ప్రయోజనాలను కాపాడేలా ఉంటుందో చూడాలి. స్వతంత్రమైన విదేశాంగ, వాణిజ్య విధానాలను భారత్ గతంలో అనుసరించేది. కానీ గత పన్నెండు సంవత్సరాలుగా మనప్రభుత్వం అనుసరిస్తున్న విదేశీ విధానాల్లో వచ్చిన పెనుమార్పులు మన స్వతంత్రతనుదెబ్బతీస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో మన ప్రభుత్వ ఆలోచనలు,అనుసరిస్తున్న విధానాలు వెంటనే మార కపోతే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుందని గ్రహించాలి. ●

# ప్రజావాక్కు



## అడ్డగోలుగా ఓట్ల తొలగింపు

మనదేశంలో ప్రతీ ఎన్నికల సందర్భంలో ఓటర్ల జాబితాలో నుంచి పేర్ల తొలగింపు లేదా జాబితాలో అత్యధిక ఓట్లుచోటు చేసుకోవటం వివాదాస్పదమవుతోంది. అనేక మంది ఓటరుకార్డు ఉండీ ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవటంతో తిరిగి వెళ్ళిపోవటం పరిపాటి అవుతోంది. ఒక ఓటరుఓటు వేయకుండా తిరిగి వెళ్ళిపోవటం లేదా ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపు వంటివి ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయి. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాలు ఈ ఓటర్ల జాబితా నిర్వహణలో దశాబ్దాలుగా విఫలమవుతున్నాయి.ఇప్పుడు వెల్లువెత్తుతున్న 'ఓట్ చోరీ' నినాదం ఎన్నికలసంఘం వైఫల్యమేనని చెప్పవచ్చు. ఓట్ల తొలగింపుకు శాస్త్ర పద్ధతి లేకుండా,అడ్డగోలుగా తొలగించటం గర్హనీయం.ఎన్నికల సంఘం ఎన్నికలను సజావుగా సాగించటంపై పెట్టే శ్రద్ధ, ఎన్నికల జాబితాలో అవకతవకలు లేకుండా చూడటంపై పెట్టాలి.

- కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

## పర్యాటకరంగం ప్రాముఖ్యత

ఏపిలో ఇటీవల పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం కొన్ని జిల్లాలోగల ఆధ్యాత్మిక,పర్యాటక ప్రాముఖ్యత గల ప్రాంతాలను గుర్తించారు. వాటిలో ప్రత్యేకంగా తీరప్రాంతాల్లో గల చిత్తడి నేలలను కారిడార్ నిర్మాణం చేయాలనే సంకల్పం ఎంతో విలువైనది.దానిలో వెనుకబడిన జిల్లాలో కొన్ని ప్రాంతాలు ఎంతో అభివృద్ధికి ఆస్కారం ఉంది. భౌగోళిక సానుకూలత ఉన్న వాటికి తదుపరి చర్యలు వివిధ శాఖల నివేదిక ప్రకారం అంచెలవారీగా జరగాలి. ఈబృహత్ పథకానికి స్థానిక ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సహకరించగలరు.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

## నియామకాలు జరపాలి

సర్కారు కళాశాలల్లో, పాఠశాలల్లో ప్రతి ఏడాది అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం అంటూ పత్రిక ప్రకటనలు చూస్తుంటే నవ్వేస్తుంది. టీచర్ల కొరత ఉన్నా కూడా మోడల్ పాఠశాలల్లో పది ఏండ్లు అయినా ఇంకా ఒక్క నియామకం జరగలేదు. అరకొర జీతాలకు అతిథి అధ్యాపకులను నియమించుకుని ప్రభుత్వం చేతులు దులుపుకుంటుంది. ఇలాంటి విద్యతో ప్రపంచం గర్వించేలా తెలంగాణను చేస్తా అంటే నమ్మాలా.

- ప్రశాంత్ గురుడు, గోధుర్, జగిత్యాల

## కనీస పెన్షన్ పెంపు ఇప్పట్లో లేనట్లేనా?

ఇటీవల జరిగిన సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో కనీస పెన్షన్ పెంపు అంశం చర్చకు వచ్చి అధికారికంగా ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా వున్న ఈ.పి.యస్. పెన్షన్ దారులు ఎదురు చూసారు. కానీ కనీస పెన్షన్ పెంపుపై ఎలాంటి నిర్ణయం వెలువడకపోవడం పైఅంతా నిరాశవ్యక్తం చేస్తున్నారు. ఈ.పి.యస్ 95 పథకానికి చెందిన ఎన్నో వేలమంది పెన్షన్ దారులు ఎప్పటినుంచో కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతంనెలకు రూ.1000గా ఉన్న కనీస పెన్షన్ను రూ. 7,500 పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. మొన్న జరిగిన సిబిటి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు కానీ కనీస పెన్షన్ పెంపుపై ప్రస్తావనే తీసుకురాలేదు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను రద్దు చేయడం ఎంతో సముచితమైన నిర్ణయం. ఇప్పటి వరకు ఈ నిబంధన కారణంగా ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారు. దీనివల్ల అనేక మంది సామాన్య ప్రజలు, ప్రజాసేవ చేయాలనే ఆసక్తి ఉన్నవారు వెనుకబడిపోయారు.ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను మరింత విస్తరించింది. ఒక వ్యక్తి కుటుంబ పరిమాణం ఆధారంగా రాజకీయ హక్కులను పరిమితం చేయడం న్యాయబద్ధం కాదని స్పష్టంగా చెప్పవచ్చు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కొరతతో ఈ నిబంధన కారణంగా చాలామంది అర్హత కోల్పోయారు.ఇప్పుడు ఈ నిర్ణయంతో సాధారణ ప్రజలు కూడా స్థానిక పాలనలో భాగస్వామ్యం అవ్వగలరు.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## కొత్త డ్యాములను నిర్మించాలి

భారత దేశంలో అతిపురాతన నదులు చెరువులు, కుంటలు, వాగుల చెక్ డ్యాములను పునరుద్ధరించి కొత్త డ్యాములను నిర్మించాలి.ఎప్పుడో బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన ఆనకట్టలు శిథిలావస్తకు చేరుకుంటున్నాయి. వర్షాకాలంలో ఈ ఆనకట్టలు తెగిపోవడం వల్ల ముంపు గ్రామాలు మునిగిపోవడం జరుగుతుంది. కావున ప్రభుత్వం తక్షణం పాత డ్యాంల స్థానంలో కొత్తవి నిర్మించేలా చర్యలు చేపట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికాలో మిన్నంటిన దీపావళి వేడుకలు



**న్యూయార్క్, అక్టోబరు 17:** అమెరికాలో దీపావళి సంబరాలు మిన్నంటాయి. దేశంలోని పలు ప్రధాన నగరాల్లో ఈ వెలుగుల పండగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మేయర్లు, రాష్ట్ర గవర్నర్లు వంటి ప్రముఖ అమెరికన్ రాజకీయ నేతలు పాల్గొని, ప్రవాస భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సమాజం అమెరికా అభివృద్ధికి అందిస్తున్న సేవలను వారు ప్రత్యేకంగా కొనియాడారు. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ తన అధికారిక నివాసమైన గ్రేసీ మాన్షన్‌లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూయార్క్ నగర సాంస్కృతిక, ఆర్థిక ప్రగతిలో భారతీయ సమాజం పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయమని అన్నారు. భారత కాన్సులేట్ జనరల్ తరఫున ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ కాన్సుల్ జనరల్ విశాల్ జయేష్‌భాయ్ హర్ష్.. వెలుగు, ఆశ, ఆనందానికి ప్రతీకైన దీపావళి సందేశాన్ని అందరికీ తెలియజేశారు. మరోవైపు న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ ఫ్లషింగ్‌లోని శ్రీ స్వామినారాయణ మందిరంలో జరిగిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రవాస భారతీయులకు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు గవర్నర్‌కు కాన్సులేట్ అధికారులు ధన్యవాదాలు తెలిపారు. ఫ్లోరిడాలోని టల్లాహస్సీలో ఉన్న ఫ్లోరిడా క్యాపిటల్‌లో మొట్టమొదటిసారిగా దీపావళి సంబరాలు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర అధికారులు, ప్రవాస భారతీయ ప్రముఖులు పాల్గొన్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లో కూడా దీపావళి శోభ వెల్లివిరిసింది. హ్యూస్టన్ సిటీ హాల్‌లో మేయర్ జాన్ విట్‌మిర్‌తో కలిసి భారత కాన్సుల్ జనరల్ డీసీ మంజునాథ్ వేడుకల్లో పాల్గొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే ఈ పండగను సిటీ హాల్‌లో నిర్వహించినందుకు మేయర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన కథక్ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### 2,000 తోమహాక్ క్షిపణులతో

# పుతిన్‌పై గురి!

## యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక




**వాషింగ్టన్, అక్టోబరు 17:** ఉక్రెయిన్-రష్యా మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను నయానో, భయానో ఒప్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఉక్రెయిన్‌కు దీర్ఘశ్రేణి తోమహాక్ క్షిపణులు రెండు వేళ వరకు అందజేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పుతిన్‌తో ఫోన్‌కాల్ నేపథ్యంలో ఈ విషయంపై స్వయంగా ఆయనతో చర్చించినట్లు తెలిపారు. పుతిన్‌తో ఫోన్‌కాల్ విషయంపై విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు తోమహాక్‌లు అందించవద్దంటూ పుతిన్ మిమ్మల్ని కోరారా? అని ఓ రిపోర్టర్ ట్రంప్‌ను ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ.. 'ఉక్రెయిన్‌కు దయచేసి తోమహాక్‌లు ఇవ్వండి. నేను దాన్ని అభినందిస్తున్నా' అని పుతిన్ అంటాడు అని మీరు అనుకుంటున్నారా? అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. తర్వాత మీ ప్రత్యర్థికి 2 వేల తోమహాక్ క్షిపణులు ఇస్తే మీకు అభ్యంతరం ఉంటుందా? అని తాను పుతిన్‌ను ప్రశ్నించానని తెలిపారు. దీనిని పుతిన్ నుంచి బలమైన వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. 'నేను నిజంగా అలాగే అన్నాను. ఈ ఆలోచన పుతిన్‌కు నచ్చలేదు. తోమహాక్ అతి దారుణమైన, అతి విధ్వంసకర ఆయుధం. అలాంటి దీర్ఘశ్రేణి ఆయుధం తమపై కాల్పులు జరపాలని ఎవరూ కోరుకోరు' అని ట్రంప్ అన్నారు. ట్రంప్‌తో ఫోన్‌కాల్‌లో ఈ తోమహాక్ క్షిపణుల గురించి పుతిన్ మాట్లాడారని క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషాకోవ్ పేర్కొన్నారు. అవి ఉక్రెయిన్‌కు అందించడంతో.. అమెరికా-రష్యా సంబంధాలు దెబ్బ తింటాయని పుతిన్ ఉద్ఘాటించినట్లు తెలియజేశారు.

ఇక, పుతిన్‌తో అద్భుతమైన సంభాషణ జరిగిందంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా వివరించారు. మరికొన్ని రోజుల్లో హంగరీ రాజధాని బుడాపెస్ట్‌లో పుతిన్‌తో భేటీ కానున్నట్లు తెలిపారు. ఇక్కడి చర్చల్లోనైనా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగింపునకు అడుగులు పడాలని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

## ఏకకాలంలో భారత్, అఫ్ఘాన్‌తో యుద్ధానికి సిద్ధం

### పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, అక్టోబరు 17:** భారత్‌పై పాకిస్థాన్ మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేసింది. అఫ్ఘానిస్థాన్ మనకు దగ్గరవడం జీర్ణించుకోలేక అక్కసు వెళ్లగక్కుతోంది. సరిహద్దు వెంట భారత్ డర్టీ గేమ్స్ ఆడేందుకు అవకాశాలున్నాయని దాయాది రక్షణమంత్రి ఖ్వాజా ఆసిఫ్ నోటికొచ్చినట్లు వ్యాఖ్యలు చేసారు. తాలిబాన్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు నెలకొన్న వేళ.. ఖ్వాజా ఆసిఫ్ టివి ఇంటర్వ్యూలో మాట్లాడారు. భారత్‌తో కూడా సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రమైతే ఎలా? అని మంత్రికి ప్రశ్నకు ఎదురుకాగా.. 'అవును.. దానిని కొట్టిపారేయలేం. ద్విముఖ యుద్ధానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉంది. అందుకు మా వద్ద వ్యూహాలు ఉన్నాయి. వాటి గురించి నేను చర్చించను' అని చెప్పారు. అప్పుడే భారత్ గురించి నోరు పారేసుకున్నారు. అలాగే తమ దేశంలో నివసిస్తోన్న అఫ్ఘాన్ శరణార్థులను లక్ష్యంగా చేసుకున్నారు. 'వారి వల్ల పాక్‌కు ఎలాంటి ఉపయోగం లేకపోగా.. వారి ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారు. పాక్‌లో అక్రమంగా నివసిస్తోన్న వారిని గుర్తిస్తున్నాం. వారు వెంటనే మా దేశాన్ని వీడాలి' అని వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ సరిహద్దుల్లో ఇరు దేశాల బలగాలు పలుచోట్ల పరస్పరం దాడులకు దిగిన సంగతి తెలిసిందే.

# బీహార్‌లో మళ్లీ గెలుస్తాం

## - నితీశ్ నేతృత్వంలోనే ఎన్నికల బరిలోకి ఎన్డీయె

## - ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నాం: అమిత్‌షా



**పాట్నా, అక్టోబరు 17:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి కూడా భారీ మెజారిటీతో గెలువబోతున్నాం, మళ్లీ ఎన్‌డియే ప్రభుత్వం ఏర్పడబోతుందని కేంద్ర హోంమంత్రి, బిజెపి అగ్రనేత అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారంనాడు శరణ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈసారి బీహార్ ప్రజలకు నాలుగు దీపావళి పండగలు జరుపుకొనే అవకాశం వచ్చింది. శ్రీరాముడు అయోధ్యకు తిరిగివచ్చినందుకు మొదట దీపావళి చేసుకుంటారు. ఆ తర్వాత ప్రభుత్వ పథకం కింద మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేసినప్పుడు రెండోది, జిఎస్‌టిపై 5శాతానికి తగ్గించినప్పుడు మూడో దీపావళి. ఇక నవంబర్ 14న ఓట్ల లెక్కింపు రోజు నాలుగో దీపావళిని జరుపుకొంటారు. ఎన్‌డియేకు మోడీ ప్రధాన ఆకర్షణ అయినా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోనే బిహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు షా వెల్లడించారు. లాలూ, రబ్రీదేవి జంగిల్‌రాజ్ పాలనకు వ్యతిరేకంగా నితీశ్ పోరాడాడని గుర్తు చేశారు. బీహార్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేశారని కొనియాడారు. ప్రధాని మోడీ గత 11 ఏళ్లుగా బీహార్ అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని వివరించారు. ఎన్‌డియే ప్రభుత్వం ఏర్పాటు కాకముందు బీహార్‌లో వలసలు, దోపీడీలు, హత్యలు, కిడ్నాప్‌లు సాధారణంగా ఉండేవని గుర్తుచేశారు. మరోవైపు గ్యాంగ్ స్టర్ మహ్మద్ శాబుద్దీన్ కుమారుడు ఒసామాకు ఆర్‌జెడి టికెట్ కేటాయించడం పట్ల అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అభ్యర్థులను బరిలో దింపి బీహార్ ప్రజల భద్రతకు ఎలా హామీ ఇస్తారని ప్రశ్నించారు. అలాగే లాలూ ప్రసాద్ యాదవ్, మహాఘట్ బంధన్ పై అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ పాలనను చూసిన బీహార్ ప్రజలు, మళ్లీ తమ రాష్ట్రంలో మహాఘట్ బంధన్ తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మిత్రపక్షాలను తక్కువగా చూస్తుందని దుయ్యబట్టారు. ఇతర పార్టీలను తక్కువ చేసి చూడడం వల్ల కాంగ్రెస్ కూడా చిన్నదిగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఉన్న ఈ అహంకారమే ఆ పార్టీని బీహార్ నుంచి బెంగాల్ వరకు అన్ని రాష్ట్రాలలో పట్టును కోల్పోయేలా చేసిందన్నారు. అంతకుముందు బీహార్‌లోని ఎన్‌డియేలో చీలికలు ఉన్నాయనే ఊహాగానాలను కేంద్ర హోంమంత్రి, అమిత్ షా తోసిపుచ్చారు. త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్‌డియే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాతే బిజెపి, దాని మిత్రదేశాలు సిఎం అభ్యర్థిని నిర్ణయిస్తాయని వెల్లడించారు. ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా కీలక విషయాలను వెల్లడించారు. 'ఎన్నికల ఫలితాల తర్వాతే సిఎం అభ్యర్థిని నిర్ణయిస్తాం... నితీశ్ కుమార్ మళ్లీ బీహార్ ముఖ్యమంత్రి అవుతారా? లేదా? అని నిర్ణయించేది నేను కాదు. ప్రస్తుతానికి, మేము నితీశ్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల బరిలో దిగుతున్నాం. ఎన్నికల ఫలితాల తర్వాత ఎన్‌డియే పక్షాలన్నీ కలిసి కూర్చుని తమ ముఖ్యమంత్రి అభ్యర్థిని నిర్ణయిస్తాయి. 2020 ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోడీని నీతీశ్ కలిశారు. జెడియు కంటే ఎక్కువ సీట్లు గెలుచుకున్న బిజెపికి చెందిన అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కానీ తాము ఎల్లప్పుడూ కూటమిని గౌరవించాం. నితీశ్ కుమార్ సంపాదించుకున్న గౌరవం, ఆయన సీనియారిటీ ఆధారంగా ఆయనకే బీహార్ పగ్గాలు అప్పగించాం' అని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాట్నా పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను కలిశారు. బీహార్‌లో తాజా రాజకీయ పరిస్థితులపై దాదాపు 15 నిముషాలపాటు చర్చించారు. ఈ భేటీలో జెడియు వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా, బిజెపి సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పు: సుప్రీంకోర్టు ఆందోళన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 17:** డిజిటల్ అరెస్టులు ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎంచుకొన్న కొత్త పంథా ఇదే. దీని పేరు చెప్పి అవతలి వ్యక్తులను భయాందోళనకు గురిచేస్తూ పెద్ద మొత్తంలో సొమ్ములు కాజేస్తున్నారు. దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. తాజాగా ఈ మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సుమోటోగా తీసుకున్న ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సిబిఐలకు వారి స్పందన తెలపాలని న్యాయస్థానం ఆదేశించింది. హర్యానాలోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌కి ఫిర్యాదు పత్రం రాశారు. తనను డిజిటల్ అరెస్టు చేయమని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినట్లు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారన్నారు. రూ.కోటి ఇస్తే అరెస్టు నుంచి బయటపడొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారని, కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లుగా నకిలీ పత్రాలు చూపించి సొమ్ములు కాజేయడాన్ని సిజెఐతో సహా సీనియర్ న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు.

# హెచ్ - 1 బి ఫీజు పెంపుపై యుఎస్ ఛాంబర్ సవాల్

## అధ్యక్షుడు ట్రంప్‌కు మరో సమస్య

## ఫీజు హెచ్చింపు పూర్తిగా చట్ట విరుద్ధం




**వాషింగ్టన్, అక్టోబర్ 17:** హెచ్1బీ వీసా విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదాస్పదంగా మారింది. హెచ్ 1బీ వీసా దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచడాన్ని సవాల్ చేస్తూ యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం వాషింగ్టన్‌లోని జిల్లా కోర్టులో ట్రంప్ ప్రభుత్వంపై దావా వేసింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ ఫీజు పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇది అమలైతే అమెరికన్ కంపెనీలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తన పిటిషన్‌లో పేర్కొంది. "ఈ నిర్ణయం వల్ల కంపెనీలు తమ కార్మిక వ్యయాలను విపరీతంగా పెంచుకోవాల్సి వస్తుంది. లేదంటే దేశీయంగా ప్రత్యామ్నాయం లేని అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులను నియమించుకోవడం తగ్గించుకోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది అమెరికా ఆర్థిక ప్రత్యర్థులకు మేలు చేకూర్చే ప్రమాదకరమైన విధానమని అభిప్రాయపడింది. ఈ ఫీజు వల్ల అమెరికా కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను నియమించుకోవడం చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ ఒక ప్రకటనలో తెలిపారు. మరోవైపు ఈ నిర్ణయాన్ని ట్రంప్ ప్రభుత్వం గట్టిగా సమర్థిస్తోంది. అమెరికన్లకే ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ ఫీజును తీసుకొచ్చినట్లు ట్రంప్ గతంలో తెలిపారు. ఈ విధానం వల్ల కంపెనీలు విదేశీ ఉద్యోగులను నియమించు కోవడానికి వెనకాడుతాయని, బదులుగా అమెరికన్ గ్రాడ్యుయేట్లకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకుంటాయని వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ వివరించారు. హెచ్1బీ నిబంధనలపై ట్రంప్ సర్కారుకు ఇది రెండో పెద్ద న్యాయ పరమైన సవాలు. ఈ నెల 3న కూడా కొన్ని యూనియన్లు, విద్యాసంస్థలు కలిసి కాలిఫోర్నియా కోర్టులో దావా వేశాయి. ఈ వివాదంపై గందరగోళం నెలకొనడంతో వైట్ హౌస్ గతంలోనే స్పష్టతనిచ్చింది. లక్షడాలర్ల ఫీజు వీసా కోసం దరఖాస్తు చేసుకునే కొత్తవారికి మాత్రమే.

# ఆ అధికారుల ఇళ్లల్లో కరెన్సీ కట్టలు

### - సిబిఐ సోదాలు.. భారీగా నగదు సీజ్ - బంగారు ఆభరణాలు, కార్లు స్వాధీనం - పంజాబ్‌లో డిఐజి ఇంట్లో రూ.5 కోట్ల నగదు - ఎన్‌హెచ్ ఇఇ నివాసంలో రూ.2.62 కోట్లు లభ్యం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పంజాబ్‌లో లంచం తీసుకుంటూ పట్టుబడిన డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్, ఎన్‌హెచ్ఐడిసిఎల్ ఇఇ మైస్నం రితేన్ కుమార్ సింగ్ ఇళ్లలో సిబిఐ అధికారులు సోదాలు చేశారు. కళ్లు చెదిరేలా ఆ అధికారుల ఇళ్లలో నోట్ల కట్టలు బయటపడ్డాయి. డిఐజికి సంబంధించి పంజాబ్, చండీగఢ్‌లలో భుల్లార్ నివాసాల్లో సుమారు 5 కోట్ల నగదు, కిలోన్నర బంగారు ఆభరణాలు, స్థిరాస్తుల డాక్యుమెంట్లు, రెండు లగ్జరీ వాహనాల తాళాలు, 22 లగ్జరీ గడియారాలు లభ్యమయ్యాయి. లాకర్ తాళాలు, 40 లీటర్ల దిగుమతి చేసిన మద్యం, డబుల్ బ్యారెల్ గన్, పిస్టల్, రివాల్వర్, ఎయిర్‌గన్‌తో సహా తుపాకులు, మందుగుండు సామగ్రిని సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అటు జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్ఐసిడిఎల్) ఎగ్జికూటివ్ డైరెక్టర్ మైస్నం రితేన్ కుమార్ సింగ్‌కు సంబంధించి గువహటి, ఘజియాబాద్, ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో సిబిఐ అధికారులు సోదాలు చేశారు. లెక్కల్లో చూపని రూ.2.62 కోట్ల నగదు, భూములు, 20 అపార్ట్‌మెంట్లకు సంబంధించిన దస్త్రాలు లభించాయి. నిందితుడు, అతని కుటుంబ సభ్యుల పేరు మీదు ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో తొమ్మిది ప్రీమియం అపార్ట్‌మెంట్ యూనిట్లు, ఒక ప్రీమియం ఆఫీస్ స్థలం, మూడు నివాస ప్లాట్లు, బెంగళూరులో లగ్జరీ అపార్ట్‌మెంట్, నివాస ప్లాట్, గువహటితో నాలుగు అపార్ట్‌మెంట్లు, రెండు నివాస ప్లాట్లు, ఇంఫాల్ వెస్ట్‌లో వ్యవసాయ భూమి, రెండు హోమ్‌స్టెడ్ ప్లాట్‌లు ఉన్నట్లు గుర్తించారు. ఆరు హై-ఎండ్ లగ్జరీ కార్లు, లక్షల విలువైన రెండు ఖరీదైన గడియారాలను కూడా సిబిఐ అధికారులు సీజ్ చేశారు.

## సంక్షిప్తంగా..

### ముత్తాఖీ ప్రెస్‌మీట్‌కు మహిళా జర్నలిస్టులు



**వాషింగ్టన్, అక్టోబరు 17:** ఇటీవల భారత్‌కు వచ్చిన అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉద్దేశపూర్వకంగానే మహిళలు పాల్గొనకుండా నిషేధం విధించారంటూ విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. తర్వాత ఆయనే స్వయంగా తన ప్రెస్‌మీట్‌కు రావాల్సిందిగా మహిళా జర్నలిస్టులను ఆహ్వానించారు. దీనిపై తాజాగా అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు సిడ్నీ కామ్లేజర్ డోవ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. మహిళల సమాన హక్కుల కోసం ఎదురొడ్డి నిలబడిన జర్నలిస్టులను చూస్తూ సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. కామ్లేజర్ డోవ్ భారత్‌లోని మహిళా జర్నలిస్టులను ప్రశంసిస్తూ.. భారత్‌కు చెందిన మహిళా జర్నలిస్టులు తమ సమాన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారన్నారు.

### ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఇంటికి బాంబు బెదరింపు


**చెన్నై, అక్టోబరు 17:** భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం శుక్రవారం చెన్నైలో తీవ్ర కలకలం సృష్టించింది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిన ఈమెయిల్ హెచ్చరికతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అయితే, క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం ఈ బెదిరింపు కేవలం ఉత్తిదేనని తేల్చడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చెన్నైలోని ఎస్టేట్ పోలీస్ స్టేషన్‌కు ఈ రోజు ఒక ఈమెయిల్ వచ్చింది. నగరంలోని మైలాపూర్ ప్రాంతంలో ఉన్న ఉపరాష్ట్రపతి నివాసంలో బాంబు పెట్టినట్లు ఆ మెయిల్‌లో ఉంది. ఈ హెచ్చరికను ఉన్నతాధికారులు అత్యంత తీవ్రంగా పరిగణించారు. వెంటనే సీనియర్ పోలీసు అధికారులు, బాంబ్ డిటెక్షన్ నిపుణులు, స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటాహుటిన రంగంలోకి దిగారు. అయితే, విచారణలో ఒక ఆసక్తికర విషయం బయటపడింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ఈ ఏడాది సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన బెదిరింపు వచ్చిన మైలాపూర్‌లోని ఇంటిని దాదాపు ఏడాది క్రితమే ఖాళీ చేసినట్లు పోలీసు వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం ఆయన చెన్నైలోని అత్యంత కీలకమైన పోయెస్ గార్డెన్ ప్రాంతంలో ఉంటున్నారు.

### ఏడువేల కిలోమీటర్ల వేగంతో 'ధ్వని' క్షిపణి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** రక్షణ రంగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధిస్తుంది. హైపర్ సోనిక్ క్షిపణులపై ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ (హెచ్‌జివి) 'ధ్వని ' పరీక్షలను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని డిఆర్‌డిఒ ప్రయత్నిస్తున్నది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై భారత రక్షణ రంగం దృష్టి సారిస్తోంది. 2025 డిసెంబర్ నాటికి హైపర్ సోనిక్ గ్లైడ్ వెహికల్ ధ్వని పరీక్షలను పూర్తి చేయాలని ప్రయత్నిస్తోంది. బ్రహ్మోస్ ఆపరేషన్ సింధూర్‌లో వినియోగించిన శక్తివంతమైన క్షిపణి బ్రహ్మోస్ భారతదేశం , రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఒక ఒక సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిసైల్. దీనిని భూమి, సముద్రం , గాలి నుండి ప్రయోగించవచ్చు. అంతే కాదు,ఇది అత్యంత వేగవంతమైన , శక్తివంతమైన క్షిపణి వ్యవస్థలలో ఒకటిగా పరిగణించబడుతుంది.

ధ్వనివేగానికి మూడు రెట్లు వేగాన్ని కలిగి ఉంది, దాని పరిధి 300 కిలోమీటర్ల వరకు ఉంటుంది.

### సైనిక స్థావరంపై ఉగ్రవాదుల దాడి



**గువాహతి, అక్టోబరు 17:** ఈశాన్య రాష్ట్రం అసోంలో ఉద్రిక్తత నెలకొంది. భారత సైనిక స్థావరం లక్ష్యంగా ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. 24 గంటల వ్యవధిలోనే ఇది రెండో దాడి కావడం ఆందోళన కలిగిస్తోంది. టిన్ సుకియా జిల్లాలోని కకోపథార్ పట్టణంలో ఉన్న 19 గ్రెనేడియర్స్ యూనిట్‌కు చెందిన ఆర్మీ క్యాంప్‌పై శుక్రవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగింది. గుర్తుతెలియని దుండగులు క్యాంప్‌పైకి గ్రెనేడ్లు విసిరి, కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. స్థానిక కథనాల ప్రకారం అర్ధరాత్రి 12:15 గంటల ప్రాంతంలో మొదలైన కాల్పులు దాదాపు అరగంట పాటు కొనసాగినట్లు తెలుస్తోంది. ఈ దాడి వెనుక యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం ఇండిపెండెంట్ (ఉల్ఫాఐ) హస్తం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని మన్‌మాం ్‌లో అస్సాం రైఫిల్స్ దళాలపై ఉల్ఫాఐ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినారు.

# గుజరాత్ కొత్త మంత్రివర్గం ప్రమాణం

### కొత్త కూర్పులో 26 మంది..

### క్రికెటర్ జడేజా భార్యకు కేబినెట్ బెర్త్

### ఉప ముఖ్యమంత్రిగా హర్ష్ రమేష్ భాయ్



**అహ్మదాబాద్, అక్టోబరు 17:** గుజరాత్‌లో బీజేపీ ప్రభుత్వం మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టింది. 26 మంది సభ్యులతో కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసింది. శుక్రవారం వారంతా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిర్వహించిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో కొత్త మంత్రులతో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘవి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గంలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా కు కూడా చోటు దక్కింది. ఆమె కూడా ఇవాళ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సహా పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. టీమిండియా క్రికెటర్ రవీంద్ర జడేజా తన కూతురుతో కలిసి హాజరయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో మంత్రులంతా నిన్న మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ వారి రాజీనా మాలను ఆమో దిం చారు. అనంతరం సీఎం భూపేంద్ర పటేల్ నిన్న రాత్రి గవర్నర్‌ను కలిశారు. మంత్రుల రాజీ నామాలను అధికారికంగా గ వ ర్న ర్ కు సమర్పించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. గుజరాత్ ఉప ముఖ్యమంత్రి గా బీజేపీ నేత హర్ష్ రమేష్‌భాయ్ సంఘవీ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. గుజరాత్ మంత్రివర్గం పునర్వవస్థీకరణలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా 16 మంది రాష్ట్ర మంత్రులు గురువారం రాజీనామా చేశారు. సంఘవితో పాటు బీజేపీ నేతలు స్వరూప్‌జీ ఠాకోర్, ప్రవీణ కుమార్ మాలి, రుషికేశ్ పటేల్, దర్శన్ వాఘేలా, కున్వర్‌జీ బవలియా, రివబ జడేజా, అర్జున్ మోద్వాడియా, పర్సోత్తమ్ సోలంకి, జితేంద్ర వాఘాని, ప్రఫుల్ పాన్‌షేరియా, కునుభాయ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గాంధీనగర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, ముఖ్యమంత్రి పటేల్ సమక్షంలో ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. గుజరాత్ 6వ ఉప ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన వ్యక్తి సంఘవి. కాంగ్రెస్ నేత చిమన్‌బాయ్ పటేల్ తొలి ఉప ముఖ్యమంత్రిగా 1972 నుంచి 73 వరకూ పనిచేశారు.

పటేల్‌తో పాటు కాంగ్రెస్ మరో నేత కాంతిలాల్ ఘాయ్ ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రిగా అప్పటి ముఖ్యమంత్రి ఘన్‌శ్యామ్ ఓజా మంత్రివర్గంలో పనిచేశారు. మూడో ఉప ముఖ్యమంత్రిగా బీజేపీ నేత కేశూభాయ్ పటేల్ 1990 మార్చి నుంచి అక్టోబర్ నుంచి వరకూ అప్పటి సీఎం చిమన్‌భాయ్ పటేల్ ఆధ్వర్యంలో పనిచేశారు. పటేల్ సైతం రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1995 మార్చి నుంచి అక్టోబర్ వరకూ, తిరిగి 1998 మార్చి నుంచి 2001 వరకూ పనిచేశారు.

## ప్రైవేటు కొరియర్లకు దీటుగా ఇండియాపోస్ట్ సేవలు!

**న్యూఢిల్లీ,అక్టోబరు 17:** భారత తపాలా శాఖ తన సేవలను ఆధునికీకరించే దిశగా ఒక భారీ సంస్కరణలు తెస్తోంది. ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు దీటుగా, దేశంలో ఏ మూలకైనా కేవలం 24 గంటల్లో పార్శిళ్లను చేరవేసే కొత్త విధానాన్ని తీసుకురానుంది. 2026 జనవరి నాటికి ఈ సరికొత్త స్పీడ్ డెలివరీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శుక్రవారం ప్రకటించారు. ప్రస్తుతం ఇండియా పోస్ట్ ద్వారా వేగంగా పంపినా, పార్శిల్ చేరడానికి మూడు నుంచి ఐదు రోజుల సమయం పడుతున్న సంగతి తెలిసిందే. మంత్రి సింధియా మరిన్ని వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని మెట్రో నగరాలు, రాష్ట్ర రాజధానుల్లో 48 గంటల్లో గ్యారెంటీ డెలివరీ సేవలను కూడా 2026 జనవరి నాటికి ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాకుండా, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఈకామర్స్ సంస్థలతో కలిసి పనిచేయనున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి ఈ సంస్థలకు చెందిన వస్తువులను వినియోగదారుల ఇళ్లకు చేర్చే లాస్ట్‌మైల్ డెలివరీ సేవలను కూడా ఇండియా పోస్ట్ అందిస్తుందని ఆయన వివరించారు. దాదాపు రెండు నెలల విరామం తర్వాత అమెరికాకు అన్ని రకాల అంతర్జాతీయ పోస్టల్ సేవలను అక్టోబర్ 15 నుంచి తపాలా శాఖ తిరిగి ప్రారంభించింది. దేశవ్యాప్తంగా సుమారు 1,64,999 పోస్టాఫీసులతో ప్రపంచంలోనే అతిపెద్ద నెట్‌వర్క్‌లలో ఒకటి.

18-10pg6exHMNWJQE.qxd:18-10pg6exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1





## సిజెఐపై దాడి కాదది.. రాజ్యాంగంపైనే దాడి

**జగ్గయ్యపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడిగా తాము భావించటం లేదని దేశంలోని కోట్లాది మంది దళిత వర్గం, వారి ఆత్మగౌరవం, రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం ఎమ్మార్‌పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ర్యాలీలో కృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కృష్ణమాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్‌పై జరిగిన దాడిని యావత్ అధికార, ప్రతిపక్ష పార్టీలు సైతం వ్యతిరేకించాయన్నారు. దాడిచేసిన న్యాయవాదిపై ఇంతవరకు కేసు నమోదు చేయకపోవటం, అరెస్ట్ చేయకుండటం దారుణమని విమర్శించారు. దాడిని ఖండిస్తూ త్వరలో చలో హైదరాబాద్, చలో అమరావతి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కాగా కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జాతీయ, రాష్ట్ర నాయకులు మంద వెంకటేశ్వరరావు, పేరెల్లి ఎలీషారావు, కోట దానియేలు, చింతిరాల గోపి, మాతంగి దావీదు, అన్నెపాక కాంతారావు, న్యాయవాదులు ఎం నాగేశ్వరరావు, మాతంగి భాస్కరరావు, బూడిద నరసింహారావు, బెజవాడ భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోండి

● వారానికోసారి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు ● హాస్టళ్లలో పరిశుభ్రత తప్పనిసరి ● అన్నపర్రు ఘటనలు పునరావృతం కానివ్వొద్దు
● రాబోయే టెన్త్, ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు రావాల్సిందే ● డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు - ప్రిన్సిపాళ్లతో జూమ్ కాన్ఫరెన్స్‌లో మంత్రి సవిత

**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో చదివే విద్యార్థులకు కంటికి రెప్పల్లా, సొంత బిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రోజూ కురుస్తున్న వర్షాలు, మారు తున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వారానికోసారి సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు ప్రతి రోజూ హాస్టళ్లను సందర్శించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లతో మంత్రి సవిత శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాస్టళ్లలో పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల నిర్వహణలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు వేడి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలన్నారు. వసతి గృహాల పరిసరాలను, మరుగుదొడ్లు, బాత్ రూమ్‌లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల న్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా స్థానిక సంస్థల సాయంతో ఫాగింగ్ చేయించాలని మంత్రి ఆదేశించారు.

### దురదృష్టకర ఘటనలకు తావివ్వొద్దు

ప్రస్తుతం రాష్ట్రంలో కొన్న సంక్షేమ హాస్టళ్లలో దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సవిత



దిశానిర్దేశం చేశారు. విద్యార్థులను కన్న బిడ్డల్లా, కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. వారానికోసారి హాస్టళ్లకు సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్య సిబ్బందితో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. ఎవరికైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యాధికారితో వైద్యమందించాలని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు తరలించాలని స్పష్టంచేశారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు, మారుతున్న వాతావరణ పరిస్థితులతో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. హాస్టళ్లలో విపత్కర పరిస్థితులు తలెత్తగానే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలన్నారు. అన్నపర్రు బీసీ హాస్టల్ వంటి ఘటనలు పునరావృతం కానివ్వొద్దన్నారు.

### రోజూ తనిఖీ ఫొటోలు పంపండి.

డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, కో ఆర్డినేటర్లు రోజూ తమ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను సందర్శించాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. సందర్శించిన కో ఆర్డినేట్ ఫొటోలతో తనిఖీ నివేదికలను వాట్సాప్ గ్రూప్‌లో పొందుపర్చాలన్నారు. హాస్టళ్ల నిర్వహణలో వార్డెన్లు, డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, కో ఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యసాధనలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### వంద శాతం ఫలితాలే లక్ష్యం..

రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు రావాలని, ఇందుకోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులతో ప్రేమ పూర్వకంగా మెలుగుతూ, విద్యపై ఆసక్తి కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేలా చూడాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలత, వివిధ జిల్లాలకు డీబీసీడబ్ల్యూవోలు, ఏబీసీడబ్ల్యూవోలు, హాస్టల్ వార్డెన్లు కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.




## డిఎస్పీపై దౌర్జన్యం చేస్తే కేసు నమోదు చేయరా!

### రాష్ట్ర దళిత సంక్షేమ సంఘ అధ్యక్షుడు చంద్రశేఖర్ ధ్వజం

**చిత్తూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త:** పోలీసుశాఖలో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జనార్ధనరావుపై దౌర్జన్యం చేసినా జిల్లా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం దారుణమని రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ ధ్వజమెత్తారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులానికి చెందిన డిఎస్పీ కావడంతోనే ఆయనపై దౌర్జన్యం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం లేదని ఆరోపించారు. ఈ ఘటనపై డిఎస్పీ జనార్ధనరావు నగరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా అక్కడి పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేన్నారు. ఈ వ్యవహారంపై ఎస్పీ స్పదించి దళిత డిఎస్పీ జనార్ధనరావుకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను పూర్తి చేయాలి

### జిల్లా కల్లెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్




**తిరుపతి కలెక్టరేట్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ దివాకర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కల్లెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారం స్థానిక కల్లెక్టరేట్‌లలోని మినీ కాన్ఫెరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులు, ప్లానింగ్ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. శెట్టిపల్లి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకడంతో, త్వరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతున్నదని, అందులో భాగంగా శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీటి పైపులు, విద్యుత్, పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబంధిత అధికారుల సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని తుడా, రెవెన్యు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి రెవెన్యు అధికారి రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, ఎస్ఇ కృష్ణారెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్, ఎఇసిఒఎం సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం



సిఎం, డిసిఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కంచర్ల శ్రీకాంత్, తదితరులు

**కుప్పం, అక్టోబరు 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఉద్యోగులకు సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటుచేసిన 'థ్యాంకూ సిఎం సార్' కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు, డి.సిఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఇడబ్ల్యుసి ఛైర్మన్ రాజశేఖర్ తదితరులు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం దీపావళి కానుకగా పంచాయతీల వర్గీకరణ, పదోన్నతులు కల్పించాలని నిర్ణయించడం సంతోషకరమైన అంశం అన్నారు. కార్యక్రమంలో కడ సభ్యులు రామచంద్ర, సుగుణమ్మ, పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, కాణిపాకం ఆలయ సభ్యులు నరేష్, వసంతమ్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్తజనం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం దృశ్యం

**శ్రీకాళహస్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శుక్రవారం మహిళా భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో శుక్ర వారం అమ్మవారికి బంగారు చీర అలం కారం, శివయ్యకు విశేష సంఖ్యలో అభిషే కాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చతోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతు దోష నివారణ పూజలు, స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా దక్షిణామూర్తి హోమాలు నిర్వహించారు.

### మృత్యుంజయునికి షోడషాభిషేకాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. స్వామి అమ్మవార్లకు పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప, దీపనైవేద్యాలను మహామంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## వరలక్ష్మీ వ్రతానికి అపోలో పట్టువస్త్రాలు



స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను అందిస్తున్న అపోలో చైర్మన్ ప్రతాన్ సి రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి ప్రతి ఏడాది అపోలో ప్రతినిధులు స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో దీపావళి సందర్భంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 21న ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు అపోల ఛైర్మన్ ప్రతాప్‌సి రెడ్డి శుక్రవారం స్వామి అమ్మవార్లకు సుమారు రూ.40 వేల విలువ చేసే పట్టువస్త్రాలను అందించారు. ఇక్కడ ధర్మకర్తల మండలి సభ్యులు డాక్టర్ ప్రమీలమ్మ ఉన్నపుడు ఆలయానికి అపోలో సంస్థల నుంచి విరాళాలు అందిస్తున్నారు. అప్పటి వరకు ఉత్సవాలకు సంబంధించి వెండి నంది వాహనాన్ని అందించారు. శుక్రవారం పట్టువస్త్రాలను సంప్రదాయ బద్దంగా ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమాల్లో ప్రతాప్ సి రెడ్డితో పాటు మాజీ ధర్మకర్తల మండలి సభ్యురాలు డాక్టర్ ప్రమీలమ్మ, సధాకర్‌రెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, ఆలయ ఎఇఓ మోహన్ పాల్గొన్నారు.

## తిరుమలలో కాకినాడ జిల్లా వాసి అదృశ్యం

**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఓ కుటుంబం నుండి వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఉదంతం శుక్రవారం అతని కుటుంబసభ్యులు తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదుతో వెలుగు చూసింది. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నీలపల్లికి చెందిన పల్లా శ్రీనివాస్(32) కుటుంబంతో కలసి ఆగస్టు 1న తిరుమలకు వచ్చాడు. 2వ తేదీ ఇద్దరు పిల్లలు, భార్యతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. పిఎసి 1 అన్నప్రసాదం భవనం వద్ద భార్యపిల్లలను కూర్చోబెట్టి తిరిగి రాలేదు. ఆ తరువాత కుటుంబసభ్యులు తిరుమలలో, తిరుపతిలో వెదికినా ఫలితంలేదు. చివరకు స్వగ్రామం చేరుకుని ఆరా తీశారు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో శుక్రవారం తిరుమలకు వచ్చి 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈచూకీ తెలిస్తే తిరుమల 2టౌన్ సిఐ 94407 96772, 0877- 2289031, పల్లా కుటుంబ సభ్యులు ఈశ్వర్‌రావు 95500 02106 నంబర్లకు తెలియజేయాలని కోరారు.

### హైదరాబాద్- బెళగావి మధ్య

# ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 17 ప్రభాతవార్త:** ప్రయాణీకుల చాలాకాలంగా ఎదురుచూస్తున్న హైదరాబాద్- బెళగావి- హైదరాబాద్ రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వేశాఖ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హైదరాబాద్- కొల్హాపూర్- హైదరాబాద్ మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌ను కొద్దిరోజుల పాటు కొల్హాపూర్/ బెళగావి- మణుగూరు మధ్య నడిపి కరోనా సమయంలో రద్దు చేశారు. నాటి నుంచి ఈరైలు సర్వీసులను పునరుద్ధరించాలని ప్రయాణీకులు కోరుతున్నారు. దీంతో దక్షి ణ మధ్య రైల్వే ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రయాణీకుల సౌకర్యార్థం హైదరాబాద్- బెళగావి- హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. హైదరాబాద్ నుంచి బెళగావి వెళ్ళే నెంబర్ 07043 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 23 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి గురువారాల్లో సాయంత్రం 04:30 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు బెళగావి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెళగావి నుంచి హైదరాబాద్ వెళ్ళే నెంబర్ 07044 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 24 నుంచి నవంబర్ 28 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 01:00 గంటలకు బెళగావి నుంచి బయలుదేరి శనివారం ఉదయం 07:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, సూలేహాళ్ళి, యాద్గీర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, (గుంతకల్లు బైపాస్ మీదుగా) బళ్ళారి, తోరణగళ్ళు, హోస్పేట, కొప్పళ్, భాణాపూర్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, ఆల్నవార్ స్టేషన్లలో నిలుస్తాయి.

# లడ్డూ 'ధర' పెంపు వార్తలు నమ్మొద్దు

### టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు విజ్ఞప్తి



**తిరుమల, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ "ధర" పెంపు పై కొన్ని మీడియా చానెళ్ళు తప్పుడు వార్తలు ప్రసారం చేయ డంపై తిరుమల తిరుపతి దేవస్థానం తీవ్రంగా స్పందించింది. లడ్డూ ధరల పెంచే యోచనపై వస్తున్న తప్పుడు వార్తలు నమ్మొద్దని, బాధ్యతారాహిత్యమైన మీడియా చానెళ్ళు ఏమాత్రం జాగ్రత్త లేకుండా దుష్ప్రచారాలు చేయడం మంచిదికాదని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సామాజిక మాధ్యమం వేదికగా ఖండించారు. లడ్డూ ప్రసాదం ధరను పెంచే ఆలోచన, ప్రణాళిక టిటిడికి లేదని పునరుద్ఘాటించారు. కాగా ఇదివరకు టిటిడిలో కొనసాగిన తెలుగుదేశం ప్రభుత్వంలోని టిటిడి పాలకమండళ్ళు ధరలు పెంచిన సందర్భాలు లేదు. లడ్డూ ధరలను, కొన్ని ప్రత్యేక సేవల టిక్కెట్లు ధరలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని టిటిడి బోర్డులు పెంచడం విశేషం. ఇప్పటికే తిరుమల లడ్డూ ధర రూ50లకు గతంలోని టిటిడి బోర్డు పెద్దలు పెంపుచేసి సామాన్యభక్తులకు భారంగా మార్చారు. భక్తుల మనోభావాలతో ముడిపడిన విషయాలపై మీడియా ఛానెళ్ళు బాధ్యతను తెలుసుకుని ఒకటికి రెండుసార్లు పరిశీలించాలన్నారు. సామాన్య భక్తుల కోసం పలు రకాలుగా విధానాలు అమలుచేసి సులభ దర్శనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

### డీజే తెచ్చిన ప్రమాదం



# భవానిపురంలో కూలిన పోర్టికో

● ఆరుగురికి తీవ్ర గాయాలు... ఇద్దరు పరిస్థితి విషమం

**నరసన్నపేట (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పట్టణంలోని భవానిపురం వీధిలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న నందన్న నవరాత్రి ఉత్సవాలు ముగింపు రోజు ఊరేగింపు సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలలో గురువారం అర్ధరాత్రి పెను ప్రమాదం సంభవించింది. ఆరుగురు తీవ్ర గాయాలు పాలయ్యారు. ఊరేగింపు వైభవంగా నిర్వహించేందుకు వీధివాసులు డిజె ఏర్పాటు చేశారు. డిజె శబ్దాలతో ఉత్సాహంగా సాగుతున్న ఊరేగింపు యాత్ర వీధి చివరికి చేరుకునేసరికి డిజె శబ్దాలకు ఓ రెండంతస్తుల భవనం పోర్టుకో అకస్మాత్తుగా కూలిపోయింది. పోర్టుకో శిథిలాలు మీద పడి బండి సంతోష్, బండి పూర్ణ, బాలకృష్ణ, పస్నీర్ చిరంజీవి, రాధా, అమృత, సోనియా నలిగిపోయారు. వీరిలో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉండడంతో సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడ నుండి శ్రీకాకుళం, అతి తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని విశాఖపట్నం తరలించారు. సంఘటనా స్థలానికి హుటాహుటిన నరసన్నపేట సిఐ శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్ చేరుకుని సహాజ చర్యలు చేపట్టారు. సంఘటనపై నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నరసన్నపేట నియోజకవర్గ యువనాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య వెంటనే స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. సంఘటనా టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు, క్లూస్ టీం సిబ్బంది పరిశీలించారు. జరిగిన సంఘటన వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంచారామాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజ్

### టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య



**విజయవాడ, అక్టోబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కార్తీక మాసం సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పంచారామాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డివిజ నల్ మేనేజర్ కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తి, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందిన కార్తీక మాసం శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రత్యేక పంచారామాల టూర్ ప్యాకేజీని ప్రకటించటం జరిగిందన్నారు. పంచారామాలు (ఐదు పురాతన శివాలయాలు) గొప్ప మత, సాంస్కృతిక వారసత్వాన్ని సూచిస్తాయని, కార్తీక మాసంలో ఈ దేవాలయాలను సందర్శించడం అపారమైన దైవిక ఆశీర్వాదాలను ఇస్తుందని భక్తులు నమ్ముతారన్నారన్నారు. భక్తులకు సురక్షిత, సౌకర్యవంతమైన మరియు ఆధ్యాత్మిక, సంతృప్తికర తీర్థయాత్రను అందించడానికి పర్యాటక శాఖ ప్రత్యేక టూర్ ప్యాకేజీలో శ్రీ అమర లింగేశ్వర స్వామి అమరావతి, సోమేశ్వర స్వామి భీమవరం, క్షీరా రామలింగేశ్వర స్వామి పాల కొల్లు, భీమేశ్వర స్వామి ద్రాక్షారామం, కుమార రామ స్వామి, సామర్లకోట పంచా రామ క్షేత్రాలు ఉన్నాయ న్నారు. కార్తీకమాసంలో ప్రతి సోమవారం విజయ వాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న టూరిజం కేంద్ర రిజర్వేషన్ కార్యాలయం నుండి ఈ నెల అక్టోబర్ 27, నవంబర్ 3, నవంబర్ 10, నవంబర్ 17 సోమవారం తేదీల్లో బస్సులు బయలుదేరతాయన్నారు. పెద్దలకు: రూ.2130/, పిల్లలు: రూ.1760 ధర ఉంటుందన్నారు. వీటితోపాటు ప్రతి శనివారం విజయవాడ నుండి వాడపల్లి వరకు ప్యాకేజీ టూర్‌ను పర్యాటక శాఖ నిర్వహిస్తోందన్నారు. బుకింగ్‌ల కోసం, ఇతర వివరాలకు 98480 07025, 84990 54422, 1800 42545454 పర్యాటక శాఖ డివిజనల్ మేనేజర్ కృష్ణ చైతన్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

18 - 10 pg 9 cheli.qxd OK:18 - 10 pg 9 cheli.qxd 1/1/02 6:31 AM Page 1



# భక్తి శ్రద్ధలతో ధన త్రయోదశి

దీపావళి వస్తోంది అంటేనే ఒక వారం నుండి హడావిడి మొదలవు తుంది. ఇది వరకు దీపావళి ఐదు రోజులు ,తర్వాత కాలంలో మూడు రోజులు జరుపుకునేవారు. ఈ పట్టణవాస జీవితాలతో ఒక్క రోజుకే పరిమితమైన దీపావళితిరిగి ధన త్రయోదసి పేరుతో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడం కొరకు బంగారం,వెండి వంటివి కొంటె మంచిది అని ప్రచారం ప్రారంభించడంతో మళ్ళీ మూడు రోజుల శోభ మొదలైంది.



త్రయోదశి నాడు భక్తి శ్రద్ధలతో లక్ష్మీ దేవిని పూజిస్తే చాలు, వస్తువు కొంటె మంచిది అంటూ అప్పులు చేసి కొనాల్సిన అవసరం లేదు. ధన త్రయోదశి జరుపుకోవడానికి ఒక కథ ఉంది.

పురాణాల ప్రకారం దీపావళికి ముందు వచ్చే త్రయోదశిని ధన త్రయోదశి ,లేదా చోటి దీపావళి అని అంటారు . ధన త్రయోదశి అంటే సంపద అని అర్థం. హిందూ పురాణాల్లో చాంద్రమానాన్ని అనుసరించి ఆశ్వయుజ మాసంలో శుక్లపక్ష త్రయోదశిని ధన త్రయోదశి అని పేరు. ఈ రోజు సాయంత్రం దీపాలు వెలిగించి లక్ష్మీ దేవికి స్వాగతం పలుకుతారు. భక్తి గీతాలు పాడుతూ, నైవేద్యం సమర్పించి, మంగళ హారతి ఇస్తారు .ఇలా చేయడం వల్ల ఆ ఇంట్లో లక్ష్మీ దేవి కొలువై ఉండి సిరి సంపదలతో తుల తూగుతారని నమ్మకం. దేవతలు, దానవులు అమృతం కోసం క్షీరసాగరము చిలుకుతున్న సమయంలో ఆ పాల సముద్రము నుంచి శ్రీ మహాలక్ష్మీ జన్మించింది. అంతే కాదు సంపదలను ప్రసాదించే కల్ప వృక్షము, కామ ధేనువు, దేవ వైద్యుడు ధన్వంతరి కూడా శ్రీ మహా లక్ష్మితో పాటె జన్మించారు. ఆ రోజే ఆస్వేయుజ కృష్ణ త్రయోదశి, ఎంత చదువు చదివినా ఎన్ని తెలివి తేటలు ఉన్నా, శ్రీమహాలక్ష్మీ అనుగ్రహం లేకపోతే జీవితం శూన్యం. శ్రీ మహాలక్ష్మీ ధనానికి ప్రతి రూపం, అందుకే ఆమె జన్మదినమైన ఆస్వేయుజ కృష్ణ త్రయోదశిని ధన త్రయోదశి అంటారు. ఈ రోజున సంపద దేవత అయిన లక్ష్మీ దేవితో పాటు కుబేరుడిని కూడా పూజిస్తారు. ధన త్రయోదశి రోజు పవిత్ర మైన రోజుగా భావిస్తారు. అయితే లక్ష్మీ పూజ అమావాస్య రోజున , మరియు ధన త్రయోదశి రోజు, ఈ రెండు రోజుల్లోనూ మరి ముఖ్యమైనదిగా భావిస్తారు. ఈరోజు నరకాసురుని చెర నుండి మహాలక్ష్మిని విడుదల చేసి ఆమెను సిరి సంపదల దేవతగా మహావిష్ణువు ఐశ్వర్యానికి పట్టాభిషేకం చేసింది ఈ రోజే అని చెబుతారు. అలాగే వామనుడు త్రివిక్రమ అవతారాన్ని ధరించి బలిచక్రవర్తిని మూడడుగుల నేలను దానంగా స్వీకరించాడు. భూలోక మొత్తాన్ని ఒక పాదంతో ధన త్రయోదశినాడు ఆక్రమించాడు అంటారు. ధన త్రయోదశి నాడు ప్రదోష కాలంలో అంటే సూర్యాస్తమయం నుంచి దాదాపు రెండున్నర గంటల సేపు లక్ష్మీ దేవి పూజ చేస్తారు. ప్రదోషకాలంలో లక్ష్మి పూజచేస్తే అమ్మ మన ఇంటికి వచ్చి స్థిరంగా ఉంటుందని పెద్దల నమ్మకం. పురాణ గాథలు అనేకం ఉన్నప్పటికీ,సిరులను చేకూర్చే లక్ష్మీ దేవిని ధన త్రయోదశి నాడు పూజించడం ఆనవాయితీగా మారింది. కనుక 18వ తారీకు, శనివారం వచ్చే ధనత్రయోదశి నాడు అమ్మవారిని శ్రద్ధ భక్తులతో పూజించి అందరికి ఆయురారోగ్యాలని ప్రసాదించమని అదే అన్నింటికంటే పెద్ద సిరి, సంపద అని అమ్మవారిని వేడుకుంటూ..

- పాలపర్తి సంధ్యారాణి

# శాంతి భద్రతలకు వీళ్లే కాపలా!

**ఒకరేమో ఐఎఫ్ఎస్ సాధించిన ప్రయత్నం ఆపలేదు! మరొకరేమో జీఎస్టీ కమిషనర్గా ఎంపికైనా సరిపెట్టు కోలేదు! ఇంకొకరు ఐఐటీలో ఉంటూ సి రిపెట్టారు. ఫలితం... ముగ్గురూ శాంతిభద్రతలను పరిరక్షించే ఐపీఎస్కు హైదరాబాద్లోని జాతీయ పోలీస్ అకాడమీలో ఐపీఎస్ ప్రాథమిక శిక్షణ పాసింగ్ అవుట్ పరేడ్కు సిద్ధమైంది. వారి గూర్చి తెలుసుకుందాం.**





**అయిదో ప్రయత్నంలో.. ఎస్. అశ్విని**

మాది తమిళనాడులోని కన్యాకుమారి. నాన్న ఆర్టీసీ కండక్టర్గా పనిచేసేవారు. మేం ఇద్దరం అమ్మాయిలమే అయినా చదువు విషయంలో ప్రోత్స హించారు. చిన్నప్పటి నుంచే సివిల్స్ లక్ష్యంగా పెట్టుకున్నా. సమాజ సేవకు ఇది ఉత్తమ మార్గమనేదే నా ఆలోచన. చెన్నైలో యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ లో బీఈ చేశాను. సివిల్స్ కు సన్నద్ధమవుతూనే, గ్రూప్స్ కోసం ప్రయత్నించాను. మొదట స్టేట్ జీఎస్టీ డిపార్ట్మెంట్లో లా కమిషనర్గా ఉద్యోగం దక్కింది. అందులో పనిచేస్తూనే సివిల్స్ సన్నద్ధత కొనసాగుతుంది. ఒక ప్రయత్నంలో యూపీఎస్సీలో 449వ ర్యాంకు సాధించా. సొంత రాష్ట్రం తమిళనాడు కేడర్ పనిచేయబోతున్నా. అమ్మాయిలు పోలీస్లో రాణించలేరనే వాదనకు నేను పూర్తి వ్యతిరేకం. మా బ్యాచ్లో 62 మంది అమ్మాయిలు ఐపీఎస్లుగా ఎంపికయ్యారు. మేమంతా శిక్షణలో ఎంతో ఉత్సాహంగా ఉండేవాళ్లం. ఇప్పుడున్న పరిస్థితుల్లో సామర్థ్యాల ఆధారంగా ఎవరైనా రాణించగలుగుతారనేది నా నమ్మకం.

**ఐఎస్తో ఆగకుండా... కీర్తియాదవ్**

నాన్న ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. మాది హరియాణా, ప్రాథమిక విద్యాభ్యాసం హరియాణాతోపాటు గుజరాత్లో సాగింది. డీగ్రీ కోల్కతాలోని సెయింట్ జేవియర్స్ లో పూర్తిచేశాను. తర్వాత సివిల్స్ సన్నద్ధతపై దృష్టి సారించా. పత్రికా పఠనం నాకెన్నో మెలకువలు నేర్పింది. తొలి ప్రయత్నంలో ప్రిలిమ్స్ లోనే ఆగిపోయా. రెండో ప్రయత్నంలో ఇంటర్వ్యూ వరకూ వెళ్లా. మూడో ప్రయత్నంలో ఆందోళనకు అయినా, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) పరీక్ష కూడా రాసి అసిస్టెంట్ కమాండెంట్గా ఎంపిక కావడంతో కొంత స్థిమితపడ్డాడు. అంతటితో సరిపెట్టుకో లేదు. మళ్లీ ప్రయత్నించి... ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్కు ఎంపికయ్యా. అక్కడ శిక్షణ పొందుతూనే మళ్లీ సివిల్ రాశా. నాలుగో ప్రయత్నంలో 510వ ర్యాంకు సాధించి అగ్ముట్ (అరుణాచల ప్రదేశ్, గోవా, మిజోరాం కేంద్రపాలిత ప్రాంతాలు) కేడర్కు ఎంపికయ్యా. అకాడమీలో ప్రాథమిక శిక్షణ అనంతరం స్వార్డ్ ఆఫ్ ఆన్నర్ ఫర్ ది బెస్ట్ ఔట్డోర్ ప్రొబేషనర్, డైరెక్టర్ ఎస్వీపి ఎన్పీఏ ట్రోఫీ ఫర్ బెస్ట్ లేడీ ప్రొబేషనర్ ఇన్ ఔట్డోర్ ట్రైనింగ్ గా ఎంపిక కావడం ఆనందాన్నిచ్చింది. ఈసారి ఎక్కువ మంది మహిళలు ఐపీఎస్కు ఎంపికయ్యారు. ఈ సంఖ్య మరింత పెరగాలని ఆశిస్తున్నా.



**అమ్మ ప్రోత్సాహమే స్ఫూర్తి .. జయశర్మ**

మాది హరియాణా, హిస్సార్లో విద్యాభ్యాసం పూర్తిచేశా. ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ మ్యాథ్స్, ఐఐటీఢిల్లీ నుంచి ఎమ్మెస్సీ పూర్తి చేశాక సివిల్స్పై దృష్టి సారించా. నా వ్యక్తిత్వాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడంలో ఈ విద్యాసంస్థల పాత్ర మరువలేనిది. చిన్నప్పటినుంచే సివిల్స్ సాధించాలంటే తపన ఉండేది. ఈ ప్రయాణంలో తల్లిదండ్రుల సహకారమెంతో. నాన్న ప్రమోద్కుమార్ శర్మ ఫుడ్ సప్లై కంట్రోలర్, అమ్మ గృహిణి ముఖ్యంగా ఆశావహదృక్పథంతో ఉండే అమ్మ ప్రోత్సాహమే నాకు స్ఫూర్తి. నమ్మకం సన్నగిల్లిన ప్రతిసారీ అండగా నిలిచింది. నాలుగో ప్రయత్నంలో 248వ ర్యాంకు సాధించి, ఐపీఎస్కు ఎంపికయ్యా. పోలీస్ అకాడమీలో శిక్షణతో నేనెంతో నేర్చుకున్నా. మానసికంగా దృఢంగా ఉండాలంటే శారీరక సామర్థ్యం అవసరమే. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకోవడం నేర్చుకున్నా. ఈ విషయంలో అకాడమీలో శారీరక శిక్షణ నాకు ఎంతగానో ఉపకరించింది. పోలీస్ కార్యకలాపాల్లో క్షేత్రస్థాయిలో ఎలా మెలగాలో సమగ్రమైన అవగాహన ఏర్పడింది. మహిళా భద్రతకు ప్రాధాన్యత ఇస్తా. □

# అందమైన కోట్ క్రాప్ టాప్!

ఫ్యాషన్ ఫ్యాషన్



ఈ తరం అమ్మాయిలు.. ఫ్యాషన్కి ఐకాన్లు, పండగైనా, పెళ్లైనా, పెళ్లైనా స్టైల్ స్టేట్మెంట్ కనిపించాలని కోరుకుంటున్నారు. వారికి మెప్పించేందుకు డిజైనర్లూ ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. అలా ఈ దీపావళి పండక్కి వారిని మెప్పిస్తోన్న ట్రెండ్ ఏంటో తెలుసా? క్రాప్టాప్.. దానికి జతగా లాంగ్ కోట్. అవునండీ! లంగా ఓణీకి ప్రత్యామ్నాయంగా.. ఇటు సంప్రదాయాన్నీ, అటు ఆధునిక శైలినీ కలగలిపిన చేసిన డ్రెస్ ఇది. డైమండ్ సిల్క్, రాసిల్క్, జార్జెట్, టిష్యూ.. వంటి జాలువారే వస్త్రాలతో శుభకార్యాల్లో తళుక్కుమనేలా తీర్చిదిద్దన ఈ యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. చీర, హాఫ్శారీ కట్టుకోవడానికి ఇబ్బంది పడేవారికి ఇవీ మరీ నచ్చేస్తున్నాయి. అందుకే, సందర్భానికో రకం అన్నట్లుగా.. కట్వర్క్, జర్దోసీ, ప్రింట్లూ, పెయింట్లు.. వంటి హంగులెన్నో చేరి అదరహో అనిపిస్తున్నాయి. మన అభిరుచిని బట్టి ప్రత్యేకంగా కుట్టించుకోవచ్చు. లేదంటే రెడీమేడ్గానూ కొనుక్కోవచ్చు. కట్టుకంటే క్లాసీ లుక్తో మెరిసిపోవడం ఖాయం.









# బరువు ఎన్నిసార్లు చూసుకోవాలి?



బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉండేవాళ్లు..మంచి ఫలితం రావాలంటే, ఎంత తరచు గా బరువుని గమనించు కోవాలనే అంశంపైన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా ఉమ్మడిగా ఓ అధ్యయనం చేశాయి. అధిక బరువు లేదా ఊబకాయం సమస్యతో బాధ పడుతున్న 74 మందిపైన ఈ అంశాన్ని పరిశీలించారు. ఒక వెయిట్లాస్ ప్లాన్ను మూడు నెలలపాటు పాటించిన సమయంలో, ఆపైన తొమ్మిది నెలలపాటు ఆ బరువుని కొనసాగించే ప్రయత్నంలో ఉన్నప్పుడు వీరిని పర్యవేక్షించారు. ఆహార నియమాల్ని పాటిస్తూ, వ్యాయామాల్ని చేస్తూ.. వారంలో మూడు రోజులైనా కచ్చితంగా బరువు చూసుకునేవాళ్లు పెరగకుండా ఉన్నారట. వారంలో అయిదే రోజులు చూసుకున్నవాళ్లు కాస్త బరువు తగ్గారట. వారంలో ఒకట్రెండు రోజులే చూసుకున్నవాళ్లు మాత్రం తిరిగి బరువు పెరిగారట. □

# కరివేపాకు ప్రయోజనం -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**కంటి సమస్యలు :** కరివేపాకులోని అధిక విటమిన్ 'ఎ' కెరోటినాయిడ్స్ వల్ల కంటి కింది నల్లని వలయాలు, కంటిచూపుకి దృష్టి లోపాలు రాకుండా, కంటినరాల బలహీనతను తగ్గించే అంధత్వం చేస్తుంది. ఇది కార్నియా రాకుండా రెటీనా ఆరోగ్యానికి చాలా మంచిది. కరివేపకుని రెగ్యులర్గా వాడేవాళ్లకి కంటి అద్దాలు వాడనవసరం లేదంటే అతిశయోక్తి లేదు. ఇది కంటి ఆరోగ్యానికి, కాంతికి చాలా ముఖ్యమైన ఆకు ఇది కంప్యూటర్, సెల్ ఎక్కువగా చూడడం వల్ల వచ్చే రేచీకటి, కంటి ఒత్తిడి (ఐ స్ట్రెయిన్)ని తగ్గిస్తుంది. కేటరాక్ట్ని దంచేరనీయదు.

**కిడ్నీ ఆరోగ్యానికి :** కరివేపాకులోని ఆంటీఆక్సిడెంట్స్ యూరిన్, బ్లాడర్ సమస్యల్ని నివారిస్తుంది. కిడ్నీ ప్రక్షాళనకు, మూత్రపిండ సమస్యల కిడ్నీస్టోన్స్ నివారణకు కరివేపాకు చాలా మంచిది. **శ్వాసకోశ వ్యాధులకి:** జలుబు, దగ్గు, ఉబ్బసం, న్యూమోనియా, ఫ్లూ వైరల్ జ్వరాల్ని తగ్గిస్తుంది.

**దయాబెటిస్:** ఇది పాంక్రియాజ్ని స్టిములేట్చేసి బీటా కణాల్ని ప్రేరేపించి ఇన్సులిన్ను ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. కరివేపాకులోని ఫైబర్ వల్ల కార్బోహైడ్రేట్స్ గ్లూకోజ్గా విచ్ఛిన్నం కావడాన్ని తగ్గించడం వల్ల హైపోగ్లెసీమియా ఏర్పడుతుంది.

**ఎముకలు :** కరివేపాకులోని అధిక కాల్షియం వల్ల, ఆల్కరాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వల్ల ఆంటి ఇన్ఫ్లమేటరీ గుణాలవల్ల కీళ్ళ నొప్పులు ఆస్టియోఫోరోసిస్ వ్యాధిని, ఎముకల బలహీనతని తగ్గిస్తుంది. ఎముకల్ని ధృఢంగా ఉంచుతుంది. పంటి చిగుళ్ళ వ్యాధులు, దంతసమస్యలు, పిప్ప పండ్లని నివారిస్తుంది. **ఇన్ఫెక్షన్స్:** ఇది సాల్మోనెల్లా టైఫీ, ఈ కోలై కాండిడా వంటి ఇన్ఫెక్షన్ని తగ్గిస్తాయి. కరివేపాకులో ఆంటిబాక్టీరియల్, ఆంటిఫంగల్ గుణాల వల్ల సీజనల్ ఇన్ఫెక్షన్సని తగ్గిస్తుంది. **రక్తహీనత:** కరివేపాకులోని ఐరన్, ఫోలిక్ ఆసిడ్ వల్ల రక్తహీనత దరిచేరనీయదు. రక్త ప్రసరణని మెరుగుపరుస్తుంది. ఇది రక్త శుద్ధికి మంచిది, నీరసం అలసటని తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** కరివేపాకులోని తక్కువ సోడియం, ఎక్కువ పొటాసియం వల్ల గుండెకి మంచిది. హై బిపిని తగ్గిస్తుంది. అథిరోస్లీరోసిస్, గుండె జబ్బులు, స్ట్రోక్, గుండెపోటు వ్యాధుల్ని రానీయకుండా గుండె ఆరోగ్యానికి మంచిది. అంతేగాకుండా చెడు కొలెస్ట్రాల్ (ఎల్డిఎల్)ని తగ్గించి మంచి కొలెస్ట్రాల్ని పెంచే మంచి మూలిక అని చెప్పవచ్చు. అంతేగాకుండా శరీరంలో ఫ్రీరాడికల్స్ ని తగ్గించి, శరీరంలోని అధిక క్రొవ్వుని తగ్గించడం వల్ల స్థూలకాయం తగ్గుతుంది. **మానసిక ప్రశాంతతని ..** కల్గించడంలో కరివేపాకు దివ్య ఔషధం లాంటిదని చెప్పవచ్చు. మెదడుకి కాల్షియం, రక్తసరఫరా జరిగి హాయిగా ఉంటుంది. డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడి, నిరాశ, క్రుంగుపాటు, స్ట్రెస్కి మంచిది. ఆల్జీమర్స్ డిసీజ్, డిమెన్షియా, మతిమరుపు రాకుండా చేసి జ్ఞాపకశక్తిని పెంచుతుంది. అంతేగాకుండా నరాల బలహీనత వున్న పిల్లలు, స్త్రీలు, వృద్ధులకి నరాల్ని గట్టి పరుస్తుంది.

**లివర్:** ఇది లివర్కి బలాన్నిచ్చే శక్తి ప్రదాయిని అని చెప్పవచ్చు. కరివేపాకులోని విటమిన్ ఎ,సి, ఆంటి ఆక్సిడేటివ్స్ వల్ల లివర్ ఆరోగ్యానికి మంచిది. విషవాయువుల దోషాల్ని, క్రిమికీటకాల ఎఫెక్ట్ని తగ్గిస్తుంది. అంతేగాకుండా విష పదార్థాల్ని, వాటి ఎఫెక్ట్స్ ని నివారించడానికి సూక్ష్మక్రిమి నివారణిగా, పాముకాటుకి విరుగుడుగా, సిగరెట్స్, మందులు ఎక్కుగా వాడేవారిలో కీటాక్సి ఫైడ్గా, కీమోథిరపీ, రేడియోథిరపీ ప్రభావాల్ని తగ్గించి, క్రోమ్జోమ్ నష్టాల్ని తగ్గించి, వంశపారంపర్య వ్యాధుల్ని రాకుండా ఎముక మజ్జని రక్షిస్తుంది.

**కేన్సర్ నివారణి:** బ్లడ్ కేన్సర్, ప్రొస్టేట్, కోలోరెక్టల్కేన్సర్ నివారణకు పనిచేస్తుంది. ప్రేగులకి, కడుపుకి, లివర్కి బలాన్ని చేకూరుస్తుంది. రొమ్ము కేన్సర్, పెద్దప్రేగు కేన్సర్, గర్భాశయ కేన్సర్స్ నుండి కూడా కరివేపాకులోని ఆంటి కార్సినోజెనిక్ గుణాలతో శరీరాన్ని రక్షిస్తుంది. అలాగే కణాల ఆక్సీకరణ వల్ల వచ్చే వ్యాధుల్ని తగ్గిస్తుంది. □

# పండగవేళ ప్రత్యేకంగా..

పండగనగానే కొంచెం ప్రత్యేకంగా కనిపించడం సహజం. రోజూ కంటే మరింత అందంగా మెరిసి పోవాలనుకుంటాం. అందులోనూ దసరా అంటే పూజ, ఫ్రెండ్స్, బంధువులతో ఒక్కటే హడావిడి. మరి, ఈ పండగ వేళ ప్రత్యేకంగా కనిపించడానికి నిపుణులు సూచించే కొన్ని చిట్కాలు.. మీ కోసం!

ముచ్చటైన మోము కోసం.. అందం విషయంలో తొలి ప్రాధాన్యత ముఖానిదే! ఈ కోరికనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి!

- చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి, మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. సహజసిద్ధంగా కనిపించే అవకాశం నిపుణులు.
- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా కనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్ వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకేసారి రెండు పనులు పూర్తవుతాయి.
- సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకూడదంటున్నారు నిపుణులు.
- పెదాలను చక్కెరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.
- హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి.
- మెనిక్యూర్చ పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతకి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి. □



# పూజ వస్తువులు తళతళ



పండగల సమయం... ఇంట్లోని వెండి వస్తువులన్నీ పూజగదిలోనే కనిపిస్తుంటాయి. వీటిని శుభ్రం చేసుకోక పోయినా, సరిగా భద్రపరచక పోయినా నల్లగా మారిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి. వెండి సామగ్రిని శుభ్రం చేయడానికి కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లు వాడొద్దు. బదులుగా కుంకుడుకాయ రసంలో కాస్త చింతపండు కలిపి తోమితే కొత్తవాటిల తళతళలాడతాయి. వేడి నీళ్లలో 3 టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా, కాస్త వినెగర్ కలిపి అందులో వెండి పూజ వస్తువులు వేసి పది నిమిషాలు ఉంచండి. ఆపై సాఫ్ట్ బ్రష్తో రుద్ది కడిగితే సరి. ఒక గిన్నెలో అల్యూమి నియం ఫాయిల్ వేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి నీళ్లు మరగనివ్వాలి. ఆపై వెండి వస్తువుల్ని అందులో ముంచి తీయాలి. మరోసారి కొబ్బరి పీచుతో మృదువుగా రుద్దితే మెరుస్తాయి. శుభ్రం చేసిన వెండి వస్తువులను గాలికి వదిలేయొద్దు. వాటిని తడి లేకుండా తుడిచి మస్లిన్ లేదా కాటన్ వస్త్రంలో చుట్టి భద్రపరిస్తే సరి. ఎప్పుడు కావాలంటే అప్పుడు కొత్తవాటిలా వాడుకోవచ్చు. □

# ఇవి తింటే కంటికి మంచిది !



ఒకప్పుడు వయసు పైబడినవారికి చూపు మందగించేది. ఇప్పుడలా కాదు. పిల్లలకి కూడా కళ్లజోడు వచ్చేస్తోంది. మన ఆహారంలో కొన్ని మార్పులు చేసుకుంటే. ఆ సమస్యకు కొంతవరకూ చెక్ పెట్టొచ్చు. ఎ,సి, ఇ-విటమిన్లు, ఒమేగా-3 అధికంగా ఉన్న పదార్థాలు తరచుగా తింటుంటే కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. ఏయే పదార్థాల్లో ఈ విటమిన్లు లభిస్తాయంటే..


**ఎ-విటమిన్:** కోడిగుడ్డు,క్యారెట్, గుమ్మడికాయ, లివర్,పాలు.. మొదలైనవాటిల్లోఎ-విటమిన్ విస్తారంగా ఉంటుంది. సి-విటమిన్: క్యాబేజీ, క్యాలీఫ్లవర్, నిమ్మకాయలు, నారింజపండ్లలో సి-విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇ-విటమిన్: బాదంపప్పు, పొద్దుతిరుగుడు గింజలు, బఠాణీలలో ఇ-విటమిన్ అధికంగా ఉంటుంది.

**ఒమేగా-3:** చేపల్లో ఇది ఎక్కువగా ఉంటుంది. □

18-10pg10exAKP.qxd:18-10pg10exAKP.qxd 1/1/02 6:06 AM Page 1



# క్రికెట్‌లో మరో కొత్త ఫార్మాట్




## ఆట

## ఇక టెస్ట్-ట్వంటీ

### రెండు సార్లు బ్యాటింగ్, బౌలింగ్

### భారత్‌లో తొలి ఎడిషన్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో టెస్ట్, వన్డే, టీ20 ఫార్మాట్‌లు అధికారికంగా అభిమానులను అలరిస్తుంటే, హండ్రెడ్ బాల్, టీ10, బ్యాక్‌యార్డ్/ స్ట్రీట్ క్రికెట్, డబుల్ వికెట్ ఫార్మాట్‌లు అనధికారికంగా చలామణి అవుతున్నాయి. తాజాగా మరో క్రికెట్ ఫార్మాట్ సిద్ధమైంది. సుదీర్ఘ ఫార్మాట్‌కు మరింత ఆదరణ పెంచే యోచనలో భాగంగా ఈ సరికొత్త ఫార్మాట్‌ను రూపొందించారు. టెస్ట్ మ్యాచ్‌ను టి20 తరహాలో ఆడిస్తేఎలా అనేఆలోచనలో నుంచి పుట్టిందే ఈ సరికొత్త ఫార్మాట్. సాధారణంగా రెడ్ బాల్ క్రికెట్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లను ఐదో రోజుల పాటు ఆడుతారు. అయితే ఈ సరికొత్త ఫార్మాట్‌లో 80 ఓవర్లను నాలుగు ఇన్నింగ్స్‌లుగా విభజించి టి20 ఫార్మాట్ తరహాలో ఆడించనున్నారు. ఇరు జట్లు రెండు సార్లు బ్యాటింగ్ చేయడంతో పాటు బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్‌కు టెస్ట్ ట్వంటీ అని నామకరణం చేశారు. ఈ నయా ఫార్మాట్‌ను ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హెడెన్, భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్‌తో పాటు, దిగ్గజ క్రికెటర్ సర్ క్లైవ్ లాయిడ్ ఆవిష్కరించారు. ఈ ఫార్మాట్ సరికొత్తగా ఉంటుందని, ఈ ఛాంపియన్‌షిప్ తొలి రెండు ఎడిషన్స్ భారత్‌లోనే జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. తొలి ఎడిషన్ జనవరి 2026లో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

కాగా క్రికెట్‌ను మతంలా భావించే భారత్‌లోనే ఈ సరికొత్త ఫార్మాట్‌ను ప్రవేశపెట్టడం సరైందిగా తాము భావించామని ఈ ఛాంపియన్‌షిప్ నిర్వాహకుడు గౌరవ్ బహీర్వాణి తెలిపారు. ఈ ఫార్మాట్‌ను సక్సెస్ చేసిన తర్వాత విదేశాలకు విస్తరిస్తామని చెప్పారు. క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతోనే ఈ ఫార్మాట్‌ను రూపొందించామని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఫార్మాట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు బాగుందంటుంటే, మరికొందరు మాత్రం తప్పుబడుతున్నారు. ఇది టెస్ట్ క్రికెట్‌ను చంపడమేనని, ఈ ఫార్మాట్‌రాకతో టెస్ట్ క్రికెట్ పూర్తి చచ్చిపోతుందని హెచ్చరిస్తున్నారు. ఈ ఫార్మాట్‌కు సగం రెడ్, సగం వైట్ బాల్ ఉపయోగిస్తారా? అని సెటైర్లు పేల్చుతున్నారు. అయితే ఈ ఫార్మాట్‌కు ఐసిసి, క్రికెట్ దేశాల బోర్డుల ఆమోదం కానీ లేదు. సక్సెస్ అయితే భవిష్యత్తులో ఈ ఫార్మాట్‌కు ఐసిసి గ్రీన్ సిగ్నల్ ఇవ్వచ్చు.



# జోహోర్ కప్ ఫైనల్‌కు భారత్

## మలేసియాపై 1-2 తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025లో మలేషియాపై విజయంతో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. జోహోర్ బహ్రులో శుక్రవారం జరిగిన సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్ చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత జూనియర్ పురుషుల హాకీ జట్టు ఆతిథ్య మలేషియాతో తలపడింది. ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్‌లో, రెండవ క్వార్టర్‌లో గుర్జోత్ సింగ్ గోల్స్‌తో, ఆ తర్వాత రోషన్ కుజుర్ చివరిలో గెలిచిన గోల్స్‌తో భారత్ మలేషియాను 2-1తో ఓడించింది. దీనితో భారతదేశం 5 ఆటలలో 10 పాయింట్లతో పూల్ దశను ముగించింది. ఫలితంగా సెప్టెంబర్ 18న ఆస్ట్రేలియాతో జరిగే టోర్నమెంట్ ఫైనల్‌కు భారత్ జట్టు అర్హత సాధించింది. భారత్ అర్ధభాగంలో తొమ్మిది పెనాల్టీ కార్నర్‌లను పొందింది, కానీ ఒకదాన్ని మాత్రమే గోల్‌గా మార్చగలిగింది. రెండో క్వార్టర్‌ను దూకుడుగా ప్రారంభించిన భారత్ వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకుంది. కానీ మొదట మలేషియా గోల్ కీపర్, ఆ తర్వాత అరైజీత్ హుందాల్ డిఫ్లెక్షన్ షాట్‌ను క్రాస్ బార్ తిరస్కరించారు. 22వ నిముషంలో గుర్జోత్ పెనాల్టీ కార్నర్ సేవ్ నుండి రీబౌండ్ ద్వారా భారత స్కోరింగ్‌ను ప్రారంభించి గోల్ చేయడంతో భారత్ 1-0 తో ఆధిక్యం సంపాదించింది. భారత డిఫెండర్లు తమ సర్కిల్‌ను క్లియర్ చేయలేకపోవడంతో మలేషియా వింగర్‌కు ప్రయోజనం చేకూర్చింది. 43వ నిముషంలో అతను అద్భుతమైన బేస్‌లైన్ పరుగుతో ఆపై గోల్ చేయడంతో 1-1తో స్కోరు సమం అయింది. 48వ నిముషంలో రోసన్ కుజుర్ గోల్ తో భారత్ 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## 2008 తర్వాత పతకం సాధించిన

# తొలి అమ్మాయి తన్వి



**న్యూఢిల్లీ:** బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో తన్వి శర్మ సంచలనం సృష్టించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన సాకి మట్సు మోటోను ఓడించి, 2008 తర్వాత ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ పతకం గెలుచుకున్న తొలి భారతీయ అమ్మాయిగా పదహారేళ్ల తన్వి శర్మ నిలిచింది. 46 నిమిషాల పాటు జరిగిన మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో మొదటి సీడ్ అయిన తన్వి 13-15, 15-9, 15-10 తేడాతో జపనీస్ క్రీడాకారిణిని ఓడించింది. ఇప్పుడు కాంస్య పతకం ఖాయమైన తన్వి, గౌహతిలో జరుగుతున్న 2025 ఎడిషన్‌లో భారతదేశం యొక్క మొదటి పతకాన్ని కూడా నిర్ధారించింది. 2008లో పూణేలో జరిగిన ఎడిషన్‌లో సైనా నెహ్వాల్ స్వర్ణం సాధించిన తర్వాత ఇది భారతదేశానికి తొలి సింగిల్స్ పతకం కావడం విశేషం. కాగా ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో సింగిల్స్ పతకం గెలుచుకున్న భారతీయ అమ్మాయిల జాబితాలో అపర్ణ పోపట్ (వెండి, 1996, సిల్క్‌బోర్గ్), సైనా నెహ్వాల్ (రజతం, 2006, ఇంచియాన్), సైనా నెహ్వాల్ (స్వర్ణం, 2008, పూణే), తన్వీ శర్మ (కాంస్యం, 2025, గౌహతి).

## రంజీ ట్రోఫీలో కర్ణాటకపై

# సౌరాష్ట్ర ఆధిక్యం



**న్యూఢిల్లీ:** రంజీ ట్రోఫీ 2025-26లో సకారియా రియర్‌గార్డ్ వీరోచిత ప్రదర్శనతో కర్ణాటకపై సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఉంది. చేతన్ సకారియా, యువరాజ్‌సిన్హ్ దోడియా చివరి వికెట్‌కు 34 పరుగులు జోడించడంతో సౌరాష్ట్ర స్వల్ప ఆధిక్యంతో ముగిసింది. శుక్రవారం నిరంజన్ షా స్టేడియంలో జరిగిన గ్రూప్ బి రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో చివరి రోజు సౌరాష్ట్ర కర్ణాటకపై కీలకమైన నాలుగు పరుగుల తొలి ప్రారంభ ఆధిక్యాన్ని సంపాదించింది. సకారియా, యువరాజ్ సిన్హ్ దోడియా 14.3 ఓవర్లు ఉత్కంఠభరితంగా బ్యాటింగ్ చేశారు. కర్ణాటక బౌలర్లను ఈ జంట దృఢంగా ఎదుర్కొని క్రీజులో స్థిరంగా నిలబడ్డ మొదటి దశలో 36 పరుగులకు చేరుకుని జట్టు స్కోరును పెంచింది. అంతకుముందు, ఓవర్‌నైట్ బ్యాటర్లు అర్పిత్ వాసవాడ, ప్రేరక్ మన్కడ్ స్కోరును తగ్గించారు.

అయితే, శ్రేయస్ మన్కడ్ ముందుండి 66 పరుగుల ఐదవ వికెట్ భాగస్వామ్యాన్ని ముగించాడు. ఆ తర్వాత సమ్మర్ గజ్జర్ వాసవాడతో జత కలిసి స్కోరు బోర్డును ముందుకు తెచ్చాడు. కానీ శ్రేయస్ మళ్ళీ వాసవాడను అవుట్ చేసి 54 పరుగుల ఆరో వికెట్ భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశాడు. శ్రేయాస్ చేతిలో ధర్మేంద్ర జడేజా, జయదేవ్ ఉనద్కట్ ఎడమచేతి వాటం స్పిన్నర్ శిఖర్ శెట్టి చేతిలో ఔటయ్యారు. దీనితో సౌరాష్ట్ర ఎనిమిది వికెట్లకు 318 పరుగులు చేయడంతో ఇంకా 54 పరుగులు వెనుకబడి ఉంది. దీనికి ప్రతిస్పందనగా, కర్ణాటక తన రెండవ ఆటలో ఒక వికెట్ నష్టానికి 89 పరుగులతో రోజును ముగించి ఆధిక్యాన్ని 85కి పెంచింది.

# జపాన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్ నుంచి ఒసాకా ఔట్




**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్‌లో టాప్ సీడ్ నవోమి ఒసాకా ఎడమ కాలు గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి వైదొలిగింది. జపాన్ ఓపెన్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన సుజాన్ లామెన్స్‌తో శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన నవోమి ఒసాకా వైద్య నిమిత్తం విరామం కోరే ముందు నొప్పితో బాధప డింది. మొదటి రెండు సెట్లను లామెన్స్ తో విభజించిన తర్వాత, ఒసాకా మూడవ సెట్ లో 5-0 ఆధిక్యంలో నిలి చింది. కానీ లామెన్స్ 0-5 మరియు 30-15తో సర్వ్ చేస్తున్న ర్యాలీలో, ఒసాకా తన ఎడమ కాలులో స్పష్టమైన సమస్య ముందుకు వచ్చింది. లామెన్స్ బ్యాక్ హ్యాండ్ వైడ్ పంపిన ప్పటికీ, తదుపరి పాయింట్ తర్వాత మెడికల్ టైమ్ అవుట్ కోసం అభ్యర్థించడంతో ఆమె పాయింట్ గెలుచుకుంది. నాలుగుసార్లు మేజర్ విజేత అయిన ఒసాకా, పరిమితులతో కోర్టుకు తిరిగి వచ్చింది కానీ తన మూడవ మ్యాచ్ పాయింట్‌ను ముగించగలిగింది. మ్యాచ్ కు ముందు ఆమె వైదొలగడం వల్ల జాక్వెలిన్ క్రిస్టియన్ వాకోవర్ పై సెమీఫైనల్ కు చేరుకుందని వరల్డ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రకటించింది. ఇక సెప్టెంబర్ చివరలో జరిగిన చైనా ఓపెన్‌లో ఒసాకా రెండో రౌండ్‌లోను, గత వారం వుహాన్ ఓపెన్‌లో కూడా రెండో రౌండ్‌లో ఓడిపోయింది. కాగా జపాన్ ఓపెన్‌లో శుక్రవారం జరిగిన మరో క్వార్టర్ ఫైనల్‌లో, 2021 యుఎస్ ఓపెన్ ఫైనలిస్ట్ లేలా ఫెర్నాండెజ్ 7-6 (2), 6-3 తేడాతో రెబెక్కా ప్రామ్‌కోవాను ఓడించింది.

# ఐటి రంగంలో 60వేల మందికి ఉద్వాసన..




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత ఐటీ పరిశ్రమలో మరోసారి లేఆఫ్స్ భూతం కోరలు చాస్తోంది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, ప్రాజెక్టుల కొరత, కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో దిగ్గజ కంపెనీలు సైతం ఉద్యోగులను తొలగించేందుకు వెనుకా డటం లేదు. ఈ ఏడాది చివరి నాటికి ఏకంగా 50,000 నుంచి 60,000 మంది ఐటీ ఉద్యోగులు తమ కొలువులు కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తుండగా, ఆ ప్రకంపనలు ఇప్పటికే దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)లో మొదలయ్యాయి.

పనితీరు బాగోలేదనే నెపంతో ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా టీసీఎస్ సుమారు 6,000 మంది ఉద్యోగులను అక్రమంగా తొలగించిందని ఐటీ ఉద్యోగ సంఘాలు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నాయి. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని యథేచ్ఛగా ఉల్లంఘించి, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగులను ఎలా తొలగిస్తారని కిటు, ఏఐటీఈ, యునైట్ వంటి ప్రముఖ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కంపెనీ ఇటీవల విడుదల చేసిన త్రైమాసిక ఫలితాల్లో ఉద్యోగుల సంఖ్య 19,755 మేర తగ్గింది. దీనిపై టీసీఎస్ సీహెచ్‌ఆర్‌వో సుదీప్ కున్నుమల్ స్పందిస్తూ సుమారు 6,000 మంది 'అసంకల్పిత తొలగింపు' కిందకు వస్తారని, ఇది వ్యాపార అవసరాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయమని సమర్థించుకున్నారు. అయితే, టీసీఎస్ వాదనను ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయి. ఇది 'అసంకల్పిత తొలగింపు' కాదని, పక్కా ప్రణాళికతో సాగిస్తున్న 'బలవంతపు, అనైతిక తొలగింపు' అని మండిపడుతున్నాయి. "ఉద్యోగులను అకస్మాత్తుగా ప్రాజెక్టుల నుంచి తప్పించి బెంచ్‌కు పంపుతున్నారు. అక్కడ కొన్ని గంటలు లేదా రోజుల్లోనే రాజీనామా చేయాలంటూ హెచ్‌ఆర్ విభాగం నుంచి తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. చివరకు ప్రసూతి సెలవులో ఉన్న మహిళా ఉద్యోగులను సైతం వదలడం లేదు. సెలవు పొడిగించాలని కోరితే, ఉద్యోగం నుంచి తీసేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు" అని సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ తొలగింపులపై వెంటనే విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేశారు. ఏడాది చివరికి మరింత తీవ్రం

టీసీఎస్‌లో మొదలైన ఈ కోతల పర్వం ఇతర కంపెనీలకూ విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. ప్రముఖ నియామక సంస్థ టీమ్‌లీజ్ డిజిటల్ సీఈవో నీతి శర్మ అంచనా ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో 25,000 మందిని తొలగించగా, ఈ ఏడాది ఆ సంఖ్య రెట్టింపు అయి 60,000కు చేరవచ్చు. ఇప్పటికే యాక్సెంచర్ ప్రపంచవ్యాప్తంగా 11,000 మందిని ఇంటికి పంపగా, టీసీఎస్ సైతం 2026 మార్చి నాటికి మరో 12,000 మందిని తొలగించేందుకు సిద్ధమవుతోందన్న వార్తలు ఐటీ ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. మొత్తం మీద, భారత ఐటీ రంగం అత్యంత గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోందని, రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత సవాలుగా మారబోతున్నాయని స్పష్టమవుతోంది.




# హిందూస్థాన్ జింక్ రాబడులు రూ.8549 కోట్లు

## అత్యధిక రాబడుల వాటా వెండి విభాగానిదే

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశవ్యాప్తంగా బంగారం తోపాటు వెండిధరలు కూడా ర్యాలీ తీయడంతో హిందూస్థాన్ జింక్ లాభాలు కూడా గణనీయంగా పెరిగాయి. వేదాంత గ్రూప్ ఆధ్వర్యంలోని గనుల కంపెనీ హిందూస్థాన్ జింక్ రెండోత్రైమాసికంలో రాబడులు 8549 కోట్లుగా ప్రకటించింది. ఒక్క వెండి పరంగానే 40శాతం లాభాల్లో వాటాతో ఉన్నట్లు చెపుతోంది. కంపెనీ నికరలాభం 2649 కోట్లుగా ఉంది. క్రమానుగతంగా 19శాతంపెరిగింది. రాబడుల్లో అత్యధిక వాటా వెండి సరఫరాదే. ఈ వాటా ఒక్కటే 1706 కోట్లవరకూ ఉంది. త్రైమాసికంవారీగాచూస్తే పదిశాతంపెరిగింది. పారిశ్రామిక, పెట్టుబడుల డిమాండ్‌పెరగడంతో 20శాతానికిపైబడింది. అందువల్లనే ఇపుడు గ్లోబల్‌సరఫరా కొరత వెండిమార్కెట్‌లో నెలకొంది. ఎంసిఎక్స్ వెండి ఫ్యూచర్స్ 70శాతంపెరిగింది. స్పాట్ మార్కెట్‌లోనే రెండు లక్ష లరూపాయలుగాకొనసాగుతోంది. కంపెనీ పన్నులచెల్లింపులకు ముందు మార్జిన్ 52శాతంగా వెల్లడించింది. టెక్నాలజీ అప్‌గ్రేడేషన్‌తో కంపెనీకి మంచి వృద్ధి నమోదు అయిందని సిఇఒ అరుణ్‌మిశ్రా తెలిపారు. అంతరాజతీయ గనులు, ఖనిజాల మండలిలో హిందూస్థాన్ జింక్ చేరడంతో తమకు ఎంతో సానుకూలం అయిందన్నారు.

# మూడో రోజూ లాభాల్లోనే సెన్సెక్స్,నిఫ్టీ

## ఎఫ్‌ఎంసిజి, హెల్త్‌కేర్, కన్స్యూమర్ రంగాల మద్దతు



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు వరుసగా మూడోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. అమెరికా బాండ్ల రాబడులు పెరగడం, రూపాయి పటిష్టం కావడం, పండుగ సీజన్ రావడంతో ఇన్వెస్టర్లు, ట్రేడర్లు కొనుగోళ్లు ముమ్మరంచేసారు. నిఫ్టీ 25,700 మార్కు దాటింది. ఎఫ్‌ఎంసిజి, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతు పెరిగింది. ఐటి మె టల్ కౌంటర్లు దిగువస్థాయిలోనే ముగిసాయి. నిఫ్టీ బ్యాంకు సూచీ రికార్డుస్థాయికి పెరిగింది. మేజర్ బ్యాంకుల త్రైమాసికాలు వెలువడుతుండటంతో బ్యాంకింగ్ సూచీ పెరిగింది. బిఎస్‌ఇ సెన్సెక్స్ 484.53 పాయింట్లు పెరిగి 83,951.19 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ సూచీ కూడా 124.55పాయింట్లు పెరిగి 25,709.55 పాయింట్లవద్ద స్థిరపడింది. గడచిన మూడు ట్రేడింగ్ సెషన్లలోనూ సెన్సెక్స్ 2.34శాతం, నిఫ్టీ 2.24శాతం చొప్పున పెరిగాయి. మహీంద్ర 2.45శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 1.38శాతం, రిలయన్స్ 1.35శాతం సూచీలకు మద్దతుగా పెరిగాయి. ఇక బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.43శాతం పెరిగితే స్మాల్‌క్యాప్ సూచీ 0.49శాతం క్షీణించింది. బిఎస్‌ఇలో 1737 కంపెనీలషేర్లుపెరిగితే 2425 షేర్లు దిగజారాయి. 178 కంపెనీలు మాత్రం స్థిరంగా నిలిచాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు శుక్రవారం 88.03 వద్ద ముగిసింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ డిసెంబరు ఐదునాటికి 1.32శాతం పెరిగి 131,570వద్ద సెటిల్ అయ్యాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడి చమురు 68 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 60.38 డాలర్లుగా కొనసాగింది. కంపెనీలపరంగా మహీంద్రా అండ్ మహీంద్రా, భారతి ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్తాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్, ఎటర్నల్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగాయి. వారంలో బీఎస్ఈ సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కొక్కటి 1.7 శాతం పెరగ్గా.. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 2 శాతం పెరిగింది. మీడియా, ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 0.5 1శాతం తగ్గాయి. ఆటో, బ్యాంక్, హెల్త్‌కేర్, ఎఫ్‌ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.5 నుంచి ఒకశాతం పెరిగాయి. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా కోస్పి సానుకూలంగా ముగియగా జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్, హాంకాంగ్ హాంగ్ సెంగ్ నష్టాల్లో ముగిశాయి.

# కెవిబి నికరలాభం రూ.574 కోట్లు




**ముంబయి, అక్టోబరు 17:** కరూర్ వైశ్యాబ్యాంక్ రెండోత్రైమాసికంలో నికరలాభాలు 21శాతం పెంచుకని రూ.574 కోట్లునమోదుచేసింది. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు నికరలాభం జులై త్రైమాసికంలో 474 కోట్లుగా మాత్రమే ఉంది. మొత్తం రాండులు 3320 కోట్లుగా ఉన్నాయి. కేటాయింఉలు కూడా రూ.274 కోట్లకు పెంచారు. ఏడాది క్రితం బ్యాంకు కేటాయింపుల విభాగానికి 180 కోట్లు మాత్రమే చూపించింది. కెవిబి త్రైమాసిక ఫలితాలుప్రకటించడంతో బ్యాంకు షేర్లు రూ.227.40 వద్ద స్థిరపడ్డాయి. అంతకుముందు బిఎస్‌ఇలో ముగింపు 0.46శాతంకంటే ఎక్కువే.

# 290 లక్షల ఫోర్డ్ కార్ల రీకాల్




**న్యూయార్కు, అక్టోబరు 17:** ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ అమెరికాలో 2.90 లక్షల కార్లను రీకాల్‌చేసింది. రేర్‌వ్యూ కెమేరా వ్యవస్థ చిత్రాలను స్పష్టంగాచూపించకపోవడంతో ఈకార్లన్నింటినీ రీకాల్‌చేసారు. తక్కువ వెలుతురున్న సమయాల్లో మరింత అస్పష్టంగా చిత్రాలున్నాయన్న ఫిర్యాదులు అందాయి. 2020- 2022 మధ్యకాలంలో ఉన్న ఎఫ్ 250, ఎస్‌డి, ఎఫ్350ఎస్డీ, ఎఫ్ 450 ఎస్డీ మోడల్ వాహనాలను రీకాల్ చేనస్తున్నారు. హైవే సేఫ్టీ అడ్మిని స్ట్రేషన్ సేఫ్టీ రీకాల్ రిపోర్టులో వారంటీ సమాచారంపైనా కస్టమర్ ఫిర్యాదులు అందినట్లు తేలింది.

అయితేఫోర్ట్ కఠిన పరీక్షల నివేదికలో ఫిర్యాదుల పరంగా వచ్చిన అంశాలను పరిశీలించలేదు. ఆటోమేకర్ డీలర్లు ఇమేజ్ ప్రాసెసింగ్ మాడ్యూల్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తారని కంపెనీ ప్రకటించింది. 2026 మార్చి నాటికి మొత్తం సాంకేతిక లోపాలన్నింటినీ పరిష్కరిస్తామని కంపెనీ ప్రకటించింది.

# 100కోట్ల డాలర్లకు కోకాకోలా ఐపిఒ..




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** భారత్ బాట్లింగ్ యూనిట్లకోసం హిందూస్థాన్ కోకో కోలా బేవరేజెస్ కంపెనీ ఐపిఒకు వస్తోంది. ఇందు కోసం వందకోట్ల డాలర్లను సమీకరించేందుకు ఐపిఒకు వెళ్లాలనినిర్ణయించింది. భారత కంపెనీ విలువలను 10 బిలియన్ డాలర్లుగా మదింపుచేసారు. భారత్‌లో బహుళజాతి సంస్థల్లో అతిపెద్ద ఐపిఒగా నిలుస్తోంది. భారత్ మార్కెట్‌ను మరింతగా విస్తరించే లక్ష్యంతోనే ఈ ఐపిఒకు వస్తున్నట్లు చెపుతోంది. మొత్తం 12 రాష్ట్రాల్లో 14 ప్లాంట్లు ఉన్న కోకోకోలా 20 లక్షలమంది రిటైలింగ్ నెట్‌వర్క్‌తో కూడా నడుస్తోంది. ఐపిఒ వచ్చే ఏడాదే రావచ్చని అంచనా ఇందుకు సంబంధించి ఐపిఒ సైజు ఎంతమేర ఉండాలి, ఇష్యూధరలు వంటి వాటిపై కసరత్తులుచేస్తోంది. ఇటీవలికాలంలో బహుళజాతిసంస్థల ఐపిఒలు మార్కెట్‌కు వస్తున్న సంగతి తెలిసిందే. హుండై మోటార్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వంటివి ఉన్నాయి. హిందూస్తాన్ కోకోకోలా హోల్డింగ్స్‌లో మైనార్టీ వాటాను జుబిలియంట్ భర్తియా గ్రూప్‌కు విక్రయిస్తోంది. భాగస్వాములను కూడా పటిష్టం చేసుకునే లక్ష్యంతోనే ఐపిఒకు వస్తున్నట్లు తెలుస్తోంది. కనీ పెట్టుబడి, కనీస కొనుగోళ్ల బిడ్లు, షేర్ల కేటాయింపు, లిస్టింగ్ తేదీలు, లీడ్‌మేనేజర్లు ఏర్పాటువంటి వాటిపై ఫోకస్ పెంచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

Main tab page 7_Main tab page 7.qxd 10/18/2025 12:26 AM Page 1





# మహిళా సంక్షేమమే కూటమి ధ్యేయం

-సఖీసురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన దక్షిణఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళల ఆరోగ్యం ,సామాజిక, ఆర్థిక శ్రేయస్సు కోసం మెప్మా ఆధ్వర్యంలో రూపొందించిన సఖి సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం జగదంబ జంక్షన్ సమీపంలోని డ్వాక్రా బజార్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, స్వయం సహాయక సంఘాల మహిళల శారీరక ,మానసిక, పోషకాహార ఆరోగ్యాన్ని కాపాడి వారి ఆర్థిక సుస్థిరత సాధించడమే సఖి సురక్ష కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు. మహిళలకు పలు రకాల పరీక్షలతో పాటు.. వారికి లభించే ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలు వార్డు నుంచి వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త

## శభాష్ చైత్రిణి.!

- విద్యాశాఖామంత్రి లోకేష్ ప్రశంసలు..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఇటీవల ఉమ్మడి విశాఖ జిల్లాలో పలు పాఠశాలల విద్యార్థులకు జీఎస్టీ పై నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో నక్కపల్లి బాలికోన్నత పాఠశాల విద్యార్థిని బి.చైత్రిని ప్రథమ స్థానము సాధించినట్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి తెలియజేశారు.



శుక్రవారం అమరావతిలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థిని ప్రశంసా పత్రము జ్ఞాపకతో సత్కరించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు పై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని మానవ వనరుల శాఖ మాత్యులు లోకేష్ ఈ సందర్భంగా తెలియజేశారు. చైత్రిణిని పాఠశాల హెచ్ఎం తో పాటు స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్, రుత్తల నాగన్న దొర, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు అభినందించారు.

### ఇంకో 200 ఏళ్లు

## పైకప్పు లీకేజి సమస్య ఉండదు

- సింహాచలం ఆలయాన్ని సందర్శించిన గంటా

**విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పురాతన శాస్త్రీయ విధానంలో సింహాచలం ఆలయం పైకప్పు పనులు చేపట్టడం వల్ల ఇంకో 200 ఏళ్ల పాటు లీకేజీల సమస్య ఉత్పన్నం కాదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. పైకప్పు లీకేజీల నివారణ ప్రాజెక్టు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన ఆలయాన్ని సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ పూనేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రెలిజియస్ ట్రస్టు రూ. 5 కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించారని.. నిర్దేశించుకున్న 9 నెలల గడువు కంటే ముందుగానే దాన్ని పూర్తి చేసి ట్రస్టు తన చిత్తశుద్ధి నిరూపించుకుందని ప్రశంసించారు. కరక్కాయ.. సున్నం.. బెల్లం.. బెండకాయ.. జిగురు తదితర పదార్థాల మిశ్రమాన్ని పైకప్పు మీద పూసి సహజ సిద్ధమైన రీతిలో లీకేజీలు నివారించారన్నారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి తదితర ప్రముఖ ఆలయాల్లో లీకేజీల నివారణ ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని వివరించారు. గతంలో సిమెంట్, కాంక్రీట్ తో లీకేజీల నివారణ పనులు చేపట్టినప్పటికీ ఫలితం ఇవ్వలేదని.. సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో ఇప్పుడు దానికి పరిష్కారం లభించిందన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులైన వెంకీ హేచరీస్ యాజమాన్యాన్ని.. ప్రతినిధి విశాల్ ను గంటా అభినందించారు. పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి మాట్లాడుతూ పల్లవులు, చోళులు, ఒరిస్సా గజపతి రాజుల కాలంలో విధానాన్ని లీకేజీ నివారణలో పాటిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో పనులు చేస్తే లీకేజీలు ఉండవని తాము చెప్పిన వెంటనే స్పందించిన గంటా శ్రీనివాసరావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పైకప్పు కారుతున్న పురాతన దేవాలయాల ప్రతినిధులు ముందుకు వస్తే ఉచితంగా ఆ పనులు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, ఏ.ఈ.ఓ. తిరుమలేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రమణ, కార్పొరేటర్ పి.వి. నరసింహం, పార్టీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## టాస్క్‌ఫోర్స్ డెకాయ్ ఆపరేషన్..!

- 4 లీటర్ల గంజాయి హ్యాష్ ఆయిల్ పట్టివేత..నలుగురు అరెస్ట్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరంలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు రాకుండా, ఎవరు వాటి బారిన పడకుండా ఉండాలని పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి పటిష్ట చర్యలు తీసు కొంటున్నారు. అందులో భాగంగా గురువారం రాత్రి సీపీ ఆదేశాల మేరకు గాజువాక పోలీసులు డికాయ్ ఆపరేషన్ నిర్వహించి గంజాయి హ్యాష్ ఆయిల్ రవాణాకు అడ్డుకట్ట వేశారు. పోలీసుల సమాచారం మేరకు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఈ నెల 16వ తేదీ రాత్రి సుమారు 9 గంటలకు, అక్రమంగా లిక్విడ్ గంజాయి రవాణా గురించి టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్ బృందం గాజువాక పీఎస్ లిమిట్స్, శ్రీనగర్, గార్బేజ్ వెహికల్ పార్కింగ్ యార్డు వద్ద టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు,అప్పలనాయుడు నేతృత్వంలోని ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి డికాయ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ మేరకు ఆ ప్రదేశంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించి, వెంటనే అదుపులోకి తీసుకున్నారు.వారి నుండి 4 లీటర్ల లిక్విడ్ గంజాయిను, రెండు బైకులు,5 ఫోన్లు స్వాధీనం చేసుకివున్నారు. నిందితులు అనకాపల్లి జిల్లాకు చెందిన కురచ హేమ కుమార్(28), కొలుపూరి వరాహ మూర్తి(27), కురచ సంజీవ్(26),వంతల కొండబాబు అలియాస్ మన్మథ(35) లను తదుపరి విచారణ నిమిత్తం గాజువాక పోలీసులకు అప్పగించారు. నగర పరిధిలో గంజాయి లేదా ఇతర మత్తుపదార్థాలు ఎవరివద్దనైనా కలిగి ఉన్నట్లు అనుమానం ఉంటే నేరుగా డయల్ 100/112కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని, అలా సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సీపీ శంఖబ్రత బాగ్చి విజ్ఞప్తి చేసారు.

### విశాఖలో రూ.2,172 కోట్లతో..

# రహేజా మెగా ఐటీ ప్రాజెక్టు..!

- వాణిజ్య, నివాస సముదాయాల నిర్మాణానికి ఆసక్తి రహేజా - భూమి కేటాయించాలంటూ ప్రభుత్వానికి నివేదిక - మెరుగైన ఉపాధి అవకాశాలు కూడా

**ప్రభాతవార్త విశాఖపట్నం**



రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరం విశాఖ. ఈ మహానగరం ఐటి హబ్ గా మారుతుంది. ఇప్పటికే ప్రముఖ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమయ్యాయి. తాజాగా ప్రముఖ నిర్మాణ సంస్థ రహేజా కార్పొరేషన్ రూ.2,172 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవ్వడం దీనికి నిదర్శనం. ఈ సంస్థ ఐటీ కంపెనీలకు అవసరమైన కమర్షియల్, నివాస భవన సముదాయాలు నిర్మించడానికి ఆసక్తి వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టు కోసం మధురవాడ ఐటీ హిల్ నెంబర్ 3లో 27.10 ఎకరాల భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. రహేజా కార్పొరేషన్ సమర్పించిన ప్రతిపాదన ప్రకారం, ఈ ప్రాజెక్టు అమలుతో సుమారు 9,681 మందికి ఉపాధి లభించనుంది. ప్రాజెక్టు పూర్తయ్యాక విశాఖలో ఐటీ రంగంలో మౌలిక సదుపాయాలు మరింత విస్తరించనున్నాయి. ఇటీవల విశాఖలో గూగుల్ సంస్థ వెయ్యి మెగావాట్ల... ఆధారిత డాటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీని వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలు విశాఖను తమ తదుపరి గమ్యంగా చూస్తున్నాయి. కొత్తగా వచ్చే కంపెనీలకు కమర్షియల్ స్పేస్ అవసరం ఉంటుంది.ప్రస్తుతం మిలీనియం టవర్స్ 1, 2లో ఉన్న సుమారు 6 లక్షల చదరపు అడుగుల స్పేస్ ఇప్పటికే కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి ప్రముఖ కంపెనీలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో, కొత్తగా వచ్చే సంస్థలకు మరిన్ని ఆఫీస్ స్పేస్ లు నివాస సదుపాయాలు అవసరం అవుతాయి.రెండు దశల్లో నిర్మాణ ప్రణాళిక: రహేజా సంస్థ ఈ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేయనుంది. మొదటి దశలో, కమర్షియల్ భవనాలను 2028 నాటికి, నివాస సముదాయాలను 2030 నాటికి పూర్తి చేయనున్నారు. ఈ దశలో రూ.663.42 కోట్లు ఖర్చు అవుతాయని తెలిపింది. దీని ద్వారా 9.59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులోకి వస్తుంది. రెండో దశలో, కమర్షియల్ స్పేస్ నిర్మాణం 2031 నాటికి, నివాస సముదాయాలు 2035 నాటికి పూర్తవుతాయని తెలిపింది. ఈ దశలో రూ.1,418.84 కోట్లు

మిగతా 10..లో

### మురుగునీరు సముద్రంలో

## కలుషితం కాకుండా పటిష్ట చర్యలు

- నగరంలో మురుగునీరు శుద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ

**విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



విశాఖ నగరంలో కాలువల ద్వారా మునిగినీరు సముద్రంలో కలుషితం కాకుండా పటిష్ట చర్యలు అలాగే నగరంలో మురుగునీరు శుద్ధికి ప్రత్యేక ప్రణాళికలను చేపడుతున్నామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పి నారాయణ తెలిపారు. శుక్రవారం విశాఖ నగరానికి విచ్చేసిన ఆయన విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి గాదిరాజు ప్యాలెస్ వద్ద ఉన్న ప్రధాన కాలువను, పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న ప్రధాన కాలువను పరిశీలించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ విశాఖ సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా పర్యావరణహితంగా కాలుష్య రహితంగా తీర్చిదిద్దే ప్రణాళికలను చేపడుతున్నామన్నారు. విశాఖ నగరంలో ప్రజల తాగునీటికి, ఇతర వినియోగాల కొరకు 380 నీటిని సరఫరా చేయడం జరుగుతున్నదని, అందులో 263 ఎమ్.ఎల్.డి వినియోగపు నీటిగా బయటికి రావడం జరుగుతున్నదని , 263 ఎంఎల్ డి నీటిలో ఇప్పటికే 179 ఎంఎల్డి నీటిని శుద్ధి చేయడం జరుగుతున్నదన్నారు. మిగిలిన 54 ఎంఎల్ డి అలాగే మరొక 25 ఎంఎల్డి అమృత 2.0 పథకంలో శుద్ధికి ప్రణాళికలు జరుగుతున్నదని తెలిపారు. విశాఖ నగరంలో గల సముద్రంలో ఒక్క చుక్క కూడా మురుగునీరు సముద్రంలో కలవకుండా, బీచ్ కలుషితం కాకుండా నగరంలో వస్తున్న నీటిని శత శాతం శుద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. ఆ దిశగా విశాఖ నగరంలో బీచ్ లో కలుస్తున్న పలు కాలువలను నేడు పరిశీలించడం జరిగిందన్నారు. 25 కాలువల ద్వారా విశాఖ బీచ్ లో మురుగునీరు కలుస్తుండగా, ఇప్పటికే 13 కాలువలను



మిగతా 10..లో

## అభివృద్ధి పనులపై మంత్రి నారాయణతో గంటా భేటీ

**విశాఖపట్నం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రగతిపై మున్సిపల్ మంత్రి పి.నారాయణతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం భేటీ అయ్యారు. కొత్తగా అనేక అంతర్జాతీయ ప్రాజెక్టులు భీమిలి పరిసరాల్లో ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పన తదితర అంశాలు చర్చకు వచ్చాయి. భీమిలిలో మూడు ప్రధానమైన రోడ్ల విస్తరణ పనులు సాధ్యమైనంత త్వరగా మొదలుపెట్టాలని గంటా పేర్కొన్నారు. అలాగే భోగాపురం ఎయిర్ పోర్టు వచ్చే ఏడాది జులై నాటికి అందుబాటులోకి వస్తున్నందున కనెక్టింగ్ రోడ్ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చూడాలన్నారు. మధురవాడ ప్రాంతానికి మంజూరైన రూ. 460 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రూ.500 కోట్ల తాగునీటి ప్రాజెక్టు పనులు త్వరగా ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. గంటా ప్రస్తావించిన అంశాలపై మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారు. భేటీలో కమిషనర్ కేతన్ గార్గ్, గంటా రవితేజ పాల్గొన్నారు.



## కోడిగుడ్డు కథలు చెప్పుకునే వాడికి.. గూగుల్ విలువ ఏమి తెలుసు?

- వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



యావత్ ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోంది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖ కు గూగుల్ రావటంతో ప్రపంచం మొత్తం హర్షిస్తుంటే వైసీపీ కి మాత్రం మింగుడు పడటం లేదని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఎద్దావా చేశారు. గూగుల్‌లో ఎన్ని "ఓ" లు ఉంటా యో తెలియని వ్యక్తులు గూగుల్ తెస్తారా? అని ప్రశ్నించారు. ఇప్పుడు వైసీపీ కోడిగుడ్డు మంత్రి గుడివాడ అమర్ నాథ్ ఎన్ని ఉద్యోగాలు ఇస్తారో గూగుల్ సంస్థ చేత ప్రెస్ రిలీజ్ చేయా లని డిమాండ్ చేయటం హాస్యాస్పదమన్నారు. మర్రి చెట్టు కింద నిలబడి "నీకు ఎన్ని వేర్లు ఉన్నాయో లెక్కించి చెప్పు" అని మర్రి చెట్టును అడిగినట్లు గుడివాడ మాట్లాడుతున్నాడని, కోడిగుడ్డు కథలు చూపుకొని తిరిగే వాడికి ఏమి తెలుసు గూగుల్ డేటా సెంటర్ విలువ అని వ్యంగ్యంగా మాట్లాడారు. పచ్చళ్ళు, బొబ్బట్లు, అప్పడాల పరిశ్రమలు తెచ్చామని గొప్పలు చెప్పుకున్న గుడివాడ అమర్ నాథ్ కి యువత బంగారు భవిష్యత్, రాష్ట్ర అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మిగిలిన డేటా సెంటర్ లకు, గూగుల్ గిగా వాట్ డేటా సెంటర్ కు తేడా ఏమిటో కూడా తెలియని వ్యక్తి.. గతంలో మనకి ఐటీ శాఖ మంత్రి గా చేయటం మన దౌర్భాగ్యమన్నారు. గుడివాడ ఒకటి గమనించాలని.. హైదరాబాద్ లో మొట్టమొదటి సారి మైక్రోసాఫ్ట్ పెట్టినప్పుడు 25 మందికి ఉపాధి కల్పించిందని, ఇప్పుడు 10 వేల మంది కి పైగా ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తుందని విషయం గుర్తుంచుకోవాలన్నారు. అలానే గూగుల్ పెట్టబోయేది 10 ఎండబ్ల్యూ, 20 ఎండబ్ల్యూ సంస్థ కాదు, లేదా... కాల్ సెంటర్ కాదు, 100 నుంచి 200 మందికి ఉద్యోగాలు ఇవ్వటానికి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ హబ్ ను విశాఖ లో గూగుల్ సంస్థ పెట్టబోతోందని, దీని ప్రభావం ఎలా ఉండబోతుందో నీకంటే ఇతర రాష్ట్రాల మంత్రులు, నాయకులకే తెలుసునని వివరించారు. డేటా ఆపరేషన్స్, ఐటీ, నాన్ ఐటీ, ఇంజనీరింగ్, సెక్యూరిటీ, నిర్వహణ, లోకల్ సప్లై చైన్, రవాణా, ఆతిథ్యం, హౌసింగ్, వ్యాపార రంగాల ద్వారా వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. విశాఖ లో నిర్మించబోయే సబ్ సీ గేట్ వే ద్వారా ఇప్పటి వరకు సముద్ర గర్భంలో గూగుల్ వేసిన అంతర్జాతీయ సముద్ర కేబుల్స్ తో కనెక్ట్ అవ్వబోతోందని వివరించారు. విశాఖపట్నం ప్రపంచానికి ఏఐ, ఇంటర్నెట్ కనెక్టివిటీ కేంద్రంగా నిలవబోతోందన్నారు. విశాఖ కి ఒక్క గూగుల్ రాకతో ప్రపంచ ఏఐ, ఐటీ సంస్థల చూపు సిటీ ఆఫ్ డెస్టినీ వైపు పడిందన్నారు. వీటితో పాటి రాష్ట్ర ఎకానమీ మెరుగుపడటం, ప్రాంతీయ అభివృద్ధికి

మిగతా 10..లో

Main tab page 8_Main tab page 8.qxd 10/18/2025 12:27 AM Page 1



మొదటిపేజీ తరువాయలు

## విశాఖలో రూ.2,172 కోట్లతో..
# రహేజా మెగా ఐటీ ప్రాజెక్టు..!

ఖర్చు చేయనుంది. దీని ద్వారా 19.06 లక్షల చదరపు అడుగుల భవనాలు అందుబాటులోకి వస్తాయి. మొత్తం ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి సుమారు 28.65 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఏర్పడనుంది. ప్రతిపాదిత భూ వినియోగం, సదుపాయాలు రహేజా సంస్థ ప్రతిపాదించిన భూముల్లో 15.51 ఎకరాలు వాణిజ్య భవనాలకు, మిగిలిన 11.59 ఎకరాలు నివాస సముదాయాలకు వినియోగించనుంది. ఈ ప్రాజెక్టు అమలుతో మధురవాడ ప్రాంతం ఐటీ, స్టార్టప్, నివాస కేంద్రంగా మారే అవకాశం ఉంది. కంపెనీ, ప్రాజెక్టు అమలులో భాగంగా ప్రభుత్వాన్ని ఏపీ ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్ హబ్స్ పాలసీ కింద రాయితీ ధరకు భూములు ఇవ్వాలని కోరింది. అదేవిధంగా, కేటాయించే భూములకు 18 మీటర్ల వెడల్పు రోడ్డు అనుసంధానం కూడా ఏర్పాటు చేయాలని అభ్యర్థించింది. అంతేకాక, ఏపీ ఐటీ అండ్ జీసీసీ పాలసీ కింద ఐటీ క్యాంపస్ డెవలపర్లకు ఇచ్చే ప్రోత్సాహకాలు కూడా తమకు వర్తింపచేయాలని రహేజా సంస్థ కోరింది. ఐటీ విప్లవానికి పునాదిగత కొన్నేళ్లుగా విశాఖలో ఐటీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పుడు గూగుల్ డాటా సెంటర్, రహేజా వంటి సంస్థలు పెట్టుబడులతో రావడంతో, నగరం త్వరలోనే దక్షిణ భారతదేశంలో ప్రముఖ సిటీగా నిలుస్తుందని పరిశ్రమ వర్గాలు విశ్వసిస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కేవలం భవనాల నిర్మాణమే కాకుండా, ఐటీ ప్రొఫెషనల్స్, స్టార్టప్లు, మల్టీనేషనల్ కంపెనీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే ఒక ఇంటిగ్రేటెడ్ టెక్ టౌన్ రూపంలో అభివృద్ధి చెందనుంది. రహేజా పెట్టుబడులు విశాఖ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తెచ్చి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు రానున్నాయని నిపుణులు వివరిస్తున్నారు.

## గూగుల్ విలువ ఏమి తెలుసు..?

ప్రోత్సాహం ఇవ్వటంతో పాటు, రాష్ట్రంలో ఐటీ, డిజిటల్ సెక్టార్ల అభివృద్ధికి పెద్ద ప్రేరణ ఇస్తుందన్నారు. గుక్క తిప్పుకోకుండా ఇంగ్లిష్ లో మంత్రి నారా లోకేష్ తో పెట్టుబడులు, ఉద్యోగాలపై ఓపెన్ డిబేట్ కు గుడివాడ కానీ, జగన్ రెడ్డి కానీ రాగలరా..? అని ప్రశ్నించారు. గుడివాడ, వైకాపా నేతలు, ఆఖరికి జగన్ రెడ్డి వచ్చి కుట్రలు చేసి అడ్డుకుందామని చూసిన రాష్ట్రానికి గూగుల్ రాకుండా ఆపడం ఎవరి తరం కాదన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఇప్పటికే రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు ద్వారా 9.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చే సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఫేక్ వార్తలు ప్రచారం చేస్తున్న వైసీపీ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రణవ్ గోపాల్ కోరారు పేర్కొన్నారు.

## మురుగునీరు సముద్రంలో కలుషితం కాకుండా పటిష్ట చర్యలు

యు జి డి కాలువలలకు అనుసంధానం చేయడమైనది అన్నారు. మిగిలిన వాటికి ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసి మురుగనీరు శుద్ధికి ప్రణాళికలను చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కు ఆదేశించడం అయినది అన్నారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో కాలువలు ద్వారా వస్తున్న నీరు శత శాతం పూర్తిగా శుద్ధి చేయడం పూర్తవుతుందన్నారు. పది రోజుల్లో విశాఖ నగరానికి మరల సందర్శించి నగరంలో గల శాసనసభ్యులతో సంప్రదించి వారి సలహాలపై చర్చించి విశాఖ నగర సముద్రంలో కాలువల ద్వారా మురుగునీరు సముద్రంలో కలవకుండా ఎటువంటి చర్యలు చేపట్టాలి అనే పూర్తి ప్రణాళికలను రూపొందిస్తామని ఆ దిశగా జీవీఎంసీ కమిషనర్ కు చర్యలు చేపట్టాలని ఆదేశించడం అయిందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, టిడిపి నాయకులు గంటా రవితేజ, జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వివి సత్యనారాయణ రాజు ,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్వి నరేష్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాక ఇంజనీర్లు,, సహాయక వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు

**ఆరిలోవ అక్టోబర్ 17 ప్రభాతవార్త**



పదో తరగతి పరీక్షలు సమయం దగ్గరికి వస్తుందని తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మీ పిల్లలకు మంచి మార్కులు వచ్చేలా చూడాలని తోటగరువు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జీ కె డి భవాని అన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి ఉపాధ్యాయులందరూ బృందాలుగా ఏర్పడి విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర కు వస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులు వచ్చేలా చూడాలని సూచించారు. అదేవిధంగా పిల్లల ఆరోగ్యం పై కూడా శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు ఉద్బోధ చేశారు. ఈ ఏడాది మార్చిలో జరగబోయే పదో తరగతి పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అక్రమ బాణాసంచా నిల్వలపై టాస్క్ ఫోర్స్ దాడులు

- *ఒకరు అరెస్ట్ ..రూ. 30 వేలు విలువజేసే బాణసంచా సామాగ్రి స్వాధీనం*
- *నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే*
- *విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ నగర వ్యాప్తంగా బాణాసంచా తయారీ కేంద్రాలు,అక్రమ బాణాసంచా నిల్వలపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా టాస్క్ ఫోర్స్ సిఐ లు భాస్కరరావు ,అప్పలనాయుడు ల నేతృత్వంలో ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పెందుర్తి పోలీసు స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించారు . ఈ మేరకు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గవర జగ్గయ్యపాలెం కి చెందిన బొడ్డేటి వినోద్ కుమార్(33) ను అదుపులోకి తీసుకొని అతని నుండి రూ . 30 వేలు విలువ గల అక్రమ బాణా సంచాను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం వారిని సంభందిత పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే : బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు . ఎక్కడైనా అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉంటే నేరుగా డయల్ 100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి ,అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు .

## అర్ధరాత్రి పారిశుద్ధ్య పనులు పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం అక్టోబర్ 17, ప్రభాతవార్త**

రాత్రి పారిశుద్ధ్య పనులు చిత్తశుద్ధితో నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. గురువారం అర్ధరాత్రి ఆయన సిరిపురం దత్ ఐలాండ్ వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ రాత్రి నిర్వహించే పారిశుద్ధ్య పనులు సక్రమంగా చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆదేశించారు. ఒక్కొక్క పారిశుద్ధ్య కార్మికుడు ఎంత పరిధిలో విధులు నిర్వహిస్తున్నారని ,ఏ సమయం నుండి ఏ సమయం వరకు విధుల్లో ఉంటున్నారని ఆరా తీశారు. వారికి అందాల్సిన పనిముట్లు, జీతభత్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాత్రి పూట నిర్వహించే పారిశుద్ధ్య పనులతో నగరం మరింత సుందరంగా కనిపిస్తుందని అన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించి విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలని వారికి కమిషనరు ఆదేశించారు.

## మండల స్థాయి క్రీడా పోటీల్లో విజేతలు...

**ఎలమంచిలి, అక్టోబర్ 17 ,ప్రభాతవార్త**

పట్టణంలోని కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన క్రీడా పోటీలు. తొలిరోజు బాలుర విభాగంలో జరిగిన పోటీల్లో విజేతలను ప్రకటించారు. షటిల్ బ్యాట్మెంటన్ అండర్ 14 విభాగంలో కే వాసు, కొత్తపేట, కే పవన్ పురుషోత్తపురం విజేతలుగా నిలిచారని, అండర్ 17 విభాగంలో ఎం సత్యనారాయణ పురుషోత్తపురం, కే విగ్నేష్ కొత్తపేట విజేతలు. 100 మీటర్స్ పరుగు పందెంలో, హేమంత్, ఏటికొప్పాక, కార్తీక్ కుమార్ కొత్తపేట, 200 మీటర్ల పరుగు పందెంలో నితీష్ వర్ధన్, కొత్తపేట, జస్వంత్ హేమంత్, అప్పలరాజు ఏటికొప్పాక, షాట్ పుట్ లో నితీష్ వర్ధన్, అభిలాష్, తరుణ్, కొత్తపేట, పవన్ కుమార్ పురుషోత్తపురం, డిస్కస్ త్రో విభాగంలో కార్తీక్ కుమార్, నితీష్ వర్ధన్, హేమ సురేష్ కొత్తపేట, పవన్ కుమార్ పురుషోత్తపురం, జావిలిన్ త్రో భాగంలో తరుణ్, కార్తీక్ కుమార్, కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు గెలుపొందారని వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు తెలిపారు.

## వైకాపా నాయకులను అడ్డుకున్న పోలీసులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




బల్క్ పార్క్ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నా 34 రోజుకు శుక్రవారం నాటికి చేరుకుంది. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలిపేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో రాజయ్యపేట వెళుతుండగా అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి ఆధ్వర్యంలో నక్కపల్లి జంక్షన్ వద్ద అడ్డుకున్నారు. కొంతసేపు పోలీసులకు వైకాపా నాయకులకు మధ్య సంఘర్షణ చోటుచేసుకుంది. వెళ్లడానికి వీలు లేదని చెప్పడంతో పోలీసులంగీకరించలేదు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు సంఘీభావం తెలపడానికి వెళుతున్నాము తప్ప ఎటువంటి పరిస్థితులు ఉండవని రామకృష్ణ చెప్పినప్పటికీ పోలీసులు ఆంక్షలు ఉన్నాయని చెప్పారు. రామకృష్ణ తో పాటు జడ్పిటిసి గోసల కాసులమ్మ, వెలగ ఈశ్వరరావు, పిక్కి తాతలు, భార్గవ్ ,గంట తిరుపతిరావు ,గొర్ల గోవిందు ,సురకాసులు గోవిందు, కొప్పిశెట్టి హరిబాబు లతోపాటు పలువురు ఉన్నారు.

## క్రీడాకారులకు ఉపసర్పంచ్ దుస్తుల పంపిణీ

**మాకవరపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మాకవరపాలెం ఉపసర్పంచ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రం మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల పోటీలు జరిగాయి. క్రీడల పోటీల్లో పాల్గొన్న 50 మంది విద్యార్థులకు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ ఉపసర్పంచ్ లాలం రాము 50 మంది క్రీడాకారులకు ప్రత్యేక దుస్తులు పంపిణీ చేయడం పట్ల లాలం రామును ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా దుస్తుల దాత మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము మాట్లాడుతూ క్రీడలు, విద్యార్థులు అన్న తనకు ఎంతో ఇష్టమన్నారు. క్రీడలలో పాల్గొనే 50 మంది విద్యార్థులకు రూ,11,000 వ్యయంతో క్రీడా దుస్తులను అందజేయడం జరిగిందన్నారు.

## దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి: దళిత సంఘాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గంపల చినరాజు, సుబ్బారావు, గోవిందు, పెదపూడి శామ్యూల్, చెవిటి దావీదు, గోరంట్ల రమణ, పెదపూడి లోవరాజు తదితరుల నాయకత్వంలో ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని డిమాండ్ చేశారు.

## ఎన్ .నరసాపురంలో శానిటేషన్ పనులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్. నర్సాపురం పంచాయతీ పరిధిలో కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లా నూక రత్నం సమక్షంలో శుక్రవారం శానిటేషన్ పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెత్తను తొలగించి గ్రామస్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా చెత్త వేసినట్లు ఉంటే వారిపై తగినచర్యలు తీసుకుంటామని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు,డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు హెచ్చరించారు.

## భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయండి

**చోడవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు రిలీజ్ చేయాలని మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం ఈ మేరకు శుక్రవారం విజయవాడ లో జాయింట్ డైరెక్టర్ గంగాభవాని ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయా రమాదేవి, రాష్ట్ర అధ్యక్షులు జి.వరలక్ష్మి, కోశాది కారి నాగమణి, రాష్ట్ర ఆఫీస్ బేరర్ సమ్మక్క.ఇతర కార్మికులు కలసి వినతి పత్రం అందజేసి నట్టు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే బిల్లులు వేతనాలు రిలీజ్ చేస్తామని చెప్పారన్నారు. ఇతర సమస్యలు కూడా డైరెక్టర్ దృష్టికి యూనియన్ రాష్ట్ర కమిటీ తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించేదిశగా పనిచేస్తున్నామని ఆమె అన్నారు.వీటితో పాటు బకాయి బిల్లులు, వేతనాలు, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని. 9,10 తరగతిలకు వేతనాలు నిర్ణయించి అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశామన్నారు.

## సమస్యలు పరిష్కరించి సర్వే ప్రారంభించండి

**మాకవరపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త**



పయినీర్(అన్ రాక్) నిర్వాశిత గ్రామం కొత్తపాలెంలో సమస్యల పరిష్కరించి సర్వే చేయాలంటూ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు బి. వెంకటరమణకు నిర్వాసిత కొత్తపాలెం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నిర్వాసిత కొత్తపాలెం గ్రామాన్ని రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేయించడం పట్ల గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తపరిచారు. గతంలో సాగు భూములతో పాటు గ్రామాన్ని కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అధికారులు అన్యాయం చేశారంటూ వాపోయారు. నిర్వాసితులకు అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఎప్పటికీ కొంతమందికి ఇంటి స్థలం కేటాయించలేదంటూ తహసీల్దార్ కు వివరించారు. అర్ధాంతంగా నిర్వాసిత గ్రామ కొత్తపాలెంలో అధికారులు సర్వే చేపట్టడం పట్ల పలు అనుమానలను వ్యక్తపరిచారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించకుండా అర్ధాంతంగా ఇంటింటి సర్వే చేపట్టం పట్ల గ్రామస్తులు పలు అనుమానాలను వ్యక్తపరిచారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి, నిజమైన నిర్వాసిత రైతులకు గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ బి.వెంకటరమణ ఉన్నతాధికారులకు విషయం తెలియపరచి నిర్వాసిత గ్రామ రైతులకు ప్రజలకు న్యాయం చేస్తానని తెలియజేశారు.

## గ్రామాల అభివృద్ధిలో మీరే కీలకం ఎంపీడీవో" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే సర్పంచులు, వార్డు సభ్యులే కీలకమని, అందుకు అనుగుణంగా గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహకరించాలని ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు అన్నారు. రెండు రోజులు పాటు మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఓఎస్ఆర్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి నరసింహరాజు ,చిన్నం నాయుడు, పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, పలువురు సర్పంచులు ఉన్నారు.

## రైతులకు ఈ పంట నమోదు తప్పనిసరి..!

**కూనవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

రైతులందరూ ఈ పంట నమోదు ఈనెల 25వ తేదీ లోపున నమోదు చేసుకోవాలని కూనవరం మండల వ్యవసాయాధికారిణి దేవి పేర్కొన్నారు. ఇందుకుగాను రైతులు తాము వేసిన పంటల యొక్క వివరాలను పంట నమోదులో ఉండే విధంగా రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సేవా కేంద్రం ఇన్చార్జి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. శనివారం ఆమె మండలంలోని క్నో డ్రాజుపేట, శబరి కొత్తగూడెం గ్రామాలలోని పంట నమోదు రికార్డులను సూపర్ చెక్ నిమిత్తం తనిఖీ చేయడం జరిగిందని ఆమె వివరించారు. రెండు గ్రామాలలో పంటలను పరిశీలించారు.

## 24న చలో కలెక్టరేట్

- **హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కోసం సమగ్ర కమిటీ పేరుతో సర్వే చేస్తే అడ్డుకుంటాం**
- **ఆదివాసి గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ**

**పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా అనంతగిరి, అరకువేలి హుకుంపేట, చింతపల్లి ,జికె వీధి, కొయ్యూరు మండలాల పరిధిలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం బడా కార్పొరేట్ నవయుగ ,అదాని ,శిరిడి సాయి ఎలక్ట్రికల్ ,మెగా కంపెనీలతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు జారీ చేసిన జీవో నెంబర్ 13 ,51 ,2 రద్దు చేయాలని ఆదివాసి హక్కులు చట్టాలు ఉల్లంఘించి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సంబంధించి సమగ్ర కమిటీ పేరుతో సర్వేలు చేపడితే ఆదివాసులు అడ్డుకోవాలని ఈనెల 24 న చలో కలెక్టరేట్ పాడేరు కార్యక్రమం వేలాదిగా ఆదివాసులు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఆదివాసి గిరిజన సంఘం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రజా ప్రతినిధుల బృందం ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి అప్పలనరస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అనంతగిరి జడ్పిటిసి డి గంగరాజు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్లు సురేష్ కుమార్ దశరథ్ కొండలరావు స్వామి నరసింగరావులు పాడేరు ఐటిడిఎ అధికారిని శ్రీ పూజతో చర్చించి వినతిపత్రం సమర్పించారు.

## 10 మద్యం బాటిళ్ళతో వ్యక్తి అరెస్టు



**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**

అమ్మిరేకుల గ్రామంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని శుక్రవారం అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 180మి.లీ. ల మద్యం ఉన్న 10 బాటిల్స్ ను స్వాదీనం చేసుకొన్నట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆ బాటిల్స్ సీజ్ చేసి, అతనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఏ. పి. ఆర్ పాఠశాలలో వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**




రాజవొమ్మంగి ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యవేణి అధ్యక్షతన గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి వారు శుక్రవారం వైద్య శిభిరాన్ని నిర్వహించారు. 465 మంది విద్యార్థినులకు డా. షేక్ సల్మాన్ షరీఫ్, డా. జార్జ్ మిల్లర్ లు వై ద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు.

## క్రీడలతో మానసికోల్లాసం

- ఘనంగా ప్రారంభమైన మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలో గొడిచర్ల హైస్కూల్ ప్రధాన కేంద్రంగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి ఆటలు పోటీలు అట్టహాసంగా ప్రారంభమైనట్లు హైస్కూల్ హెచ్ .ఎం. ఎస్.బి.వి.సత్యకుమార్ తెలియజేశారు. ఈ పోటీలను స్థానిక అధికార పార్టీ పెద్దలు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, గింజాల లక్ష్మణరావు, తదితరుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం పాఠశాలలో బాలుర కు వాలీబాల్, కబడ్డీ, కోకో పోటీలను నిర్వహించి నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ పోటీలకు కన్వీనర్ గా గొడిచర్ల హై స్కూల్ పీడీ ఎం .లోవకృష్ణ వ్యవహరించారు. అనంతరం అధికార పార్టీ స్థానిక పెద్దలు కే. వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కే.నరేష్ ,రుత్తల నాగన్న దొర, ప్రధానోపాధ్యాయుడు వేమగిరి నూకరాజు ,స్థానిక పెద్దలు కోసూరి శ్రీనివాసరావు. ఫాతి మున్నీషా బేగం, వెలగా సుధాకర్ ,వెలగా శ్రీను ,దార్ల కృష్ణ ,నానేపల్లి రాఘవ, నల్లల రత్నాజీ ,ఎం నారాయణ రావు వైబోయిన రమణ, గడ్డమూరి రమణ, కోరుకొండ రమణ, కోరుకొండ అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అవంతిలో సిపిఆర్ విధానంతో ప్రాణ రక్షణపై అవగాహన


**మాకవరపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త**



అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సి పి ఆర్ విధానం ద్వారా ప్రాణ రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమెకు శుక్రవారం స్థానిక అవంతి కళాశాల ప్రాంగణంలో అవంతి రెడ్ క్రాస్ ఎన్టీఆర్ ఆస్పత్రి ఏపీ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 13 నుంచి 17వ తేదీ వరకు సిపిఆర్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మాకవరపాలెం అవంతి కళాశాలలో సి పి ఆర్ విధానం పై అవగాహన నాటికను ప్రదర్శించారు. ఒక వ్యక్తి శ్వాస ఆగిపోయినప్పుడు వెంటనే ప్రాణ రక్షణ అత్యవసరంగా తీసుకోవలసిన పద్ధతులను వివరించారు. సిపిఆర్ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన వైద్య సిబ్బంది విద్యార్థులను అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి కె.లావణ్య ఫార్మసిస్ట్ గణేష్ యోగా టీచర్ చంద్రిక, అవగాహన ప్రదర్శనలో పాల్గొన్న డి. వరుణ్ కుమార్ ఎస్. మోహన్ తరుణ్ శ్రీనివాస్ యశ్వంత్ రఘురాం, వరుణ్ కుమార్ ఆదిత్య తదితర రెడ్ క్రాస్ అవంతి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అవంతి పరిపాలనాధికారి డేనియల్ రాజు పాల్గొన్నారు.

## రీ ప్రకాష్‌లో ధన్వంతరి జయంతి కార్యక్రమం

**పాయకరావుపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త**



శ్రీ ప్రకాష్ లో ఈనెల 19వ తేదీన ఆయుష్ చారిటబుల్ రీసెర్చ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరీ హోమం నిర్వహిస్తున్నామని, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కన్నాలయం గోపాలన్ రవీంద్రన్, ప్రముఖ ప్రవచనకర్త, ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నట్లు, ఈ సందర్భంగా చాగంటి చేతులమీదుగా డాక్టర్ కన్నాలయం గోపాలన్ రవీంద్రన్ కు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీప్రకాష్ ఆయుష్ చారిటబుల్ రీసెర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సిహెచ్.వి.కె నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 2000 మంది విద్యార్థులచే విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు.

## గుడివాడ అమర్నాథ్‌ను కలిసిన వైసిపి నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మత్స్యకారులకు బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా రాజయ్యపేటలో జరుగుతున్న మత్స్యకారుల శాంతియుత ఆందోళనకు మద్దతును ప్రకటించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి నాయకత్వంలో విశాఖలోని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల యొక్క అభిప్రాయాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పోలీసులు తీరును ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మత్స్యకారులు వద్దకు వచ్చి మాట్లాడాలని కోరారు. అమర్నాధుని కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడగల చంద్ర రావు, గొర్ల బాబురావు, ఎరిపల్లి నగేష్, కిల్లాడ కృష్ణ, గొర్ల నాగ అప్పలరాజు, పల్లా చిన్నబ్బాయి, రాజయ్యపేట మత్స్యకార వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.



## వైఎస్సార్ టియూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీపాన రాము నియామకం

**మాధవధార, అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



వైసీపీ సీనియర్ నాయకులు సీపాన రాముకు వైసీపీ అధిష్టానం గుర్తించి అనుబంధ విభాగాల కమిటీ నియామకాల జాబితాలో చోటు కల్పించింది. విశాఖ జిల్లా వైఎస్సార్ టియూసీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా సీపాన రామును నియమిస్తూ వైసిపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల చేసింది. మూడు సంవత్సరాల వ్యవధికాలంలో ఈ పదవిలో సీపాన రామును నియమించారు. అయితే సీపాన రాము గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లలో, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లలో విశాఖ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో తనదైన శైలిలో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు నడిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని తనకు అప్పగించిన వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి,విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజుకి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కి సీపాన రాము కృతజ్ఞతలు తెలిపారు.వైయస్సార్ టియూసీ కమిటీ ప్రధాన కార్యదర్శి గా తన కర్తవ్యాన్ని నెరవేరుస్తానని, కార్మికుల సమస్యలపై పోరాటం చేసి, సమస్యలను పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్తానన్నారు.రానున్న రోజుల్లో వైసిపి పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ గెలుపు దిశగా పాటుపడతానని సీపాన రాము పేర్కొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు పుస్తకాలు, ఆట వస్తువులు పంపిణి

**ఆనందపురం, అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



ఆనందపురం భవిత కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థులకు శుక్రవారం దాతలు విద్యా సంబంధిత వస్తువులు, పుస్తకాలు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. పాఠశాలలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు. చెన్నాప్రగడ సిస్టర్స్, బి ఎస్ ఆర్ వి ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా సమాకూర్చిన వస్తువులను మండల విద్యాశాఖాధికారి వి.జోగేంద్రనాథ్ అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పైడి రాజు, ఉపాధ్యాయులు కె.సుబ్బలక్ష్మి, జి.ఎ.ప్రవీణ, యు.ఉదయ రాణి, సహిత విద్యా ఉపాధ్యాయులు కె.శ్రీనివాస రావు, ఐ.నాగమణి పాల్గొన్నారు.

## పద్మనాభం ఇఒఆర్‌డిఒగా బి వి రమణ నియామకం

**పద్మనాభం,అక్టోబరు 17, (ప్రభాతవార్త**



పద్మనాభం మండల పరిషత్ ఈ ఒ ఆర్ డి గా బి.వి.రమణ శుక్రవారం పదవీ బాధ్యతలు సీకరించారు. రమణ పెందుర్తి మండల గ్రేడ్ ఒన్ కార్యదర్శిగా పనిచేసి పదోన్నతిపై పద్మనాభం మండలానికి ఈ ఆర్ డి ఒ గా నియమితులయ్యారు. ఇంతవరకు కె.రమేషనాయుడు ఇనచార్జి ఈ ఒఆర్‌డిఒగా ఉండేవారు.

## బాలికల ఆటల పోటీలను ప్రారంభించిన ఎంపీపీ కె.రాంబాబు

**పద్మనాభం, అక్టోబరు 17, (ప్రభాతవార్త**



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ఉన్న కె జి బి వి పాఠశాలలో శుక్రవారం స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి బాలబాలికల ఆటల పోటీలు, ఎంపికల కార్యక్రమంను ఎంపీపీ కె.రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి తో ఆడితే విజయం సాధించగలరని,క్రీడలలో పద్మనాభంను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని అన్నారు. అనంతరం మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల నుండి హాజరైన సుమారు మూడు వందల మంది విద్యార్థినులతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, యోగా, షటిల్, అథ్లెటిక్స్ లలో పి డి లు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ రమణ, క్రీడల కోఆర్డినేటర్, నాయకులు నాగు, ఎన్ గిరి, సత్యం, పిడిలు సూర్యనారాయణ, నారాయణమ్మ, దేవి, పుష్పవల్లి, హెచ్ ఎం .ఆర్ వి గిరి పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధమైన పశువైద్యశాల భవనం

**ఆనందపురం, అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



ఆనందపురంలో లక్షలాది రూపాయలతో నిర్మించిన మండల ప్రధాన పశువైద్యశాల ప్రారంభానికి సిద్ధమైంది. ఇక్కడ 30 ఏళ్ళ క్రితం నిర్మించిన భవనం పూర్తిగా శిదిలమైంది. దీంతో వర్షాకాలంలో స్లాబు కారిపోయి మందులు రికార్డులు తడిచి పోతున్నాయి. పదేళ్లుగా ఇక్కడ ఇదే పరిస్థితి నెలకొంది. కాగా ఇక్కడ అన్ని సౌకర్యాలతో భవనాలను నిర్మించడానికి దివీస్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు తమ సామజిక సేవా కార్యక్రమంలో భాగంగా రూ. 40 లక్షల నిధులను అందించింది. దీంతో అన్ని సౌకర్యాలతో ఆధునిక భవనాన్ని నిర్మించారు. దీనివలన సిబ్బంది, పాడి రైతులకు ఇబ్బందులు తప్పనున్నాయి.

## ప్రధాని మోదీ ఆశీర్వాదం అందుకున్న హోం మంత్రి "అనిత".!

**నక్కపల్లి, (ప్రభాతవార్త**



సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం సందర్భంగా కర్నూలు పర్యటనకు వచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీ నీ సభా వేదిక వద్ద రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మంత్రి ఆశీర్వదించారు. భారత ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి లోకేష్ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లకు సభ విజయవంతం అయిన సందర్భంగా మంత్రి అనితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

**ఆనందపురం అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



ఆనందపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమాయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిధిలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా నైపుణ్యాల పైన తర్ఫీదునివ్వాలని చెప్పారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. మొదట రోజు అండర్14 బాలల విభాగంలో కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, ఖోఖో, రన్నింగ్ పోటీలను నిర్వహించగా మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శారదా ప్రియాంక, ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కొట్యాడ రమాదేవి, ఎంఈఓలు జోగేంద్ర రావు, గంగరాజు, కోరాడ రాజబాబు, ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు, భాస్కరరావు, ముత్యాల నాయుడు, శంకర్రావు వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహమూర్తి, ప్రసాద్, బుజ్జి, స్కూల్ కమిటీ చైర్మన్ బి. లక్ష్మి, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుప్ప రామలక్ష్మి, కొట్యాడ రెడ్డి బాబు, కొట్యాడ సత్యమూర్తి, సిహెచ్ సూరిబాబు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వబ్రాహ్మణ నూతన సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

**విశాఖపట్నం, (ప్రభాతవార్త**



రాష్ట్ర స్వర్ణకార సంఘం అనుబంధ సంస్థ అయిన విశాఖ నగర స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ వద్దనున్న విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో విశాఖ నగర నూతన స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి, శ్రీ కామాక్షి మాత చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వలన చేసారు. తదుపరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వర్ణ కార సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ కర్రి వేణు మాధవ్ నూతనంగా ఎన్నుకొబడిన విశాఖ నగర స్వర్ణకార సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ కర్రి త్రినాధరావు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ పాటోజు రామకృష్ణ నాని కోశాధికారి బ్రహ్మశ్రీ కర్రి రాజశేఖర్ల తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఫైర్ బ్రాండ్ కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ విశాఖ నగర స్వర్ణకారులకు అండదండగా నిలబడి భవిష్యత్తులో స్వర్ణకారులు తమరు వృత్తిలో అభివృద్ధి చెందే విధంగా కార్యాచరణను రూపొందించాలని నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని కోరారు. అంతేకాకుండా జనాభా ప్రాతిపదికన విశాఖలో విశ్వబ్రాహ్మణ కులానికి ఎమ్మెల్యే సీటును కేటాయించే విధంగా సభలు సమావేశాలు సోషల్ మీడియా ద్వారా యువతను చైతన్య పరచి రాజ్యాధికారాన్ని పొందే దిశగా అడుగులు వేస్తామన్నారు. తదుపరి ముఖ్యతిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ బ్రహ్మశ్రీ గోడినరసింహాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యతతో ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని అసూయ ద్వేషాలు మానుకుని ఒకరి కొకరు సహకారాలు అందించుకోవాలని, రాజకీయ నాయకులతో సన్నిహితంగా ఉండాలని తెలిపారు. తనవంతు భాధ్యతగా సంఘ బలోపేతానికి అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తామ్మన్నారు. తదుపరి రాష్ట్ర స్వర్ణకార సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మశ్రీ పక్కి కొండబాబు మాట్లాడుతూ పథకాల ద్వారా మత్స్యకారులకు 20,000 ఆటో డ్రైవర్లకు 15000 ఇచ్చి ఆదుకునేవిధంగా సరైన వృత్తి పనులు లేక అలమటిస్తున్న స్వర్ణకారులను కూడా ఆదుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నగర స్వర్ణకార అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు కర్రి త్రినాథరావు, పాటోజు నాని, కర్రి రాజశేఖర్‌లు మాట్లాడుతూ తమను నమ్మి బాధ్యతను అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు స్వర్ణకారులను బలోపేతం చేసి వారి అభివృద్ధికై పాటు పడతామని, వారి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నుకున్న వారిని సంఘ పెద్దలు శాలువాలు పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి విచ్చేసిన సభను అలంకరించిన సంఘ పెద్దలను నూతన కమిటీ సభ్యులు కండువాలు శాలువాలు పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు అలమండ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బోదిలపాటి ఉమామహేశ్వరరావు, జిల్లా స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు మారోజు ఆచారి, జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు దొంక నానాజీ, రాష్ట్ర స్వర్ణకార సంఘం పి.ఆర్.ఓ. గుంటుపల్లి ప్రసాద్, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శిపకోటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గిడిజాల పార్వతీశం, అధికార ప్రతినిధి కర్రి వెంకటేశ్వరరావు, ఏ.పీ. విశ్వబ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు బంగారు సురేష్, విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాపు రవి, పందూరు శేఖర్, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం కమిటీ కుప్పిలి మణిభూషణ్, కర్రి విశ్వం, ధర్మవరపు వరం బాబు, పోలవరపు శ్రీను, పాటుజు ప్రసాద్, మందరపు అప్పారావు, పోలవరపు గణేష్, ముదపాక రవి, పెదపూడి బ్రహ్మాజీ, ఈర్ని ప్రకాష్, పెదగాడి గోపి కృష్ణ, ఈదలాడ శివాజీ, కిల్లంపల్లి నర్సింగరావు, ఆరిపాక సత్యనారాయణ, గొన్నా బత్తుల శ్రీనివాసరావు, బిళ్ళకుర్తి వెంకటరావు, మరియు తదితర సంఘపెద్దలు పాల్గొన్నారు.

## అనంతుని ఆలయాన్ని భవిష్యత్తులో మహోన్నత పుణ్య క్షేత్రంగా అభివృద్ధి చేస్తా

**పద్మనాభం, అక్టోబరు 17, (ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయాన్ని భవిష్యత్తులో మహోన్నత పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేస్తారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. శుక్రవారం మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ,మాజీ జెడ్పీటీసీ కె దామోదరరావు ఆధ్వర్యంలో పద్మనాభం రహదారి బంగ్లాలో జరిగిన మండల టీడీపీ కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్యాతిధిగా హాజరయి మాట్లాడారు. రమణ, దాము కోరిన మేరకు అనంతుని ఘాట్ రోడ్డుకి విద్యుత్ లైట్లు, ఆలయం వద్ద భక్తులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. అలాగే త్వరలో ఆధ్యాత్మిక ప్రవచన కర్తలు చాగంటి కోటేశ్వరరావు,గరికపాటి నర్సింహం రావులచే ప్రవచనాల కార్యక్రమంను ఏర్పాటు చేస్తారని అన్నారు. గత ఎమ్మెల్యే పద్మనాభం ఆలయాన్ని, మండల అభివృద్ధిని విస్మరించారన్నారు. అలాగే పద్మనాభం మండల ప్రజలు ఉపాధి కోసం పలు పరిశ్రమలను తీసుకొస్తారని, రోడ్లును అభివృద్ధి చేసి ప్రజలు ఇచ్చిన మెజార్టీకి రుణం తీర్చుకుంటారని



అన్నారు. ఇప్పటికే అనంతవరం, కొవ్వాడ గ్రామాలలో పరిశ్రమల కోసం భూమిని భూములను సేకరించనున్నట్లు చెప్పారు.అనంతరం పార్టీ కార్యవర్గంతో ప్రమాణం స్వీకారం చేయించి ఎఎంసి డైరెక్టరులు, పిఎసిఎస్ అధ్యక్షులను ఆయన ఘనంగా సత్కరించారు. ముందుగా అనంతవరం జంక్షను నుండి సభాస్థలి వరకు బారీ బైక్ ర్యాలీ చేసారు. అలాగే కుంతీమాధవస్వామిని ఆయన దర్శించి పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులను ప్రోత్సహించాలి

### : ఎగ్జిబిషన్ నిర్వాహకులు రాంప్రకాష్ సింగ్

**విశాఖపట్నం, (ప్రభాతవార్త**



విశాఖపట్నం లీ.జు.శి కాలనీ, లుంబినీ పార్క్, అప్పు ఘర్ బస్ స్టాప్ వెనుక, కల్యాణ మండపంలో హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ప్రదర్శన అమ్మకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ప్రదర్శన అమ్మకాలు జరుగుతాయన్నారు. దీపావళి స్పెషల్ బంపర్ ఆఫర్ ఇస్తున్నామన్నారు. జెంట్స్ షర్టు, వైట్ ప్యాంట్, లేడీస్ టీషర్టు, వైట్ ప్యాంట్, ట్రాక్ ప్యాంట్, నైట్ షర్టు, ఖాదీ కాటన్ షర్టు, కుర్తా, అన్ని రకాల చిన్న పిల్లల ఐటమ్స్, పోచంపల్లి, బెడ్ షీట్స్, డ్రస్ మెటీరియల్స్ శారీస్ కళంకారి, సిద్దిపేట, నారాయణపేట చీరలు, చేబ్రోలు ఖాదీ వస్త్రములు, మంగళగిరి చేనేతలు, వరంగల్ టవల్స్, హైదరాబాద్ బంజారా ఉత్పత్తులు, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు, గద్వాల్, చీరాల డ్రస్ మెటీరియల్స్, జైపూర్ టెడ్ష్ టాప్స్, మధ్యప్రదేశ్ మహేశ్వరి కాటన్ చీరలు, బెంగాలీ కాటన్ చీరలు, లక్నో చికన్ వర్క్స్, సోఫా కవర్స్, దీవాన్ సెట్స్, చిన్నారుల డ్రెస్సెస్ నైటీలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, కుషన్ కవర్స్ లెదర్ బ్యాగ్లు, జ్యూట్ బ్యాగులు, హైదరాబాద్ మంచి ముత్యాలు, నిర్మల్ పెయింటింగ్స్ టాయ్స్, ఇత్తడి నగిషీలు, బ్లాక్ మెటల్ ఐటమ్స్, షహరాన్పూర్ ఉడెన్ లాకర్ వేర్, ఖాదీ గ్రామోద్యోగ్ ఆయుర్వేద ఔషదాలు, ఇమిటేషన్ జ్యుయలరీ, అలంకరణ, మైసూర్ రోజ్ వుడ్ ప్యానల్స్, కళాత్మక అభరణాలు వంటి అనేక రకాలు కళాకారులచే నేరుగా విక్రయిస్తున్నామని, ఈ ఎగ్జిబిషన్ ను విశాఖ ప్రజలు తిలకించి ప్రోత్సహించాలని కోరారు.

## మండల ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలి

**పద్మనాభం, అక్టోబరు 17, (ప్రభాతవార్త**



మండలంలో పలు గ్రామాలలో మంచినీటి సమస్యరాకుండాచూడాలని ఎంపిడిఒ కె.రూపేష్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మంది రంలో ఆర్ డబ్ల్యు ఎస్ శాఖ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో మంచినీటి పైపులైన్లను ఎప్పటికపుడు మరమ్మ తులు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే ప్రతిరోజు ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, 15 రోజులకొకసారి ట్యాంకులను శుభ్రం చేయాలని ఆయన ఆదేశించారు.

## ఆకట్టుకున్న గాత్ర వాద్య సంగీత కచేరి

**విశాఖపట్నం అక్టోబర్ 17 (ప్రభాతవార్త**



ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో మెలోడీ క్రియేటర్స్ సంస్థ 25వ వార్షికోత్సవం దిగ్విజయంగా జరిగిన సందర్భంగా అభినందన సుభతో కూడిన గాత్ర సంగీత వాద్య కచేరి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది ఈ కార్యక్రమాన్ని కొణతాల రాజు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. బి కామేశ్వర శర్మ వయోలిన్ తో సంకీర్తనలు వాయించి గాత్రధారణ కూడా చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. మెలోడీ క్రియేటర్స్ 25వ వార్షికోత్సవానికి సహకరించిన ప్రతి ఒక్కరిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదర్శి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, వి ప్రభాకర్. ఎంఎస్ మాధవ్ , కే వెంకట సురేష్ , ఎస్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైఎస్సార్ టీయూసీ కమిటీ ప్రధాన కార్యదర్శిగా భూమిరెడ్డి వెంకటరెడ్డి

**ఆరిలోవ, అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



వైయస్సార్సీపి అనుబంధ కమిటీలో తూర్పు నియోజకవర్గం నాయకులకు అవకాశం కల్పించారు. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ అధిష్టానం 13వ వార్డుకి చెందిన పార్టీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి వెంకట రెడ్డిని జిల్లా వైయస్సార్ టి యు సీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాపై నమ్మకంతో పార్టీ అధిష్టానం ఇంతటి బాధ్యత గల పదవిని అప్పగించినందుకు నాకు మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ దిశ నిర్దేశం మేరకు పార్టీ చేపడుతున్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ క్రమంలో విశాఖ నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కేకే రాజు, తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పక్కి కూర్మారావుకు జాతీయ విశ్వకళా భూషణ్ పురస్కారం

**ఆరిలోవ, అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



హైదరాబాద్ త్యాగ రాయగాన సభలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ చైర్మన్ వకలా భరణం కృష్ణమోహన్ చేతుల మీదగా జాతీయ విశ్వ కళా భూషణ్ పురస్కారాన్ని బ్రహ్మశ్రీ పక్కి కూర్మారావు అందుకున్నారు. ఆరిలోవ శ్రీహరి నగర్ కు చెందిన కూర్మా రావు గత 20 సంవత్సరాలుగా ఎంతో సాధన చేసి ప్రతి దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని ప్రజల ఆదరభిమానాలు చూపిస్తున్నటువంటి తరుణంలో విశిష్ట సేవలు అందించిన బ్రహ్మశ్రీ కూర్మా రావుని గుర్తించి జాతీయ నంది అవార్డు పురస్కారం లభించడంతో ఆనందం వ్యక్తం చేశారు.

## పౌష్టికాహారం తోనే గర్భిణుల ఆరోగ్యం

### - రాష్ట్రీయ పోషణ ముగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత

**ఆరిలోవ,అక్టోబర్ 17, (ప్రభాతవార్త**



గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని, డాక్టర్లు సలహాలు సూచనలతో గర్భిణులు జాగ్రత్తలు వహించాలని 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆరిలోవ ఆఖరి బస్టాప్ వద్ద ఉన్న జీవీఎంసీ కళ్యాణ మండపంలో రాష్ట్రీయ పోషణ ముగింపు కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోన్2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎఫ్అర్ యు డాక్టర్ అనిత, యుపిహెచ్సి డాక్టర్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి గర్భిణులు జంక్ ఫుడ్స్ తీసుకోకూడదని, సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమములో భాగంగా 35 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఈలో స్థిరమైన పట్టణ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త మైలురాయి

**విశాఖపట్నం, అక్టోబర్ 17 (ప్రభాతవార్త**




ఎన్ఎస్ఇ,ఎస్ఎంసిగ్రీన్ మునిసిపల్ బాండ్ల పబ్లిక్ ఇష్యూ లిస్టింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుండి ఇతర కీలక సీనియర్ ప్రభుత్వ అధికారులు దక్షేష్ మావానీ, మేయర్, సూరత్ నగరం, ఆశిష్‌కుమార్ చౌహాన్ ,షాలిని అగర్వాల్, ఐఏఎస్, సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, డాక్టర్ విక్రాంత్ పాండే, ఐఏఎస్ ముఖ్యమంత్రి కార్యదర్శి గుర్జీత్ సింగ్ ధిల్లాన్, డాక్టర్ హరీష్ అహుజా, ఇష్యూయర్ రిలేషన్‌షిప్ అండ్ సస్టైనబిలిటీ హెడ్, ఎన్ఎస్ఇ, కృష్ణన్ అయ్యర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, పర్యావరణ వ్యవస్థ నుండి ఇతర ముఖ్య సీనియర్ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ జారీ ద్వారా సమీకరించబడిన నిధులు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే సామర్థ్యమున్న కీలక పట్టణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేటాయించబడతాయి 10 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ 6.3 మెగావాట్ల పవన విద్యుత్ సౌకర్యం; బిఆర్‌టిఎస్ కింద కోసాడ్‌లో ఇంటిగ్రేటెడ్ వ్యర్థాల ప్రాసెసింగ్ పట్టణ అభివృద్ధి; వరియావ్ వద్ద 250 జీరోలిక్విడ్ డిశ్చార్జ్ నీటి శుద్ధి కర్మాగారం; రాండర్ నీటి శుద్ధి కర్మాగారాన్ని అధునాతన వడపోతతో 160కి అప్‌గ్రేడ్ చేయడం 400 ఎం.ఎల్.డి ముడి నీటి తీసుకునే వ్యవస్థతో పాటు అనుబంధ ప్రసార మౌలిక సదుపాయాలు ఇవన్నీ క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్ యొక్క అంతర్జాతీయ గ్రీన్ సర్టిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ కింద ధృవీకరించబడ్డాయి.

## జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 28 వినతులు

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు

**విశాఖపట్నం అక్టోబర్ 17, (ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ లో 28 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న శిబిళిళీ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించే2దుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/18/2025 12:28 AM Page 1






## మండల సివిల్ సప్లైస్ గోడౌన్ సూపరింటెండెంట్‌గా శాంతకుమారి

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో ఉన్న మండల స్థాయి సివిల్ సప్లైస్ గోడౌన్ సూపరింటెండెంట్ గా రాజవొమ్మంగి రెవిన్యూ ఇన్ స్పెక్టర్ శాంతకుమారిని శుక్రవారం నియమించడం జరిగిందని తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. ఇప్పటి వరకూ జి. సి. సి ఉద్యోగి ఆర్. శ్రీనివాసరావు విధులను నిర్వహించారు. 29 హాస్టల్స్, 30 డిపోలు పరిధిలో 15, 796 రేషన్ కార్డులకు సకాలంలో నిత్యావసర రేషన్ వస్తువులు రవాణా, పర్యవేక్షణ విధులను శాంతకుమారి నిర్వహిస్తారని తహసీల్దారు అన్నారు.

## రాజవొమ్మంగిలో జస్టిస్ గవాయి దాడికి నిరసన

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో యం. ఆర్. పి. ఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేశారు. అనంతరం రాజవొమ్మంగి తహసీల్దారు అల్లు సత్యనారాయణకు వినతిపత్రంను ఇచ్చారు. దళితులపై అగ్రకుల అహంకారంతో ఈదాడి జరిగిందని, తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుజ్జి వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దాడ నూకరాజు, అయినవల్లి కొండబాబు, కొత్తల బాబ్జి, భారీగా యం. ఆర్. పి. ఎస్ యువకులు, సభ్యులు పాల్గొన్నారు.

## చింతూరు ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం

**చింతూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



చింతూరు లోని ఆశ్రమ బాలిక ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. చింతూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి. జయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 మరియు బాలికలకు సంబంధించిన హక్కులు, భద్రత మరియు సంక్షేమం కోసం అమలవుతున్న చట్టాల పై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం 2012 పిల్లల పై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం, 18 సంవత్సరాలు కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను లైంగిక దుర్వినియోగం మరియు దోపిడీ నుండి రక్షిస్తుందని మరియు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై కూడా బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ శ్రీనివాస్ దొర మాట్లాడుతూ బాలికలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అందరూ ఉన్నత స్థాయిలో ఉండేవిధంగా కష్టపడి చదవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ, పాఠశాల సిబ్బంది, మరియు ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**అరకులోయ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



అరకులోయ కంఠంబొంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకులోయ టౌన్ ఎంపీటీసీ దురియా ఆనంద్ మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకే ఐక్యరాజ్యసమితి బాలికల దినోత్సవాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహం)పై వివక్షతపై అవగాహన పెంచడమే లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ భారతి రత్నం మాట్లాడుతూ బాలికల సమానత్వం, విద్యాహక్కులు, లింగ వివక్ష నిర్మూలన వంటి వాటిపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల సమాజంలో ఇంకా కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రత లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు అవగాహన అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఒ లక్ష్మి లావణ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎస్. దినేష్ కుమార్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

**పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త**



ప్రజా సేవలో అంకితభావం, పరిపాలనలో పారదర్శకత, ఆవిష్కరణాత్మక కార్యక్రమాల అమలు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్‌కి విశిష్ట గౌరవం దక్కింది. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయన కర్మయోగి ఉత్తమ ప్రదర్శన అవార్డు కి ఎంపిక కావడం జిల్లా వాసుల గర్వకారణం. జిల్లా పరిపాలనలో పలు విభాగాల్లో దినేష్ కుమార్ చేపట్టిన వినూత్న చర్యలు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో పాలన, విద్యా-ఆరోగ్య రంగాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, పౌరసౌకర్యాల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది.

## డిఎంహెచ్ఓ డా.డి కృష్ణమూర్తి నాయక్ బాధ్యతలు స్వీకరణ

**పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త**



ప్రిన్సిపాల్ సెక్రెటరీ సౌరబ్ గౌర్ ప్రజా ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఈరోజు పదవి బాధ్యతలు చేపట్టినట్లు డా. డి కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ 24 గంటలు గిరిజన ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తానని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు మర్యాద పూర్వకంగా మెరుగైన సకాలంలో చికిత్సలు అందించాలని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు మరియు సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ఫోన్ నంబర్ 7671868055 తో తమకు నేరుగా మాట్లాడి తెలపాలని సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగునని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఆకర్షణగా మారింది

**పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ మరియు మార్కెట్ చేయడానికి ఒక ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయబడింది. కార్యక్రమం లో రైతులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రైతు సాధికార సంస్థ సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన కూరగాయలు, పప్పుధాన్యాలు మరియు ఇతర ఆహార పదార్థాలను స్టాల్‌లో విక్రయించారు. పద్ధతిలో పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేయడంలో ప్రజలు అధికంగా ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఏడీ ప్రభాకర రావు, వెలుగు సంస్థ ఏపీడీ మురళి ఏపీఎం చిన్నారావు సందర్శించి రైతులతో మాట్లాడి స్వయంగా ప్రకృతి ఉత్పత్తులను కొనుగోలు చేశారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు సిఐ హిమగిరి అవగాహన

**అరకులోయ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమగిరి సైబర్ నేరాలపై విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థినీలతో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో ఇండక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఎవరు కూడా మోసపోవద్దని, సైబర్ నెరగాళ్లు అనేక లింకులు, వాట్సాప్ మెసేజ్‌లు, టెక్స్ట్ మెసేజ్ లు ఇలా అనేక రకాలుగా ఫోన్ లో మెసేజ్ లు పంపిస్తుంటారని, అలాంటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. నాటుసారా, గంజాయి లాంటి చెడు వ్యాసనులకు దూరంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ కళాశాలలో ఉన్న ఈగల్ టీం నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని, విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ మంచి మార్గంలో నడుచుకోవాలి అన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో సీఐ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులతో కలిసి మొక్కను నాటారు. ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 186 అర్జీలు

**పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త**



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 186 వినతులు వచ్చాయి. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐ టి డి ఏ పి ఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు.

## అమ్మ వారి ఆలయంలో అన్నసమారాధన

**పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక శాతం సుదీర ప్రాంతాల నుంచి వచ్చి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులు వచ్చినటువంటి భక్తులు ఆలయ అభివృద్ధికి మరియు అన్న సమారాధన కొరకు ఇచ్చినటువంటి నగదుకి కచ్చితంగా రసీదు పొందాలని భక్తుడిచ్చినటువంటి ప్రతి రూపాయి అమ్మవారి సన్నిధిలో చేరాలని ప్రధాన కార్యదర్శి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు మైక్ ద్వారా ప్రసారం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కీల్లు కోటీబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

**పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**




శానిటేషన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు కొత్త ఆసుపత్రిలో నిరస నకార్యక్రమం శుక్రవారం కార్మికులు చేపట్టారు. శానిటేషన్ కార్మికులకు 2024 నవంబర్ నెలలో పెంచిన కొత్త వేతన జి ఓ (18600) వెంటనే అమలు చేసి,ఏరియర్స్ చెల్లించాలని, డ్యూటీ ఛార్ట్ ఇవ్వాలని,,ఈ పీ ఎఫ్ ఎఫ్ ఎస్ ఐ సరిచేయలని జీతం తో ముడి పెట్టిన ఎఫ్ అర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతినెలా మొదటి వారం లో జీతాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, డ్యూటీ ఛార్ట్ ఇవ్వాలని,, అక్టోబర్ 21 వ తేదీ లోపు సమస్య పరిస్కారం చెయ్యపోతే సమ్మె చేపడతామని శానిటేషన్ గౌరవ అధ్యక్షులు ఎల్.. సుందరరావు, కొత్త ఆసుపత్రి,మెడికల్ కాలేజీ కార్మికులు రత్నాలమ్మ,సుజాత, పుణ్యవతి, రాజేశ్వరి, భూషణ్, చిట్టిబాబు, లక్మన్ హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పాడేరు ఏ ఎస్ ఐ సత్యనారాయణకు ఆర్ధిక సహాయం

**పాడేరు,అక్టోబర్17, ప్రభాతవార్త**



ఆరోగ్యం బాగోలేని కారణంగా కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పాడేరు డిసిఆర్బి లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ పి.సత్యనారాయణను శక్తి పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు బ్యాచ్ మేట్స్ శుక్రవారం కేర్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆ పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా చెక్ అందజేశారు. ఈ కార్యక్రమం లో శక్తి పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు సాయిబాబా,వెంకటేష్, పూర్ణచంద్రరావు , రామారావు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అప్రమత్తంగా ఉండాలి..

### - ఏ.పి.ఎస్.పి కమాండెంట్ నాగేంద్ర

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**



శాంతి భద్రతలు పరిరక్షణలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కాకినాడ ఏ. పి. ఎస్. పి మూడో బెటాలియెన్ కమాండెంట్ నాగేంద్ర సూచించారు. శుక్రవారం జడ్డంగి పోలీస్ స్టేషన్ లో ఏ. పి.ఎస్. పి మూడో బెటాలియెన్ నిర్వహిస్తున్న విధులను ఆయన తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు విధులను నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. వంటశాల, టాయిలెట్లు ప్రతీ దానిని చూసి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. మావోయిస్టులు సమాచారంపై జడ్డంగి ఎస్. ఐ చినబాబును అడగటం జరిగింది. ఏడాదికి ఒకసారి తనిఖీలను చేయడం జరుగుతుందని నాగేంద్ర ప్రభాతవార్తతో అన్నారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ నాగేంద్ర, ఆఫీస్ కమాండెంట్ జి. వి. రవికుమార్, సివిల్ పోలీసులు హెచ్. సి శాస్త్రి, ప్రసాద్ రెడ్డి, ఏ.పి.ఎస్.పి పోలీసులు పాల్గొన్నారు.

## పోషకఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి: సి.డి.పి.ఓ సుజాత

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త**



పోషక విలువలు గల ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని రాజవొమ్మంగి సి. డి. పి. ఓ సుజాత అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద పోషణ్ మహా మండల స్థాయి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సుజాత మాట్లాడుతూ బాలికలు, మహిళల హక్కులను ప్రతీ విద్యార్థినీ తెలుసుకోవాలన్నారు. కిషోర బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం తల్లి బిడ్డకు సురక్షితమని హెచ్. వి రమాబాయి అన్నారు. పోషకాహార వస్తువులు, ఆకు కూరలు, కూరగాయలు స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. వివిధ రకాల వస్తువులు తో రూపొందించిన పోషణ్ మహా చిత్రాలు ఆకర్షణగా నిలిచాయి. పోషణ్ మహా డెమో మధ్యలో నిలబడి ఫొటోలు తీసుకొన్నారు. బాలలు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాల విద్యార్థినులకు హెచ్. యం. లు నాగసుశీల, ఆదిలక్ష్మీ బహుమతులను అందించారు. అనంతరం శ్రీమంతాలను చేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సి. డి. పి. ఓ సుజాత, సూపర్ వైజర్ అమ్మిరాజు, హెచ్. వి. రమాబాయి, హెచ్. యం. లు ఆదిలక్ష్మీ, నాగ సుశీల, అంగన్వాడీ వర్కర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 17, ప్రభాతవార్త**



జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలో పంచాయతీలకు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధులు దేవునియొగం పై రాష్ట్ర జానపద కలలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ వంపురు గంగులయ్య మరియు జిల్లా కలెక్టర్ కి గ్రామస్తులు ఫిర్యాదు. నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనదని సంకాడ జనసేన అధ్యక్షులు ఉలాం ఈశ్వర్ రావు అన్నారు. గ్రామ అభివృద్ధికి ఖర్చు పెట్టవలసిన ఆర్థిక నిధులను దుర్వినియోగం చేయడం సబబు కాదని ఇలా చేయడంవల్ల గ్రామానికి ఎటువంటి అభివృద్ధి జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, జనసేన నాయకులు ఇంటి రాజబాబు మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జిగా అప్పలస్వామి బాధ్యతలు స్వీకరణ

**అరకులోయ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



అరకులోయ ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్చార్జిగా ఎస్ అప్పలస్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు స్థానిక ఇన్చార్జి తహసీల్దార్ మత్స్య రాజు సమక్షం లో అప్పలస్వామి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, అరకులోయ, డుంబ్రి గుడ మండలాల్లో ఉన్న డిపోలు వసతి గృహాలకు సివిల్ సప్లై సరుకులను సక్రమంగా అందజేస్తానని చెప్పారు. ఆన్లైన్ రికార్డు ప్రకారం సరుకులను తనకు అప్పగించడం జరిగిందని తెలిపారు. కాగా అప్పలస్వామి గతంలో పాడేరు డిఎస్ఓ కార్యాలయం లో పనిచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శంకర్రావు, వీఆర్వో కళ్యాణ్, సీనియర్ అసిస్టెంట్ మహదేవ్, ఎమ్మెల్సీ పాయింట్ మాజీ ఇంచార్జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎల్టీఆర్,నాల చట్టాల్ని ఉల్లంఘించారు..!

### - ఆదివాసీపార్టీ,ఆదివాసీ జెఏసి నేతల ధ్వజం

**కొయ్యూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరులో ఎల్టీఆర్,నాల చట్టాల్ని ఉల్లంఘించారని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు ధ్వజమెత్తారు. మండలంలోని కొయ్యూరుకి వలస వచ్చి నివాసం ఉన్న గిరిజనేతరుడైన కాపు కులస్తుడు మేడిబోయిన భద్రరావు గ్రామంలో గల చక్రమాన్యాన్ని (గ్రామంలో వండ్రింగికి బహుమానంగా ఇచ్చే భూమి)ఆక్రమించి తన అల్లుడు ఆదివాసీయైన ఉపాధ్యాయుడు ఉల్లి నాగరాజుకు కట్నంగా ఇవ్వడం జరిగిందని గ్రామానికి చెందిన వంజరి శంకురమ్మ జిల్లాకలెక్టర్ కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేయాలని తహశీల్దార్ కు ఆదేశించారన్నారు. డిటి కుమార్ స్వామి విచారణ జరుపుతున్న సమయంలో నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఫిర్యాదుదారురాలు వంజరి శంకురమ్మ మాట్లాడుతూ వేప సత్యనారాయణ అనే వడ్రంగి గ్రామంలో రైతులకు కావాల్సిన నాగల్లు,వ్యవసాయ పనిముట్లు, గృహాలకు కావాల్సిన తలుపులు,కిటికీలు వంటివి చేసేవాడని,వాటికి బహుమానంగా ఆ వడ్రంగి కి పల్లం భూమి 2.25 ఎకరాలు, మెట్టు భూమి 0.22 సెంట్లు ఇవ్వడం జరిగిందన్నారు.మేడిబోయిన భద్రరావు కుమార్లు వీర వెంకట సత్యనారాయణ, చక్ర రావులు మాట్లాడుతూ గిరిజనేతరుడైన వేప సత్యనారాయణ అనే వ్యక్తి వడ్రంగి కాదని బ్రాహ్మణుడని,ఆయన దగ్గర 1965లో కొనుక్కున్నామని,చక్రమాన్యం కాదని,చక్రధర్రావు భూమి కనుక చక్రమాన్యం అంటున్నారని, ఆ భూమిని తమ చెల్లిని పెళ్లి చేసుకున్న గిరిజనుడైన ఉల్లి నాగరాజుకు కట్నంగా ఇవ్వడం జరిగిందని,కులం కూడా చూడకుండా మా చెల్లిని ఇచ్చామని వివాదాస్పద వ్యాఖ్యలు చేసారన్నారు

## డోలి మోతలతో గిరిజనులు ఐటీడీఏకు ర్యాలీ

**హుకుంపేట, అక్టోబరు 17, ప్రభాతవార్త**



హుకుంపేట మండలం లోని, డల్లా పల్లి నుండి గుమ్మడి గుంట, మీదుగాచీకుమద్దుల వరకు మంజూరురైన తారు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ వంద లాదిమంది గిరిజనులు ప్రభుత్వ జూనియర్ కాలెజి గ్రౌండు నుండి సినిమా హాల్ సెంటర్ మీదుగా ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ డోలి మోతల తో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడు తూ డల్లా పల్లి నుండి గుమ్మడి గుంట మీదుగా చీకుమద్దుల వరకు ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం లో తారు రోడ్డు రూ 3కోట్ల తో మంజూరై మూడేళ్లయిందని తారు రోడ్డు వెయ్యడం మరిచారన్నారు. వర్ష కాలం వస్తే రోడ్లు బురద మయంగామారీ, అత్యవసర సమయాల్లోఅంబులెన్సు కూడ రావటం లేదన్నారు. రెండు నెలల క్రితంపిడుగు పాటు తొ గిరిజను లకు, పశువుల కు ప్రమాదం వాటిల్లితే డోలి మోతల తో తరలించమన్నారు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభం చేయాలని. డిమాండ్ చేశారు. అనంతరం. ఐటీడీఏ కు చేరుకుని పి ఓ. తిరుమణి శ్రీ పూజ కు వినతిపత్రం అందించగా స్పందించిన పీ ఓ. ఐదు రోజు ల్లోచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీకుమద్దుల మాజీ ఎంపీటీసీకొర్ర మత్స్య రాజు, సర్పంచ్ లు సూకూరు బొంజన్న దొర, సోకెలి కృష్ణా రావు, మాజీ సర్పంచ్ సూడిపల్లి లక్ష్మీ ప్రమీల,వైస్ సర్పంచ్ ఉత్రన్న, ఆదివాసీసేన జిల్లా కన్వీనర్ సీ హెచ్ రాజు బాబు, వార్డు మెంబర్‌లు గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు..!: సీఐ శ్రీనివాసరావు

**కొయ్యూరు,అక్టోబర్17, ప్రభాతవార్త**



దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయం కోసం అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, లేదంటే చర్యలు తప్పవని సీఐ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు. అక్రమంగా, అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణాసంచా విక్రయదారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపవచ్చునని సీఐ శ్రీనివాసరావు వివరించారు.

## మండలంలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం..

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 17 ప్రభాతవార్త**



మండలంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల స్థాయి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రింతాడ ఆశ్రమ పాఠశాల లో మీటింగ్, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడంతోపాటు మండలం నుండి సూపర్ 50 కి ఎంపికైన నలుగురు విద్యార్థినిలు (గబ్బడ మోనిక, కిముడు బిందు శ్రీ, గేమిలి సుందరి, గూడెపు విజయ్ కుమారి) లను సత్కరించటం జరిగింది. ఎం.పీ.డీ.వో రమణబాబు, ఎం.ఆర్.ఓ అన్నాజీ రావు, ఎస్.ఐ సురేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో బాలికలు ఉత్తమ స్థాయికి ఎలా ముందుకు వెళ్లాలో అనే అంశాలపై అవగాహన కల్పించి వారిలో మనోధైర్యాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం పల్లవి ,ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్స్ డి.వలసమ్మ, డి.మోహిని, ఎల్.ఎస్ మాలతి దేవి అంగన్వాడి కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్డీఓ గా లోకేశ్వరరావు భాధ్యతలు స్వీకరణ

**పాడేరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పాడేరు రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్డీవో) ఎఫ్ఏసిగా పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ ప్రభుత్వం ఇటీవల బదిలీ చేసింది.ఐతే పాడేరు ఐ ఎ ఎస్ అధికారి నే నియమించాల్సి ఉండగా ఎఫ్ ఏ సి గా భాధ్యతలు ఎస్ డి సి కి అప్పగిస్తూ ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేయడంతో లోకేశ్వరరావు ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించారు.భాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ కు కార్యాలయం పరిపాలనాధికారి, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/18/2025 12:28 AM Page 1






## బాలికలు అన్నిరంగాల్లో ఉన్నతిగా నిలవాలి

**గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త**



బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ప్రజా ప్రతినిధులు అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఐకెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలికల ఉన్నతిపై నాయకులు సంగించారు. ప్రస్తుత ఆధునిక యుగంలో బాలబాలికల మధ్య వ్యత్యాసం లేదని అన్ని రంగాల్లో ఉత్తమ శిఖరాలను అధిరోహించే అవకాశాలు ఉన్నాయన్నారు. బాలికలతోనే మార్పు అని.. రండి ముందుకు సాగుదాం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, ఏపిఎం కరుణానిధి, ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీ గౌరీ, అంగన్వాడీ సూపర్వైజర్లు, సిబ్బంది, పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## వెల్ బేబీ షో నిర్వహించిన సిడిపిఓ మంగతాయారు

**చోడవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



చోడవరం మండలం గోవాడ హైస్కూల్లో పోషక ఆహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించారు ఎంపికైన బేబీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మంగతాయారు మాట్లాడుతూ బలవర్ధకమైన ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో వివరించారు గర్భిణీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహారపు అలవాట్లను క్షుణ్ణంగా వివరించారు కార్యక్రమంలో అంగనవాడి సూపర్వైజర్లు డి శ్రీదేవి, పీవీ రత్నం, బి శాంతిప్రియ, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే వార్డెన్ సరోజినీ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, చోడవరం, వెంకన్నపాలెం, గవరవరం సెక్టార్ లో ఉన్న అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## చలో రాజయ్యపేట కార్యక్రమం జయప్రదం చేయండి

### : వైకాపా రాష్ట్ర నేత “వీసం“

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ ప్రతిపాదన రద్దు చేసుకోవాలని కోరుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత ధర్నాకు మద్దతు తెలిపేందుకు ఈనెల 22వ తేదీన చలో రాజయ్యపేట కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ చెప్పారు. నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మత్స్యకారులకు మద్దతు తెలిపేందుకు బుధవారం అనకాపల్లి జిల్లా వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ నాయకత్వంలో రాజయ్యపేట మత్స్యకారులకు బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా చేస్తున్ననిరసన దీక్ష కు మద్దతుగా చలో రాజయ్యపేట కార్యక్రమం లో పాల్గొనేందుకు మాజీ మంత్రి, శాసన మండల ప్రతిపక్ష నే తబొత్స సత్య నారాయణ తో పాటు మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, కరణం ధర్మశ్రీ , బొడ్డేడప్రసాద్ , కంబాల జోగులు రానున్నారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మండల పార్టీ నాయకులు అయినంపూడి బంగారురాజు, వెలగ ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు ,గంటా తిరుపతిరావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి హరిబాబు, కొలనాటి బుజ్జి, పిక్కి తాతయ్యలు, తల్లా భార్గవ్, వెదుళ్ళ రమణ, గొర్ల గోవిందు, తోట సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## గాంధీగ్రాంలో కొత్త దందా

### - విద్యుత్ కనెక్షన్ ఇప్పిస్తామని డబ్బులు వసూలు?
### - మోసపోవద్దు అంటున్న పంచాయతి

**చోడవరం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



చోడవరం మండలం గాంధీగ్రాంలో చిరు వ్యాపారుల నుంచి విద్యుత్తు కనెక్షన్ ఇప్పిస్తామని ఒక ముఠా డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. బి ఎన్ రోడ్డులో ఆర్ అండ్ బి రోడ్డు పక్కన చిల్లర వ్యాపారులు చిన్న చిన్న బడ్డీలు పెట్టుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని భార్య బిడ్డల్ని పోషించుకుంటున్నారు.. గతంలో కరెంటు ఉన్నప్పటికీ రోడ్డు విస్తరణ ఉంటుందని కరెంటు మీటర్లు తొలగించారు. అప్పటినుంచి వారంతా కరెంటు లేకుండానే వారి వ్యాపారాలు చేసుకుంటున్నారు. కానీ తాజాగా కొంతమంది వ్యక్తులు గ్రూపు గా ఏర్పడి మీకు కరెంటు ఇప్పిస్తానని అవసరమైతే పంచాయతీ నుండి టాక్స్ రసీదు, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తామని నమ్మబలికి ఒక్కక్కరి దగ్గరనుండి సుమారు 3000 వేలు రూపాయలు పైచిలుకు వసూళ్లు చేస్తున్నట్లు బోగట్టా..?? పాపం అక్కడ బతికే వారికి తెలియదు ఆర్ అండ్ బి రోడ్డు స్థలంలో ఉండే షాపులకు పంచాయతీ టాక్స్ ఉండదని, పంచాయతీ లో ఉన్న గ్రామ కంఠం స్థలాలకు మాత్రమే పంచాయితీ పన్ను రూపంలో వసూలు చేస్తుంది. పంచాయతీ పేరుతో ఎవరైనా మీదగ్గరకు వచ్చి వసూలు చేస్తే జాగ్రత్త వహించండి మోసపోకండి అని గ్రామపంచాయతీ హెచ్చరిస్తుంది. పంచాయతీకి కేవలం రైతు బజార్ లేక సంత ఉన్నట్లు అయితే జిల్లా పంచాయతీ అధికారి పర్మిషన్ తీసుకొని ..పబ్లిక్ ఆక్షన్ (వేలం పాట) వేసి ఆశీలు వసూలు చేసే అధికారం మాత్రమే పంచాయతీకి ఉంటాది. కాబట్టి పంచాయతీ పేరుతో ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

## పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం: ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



జిల్లా పోలీస్ సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపర మరియు శాఖాపరమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే క్రమంలో పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం. ప్రతి పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వ్యక్తిగతంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటాం. ప్రతి విజ్ఞాపనను సానుకూలంగా పరిశీలించి, సమస్య పరిష్కారం వరకు పర్యవేక్షిస్తాను. అందరు సిబ్బంది నిర్మొహమాటంగా తమ సమస్యలను తెలియజేయాలి" అని తెలిపారు. వెల్ఫేర్ డే లో భాగంగా ఎస్పీ తన చాంబర్‌లో సిబ్బందిని వ్యక్తిగతంగా పిలిపించి, వారి అభ్యర్థనలను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖాధికారులను ఆదేశించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ సిబ్బందికి మరింత అనుకూల వాతావరణం కల్పించేందుకు, ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - ఉద్యోగుల గ్రీవెన్స్ 11 అర్జీలు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

**అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డి ఆర్వో వై. సత్యన్నారాయణ రావు ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువురు ఉద్యోగులు హాజరై వారి వ్యక్తిగత సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈ ప్రత్యేక గ్రీవెన్స్ లో 11 మంది ఉద్యోగులు వారి వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూ శాఖ వి 3, వైద్య ఆరోగ్య శాఖవి 2, ఖజానా శాఖ, గ్రామీణ అభివృద్ధి, సర్వే మరియు ల్యాండ్ సెటిల్మెంట్, విద్యా శాఖ, వెనుకబడిన తరగతులశాఖ, మునిసిపల్ శాఖల ఉద్యోగులు ఒకొక్కటి చొప్పున అర్జీలు అందించారు.

## నేడు, రేపు అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్: కలెక్టర్ విజయకృష్ణన్

**అనకాపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమంలో భాగంగా, అనకాపల్లిలోని జిఎన్‌టి రోడ్ (మెయిన్ రోడ్)లో "అనకాపల్లి షాపింగ్ ఫెస్టివల్" అక్టోబర్ 18 మరియు 19 తేదీలలో సాయంత్రం 6.00 గంటల నుండి 9.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. తాజాగా తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, వినియోగదారుల్లో సరైన అవగాహన కల్పించడం, అలాగే చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, గృహాల కోసం లభించే పొదుపుల గురించి స్పష్టతనివ్వడం ఈ ప్రచార లక్ష్యమని ఆమె తెలిపారు.

## 63వ రోజుకు చేరిన నగర కీర్తన

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష జన్మ దినోత్సవ వేడుకలు లో భాగంగా స్వామి వారి ఆశీస్సులతో, శుక్రవారం 63 వ రోజు నగర సంకీర్తన, సాయి గాయత్రి, అష్టోత్తర శతనామావళి పూజ సాయి రాం లిఖిత నామ జపము మంగళ హారతి తో నక్కపల్లి కొత్త తాళ్ళ రాజు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని భజన మండలి ఘనంగా నిర్వహించింది.

## ఘనంగా ముగిసిన పోషక మహోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం గురువారం కార్యాలయం వద్ద ఘనంగా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు ప్రోత్సహించాలని, ఆరోగ్యకరమైన జీవితం అలవాటు చేయాలని, అందుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి తో పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షులు మునిషా బేగం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, అదేవిధంగా చిన్న వయసు నుంచి పిల్లల్ని తీర్చిదిద్దడములో అంగన్వాడీ కార్యకర్తల పాత్ర ముఖ్యమైందని అన్నారు. ఈ మేరకు 12 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల తోపాటు చిన్నారులకు అన్న ప్రసన్నం కార్యక్రమం నిర్వహించారు. తరువాత వివిధ రకాల పోషకాహార పదార్థాల స్టాల్ లను నాయకులు, తల్లులు వీక్షించారు అంగన్వాడీ పిఓ సూపర్వైజర్లు కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలోని మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తదితరులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్టుచేయాలి

**చోడవరం అక్టోబర్ 17, ప్రభాతవార్త**



సుప్రీం కోర్టు జడ్జి పై జరిగిన దాడి వెనుక ఉన్న శక్తులకు గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యలక మల్లిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం చోడవరం ఎమ్మార్వో కార్యాలయం వద్ద వారు నిరసన తెలిపారు. అనంతరం చోడవరం తాహసిల్దార్ రామారావుకి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ప్రజాస్వామికి వాదులుగా గుర్తించబడ్డ సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలనీ,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గిచార్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యలక మల్లి బాబు ఎంఈఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నకడేలా వెంకట్రావు, కంటి పాము రాజు ఎలక రాజు కంటిపాము కోటేశ్వరరావు ఎలక రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆటలతోనే శారీరక, మానసిక దృఢత్వం

**మాకవరపాలెం అక్టోబర్ 17 ప్రభాతవార్త**



ఆటలు వలన విద్యార్థులలో శారీరిక దాడుర్యంతో పాటు మానసిక వికాసం వృద్ధి చెందుతుందని ఎంపీపీ రుత్తల సర్వేశ్వరరావు (సర్వం) అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడల పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థిలకు క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ బి. వెంకటరమణ మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులలో శారీరక దృఢత్వంతో పాటు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చాయిసుదా, వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మీ, ఉపసర్పంచ్ మాకవరపాలెం లాలం రాము, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, స్కూల్ కమిటీ చైర్మన్, పెద్దలు ఆర్ వై పాత్రుడు, పెట్ల భద్రాచలం దుబాసి వెంకట గిరి, రాంబాబు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గొడిచర్ల పిఎసిఎస్ పరిధిలో అప్పు తీసుకుని మరణించిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం భాగంగా నలుగురు బాధ్యత కుటుంబాలకు 75000 ఇన్సూరెన్స్ చెక్కులను సొసైటీ అధ్యక్షులు దార్ల కృష్ణ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,వెలగా శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జనసేన మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్ ,నల్లల రత్నాజీ, డైరెక్టర్లు ప్రగడ బుజ్జి, గోవిందు, సంఘ కార్యదర్శి కురందాసు సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఫణిగిరి ప్రదక్షణపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



నియోజకవర్గ రాంబిల్లి మండలం పంచదార గ్రామంలో మహా పుణ్యక్షేత్రమైన పంచదారల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయం నవంబర్ 5వ తేదీ జరగబోవు ఫనిగిరి ప్రదక్షణ కోసం శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దేవాలయ అధికారులు, స్థానిక కూటమి నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అతి ప్రాచీన దేవాలయ కనిగిరి ప్రదక్షణ జరిగే మార్గంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించేందుకు ఏ ఏర్పాట్లు చేస్తున్నారని, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో బందోబస్తు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే విధంగా తగు సూచనలు సూచించారు. ఫణిగిరి ప్రదక్షణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనున్నందున రూట్ మ్యాప్ ను పరిశీలించారు, మార్గమధ్యంలో తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్యం, ట్రాఫిక్, కూటమి నాయకులు అంతా దగ్గరుండి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. సుమారు రెండు లక్షల మంది హాజరుకానున్న ఈ పనిగిరి ప్రదర్శన రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో అధికారులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మండల స్థాయి ఆటల పోటీలు

**ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మండల స్థాయి క్రీడాకారులు ఎంపిక శుక్రవారం పట్టణములో గల కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రామాకుమారి, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విజ్ఞానాన్ని కూడా పెంపొందిస్తాయని అన్నారు, క్రీడాకారులు ముఖ్యంగా గెలుపోవటములతో సంబంధం లేకుండా తమలో ఉన్న ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు రాజు మాట్లాడుతూ మండలంలోని 11 పాఠశాలలో నుండి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు తెలిపారు. వీరిలోనే మంచి ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోని విద్యా కమిటీ చైర్మన్ కొటారు కళావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవి రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, మూర్తి, నానాజీ, సూర్య ప్రకాష్, ఇందిర, విజయ, పాల్గొన్నారు.

## ఉమా ధర్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



నియోజకవర్గం రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో గల మహా పుణ్యక్షేత్రమైన పంచదారుల శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామిని శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కూటమి నాయకులు స్వామివారి ప్రసాదం చిత్రపటం ఎమ్మెల్యేకు అందజేశారు.

## జమ్మవరంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండలంలో కసిమీ పంచాయితీ జమ్మవరం గ్రామానికి 20 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని కసిమి పంచాయతీ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కవల మహేష్ తెలిపారు. ఈ ట్యాంక్ నిర్మాణంతో జమ్మవరం గ్రామంలో ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఎప్పటినుంచో తాగునీరుకి ఇబ్బందులు పడుతున్నామని స్పీకర్ చొరవతో మంచినీటి ట్యాంక్ మంజూరై నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అన్నారు. 20 లక్షల రూపాయలతో నిర్మించే పదివేల లీటర్ల సామర్థం గల ట్యాంకు పూర్తయి ఇంటింటికి తాగునీటి తాగునీరు అందుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి స్వరూప రాణి, టిడిపి నాయకులు జి బాబురావు, బూత్ కన్వీనర్ ఈ బుచ్చిబాబు, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు ఏ మోహన్, పంచాయతీ కార్యదర్శి కే సాయి, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా తరగతులు

**గొలుగొండ అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా అదనపు నిధులను సమీకరించుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. పంచాయతీలకు అదనపునిధులు సమకూర్పు పై సర్పంచ్, కార్యదర్శుల రెండు రోజుల శిక్షణ తరగతులు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులలో ఇన్చార్జి ఎంపిడిఓ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పంచాయతీలకు సమకూర్చే నిధులు, గ్రామపంచాయతీలో ఉన్న వనరులు ద్వారా అదనపు నిధులను సమీకరించే విధంగా స్థానిక వనరులను గుర్తించాలన్నారు. ఇందుకు ఆయా గ్రామ పంచాయతీల భౌగోళిక మౌలిక పరిస్థితులు, ప్రభుత్వ భూములు, క్వారీలు, ప్రభుత్వ స్థలాలు అద్దెకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం పంచాయతీలకు చేకూరుతుందన్నారు. ఇందుకు అనుగుణంగానే ప్రణాళిక సిద్ధం చేసి తగిన ఆదాయ వనరులను సృష్టించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేశ్వరరావు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితను విమర్శిస్తే ఊరుకునేది లేదు:

### - టిడిపి నాయకులు..

### మాజీ ఎమ్మెల్యే చెంగల చేసిన వ్యాఖ్యలను ఖండించిన “కొప్పిశెట్టి“

**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్రహోంమంత్రి అనితపై మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు చేసిన వ్యాఖ్యలపై పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు పార్టీ వర్గాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల రాజయ్యపేట వద్ద మత్స్యకారులు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరంలో వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు హోంమంత్రి అనితను అసభ్య పదజాలంతో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.నిన్ను నమ్మి ఎమ్మెల్యేని చేసిన తెలుగుదేశం పార్టీని,నాయకులను,కార్యకర్తలను విస్మరించి వైసీపీలో చేరిన నువ్వు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మత్స్యకారులను అడ్డుపెట్టుకొని మీలాగా హోం మంత్రి అనిత వ్యవహరించలేదని. మత్స్యకారుల అభివృద్ధికి హోం మంత్రి అనిత,కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెంకటేష్ స్పష్టం చేశారు.మత్స్యకారులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి రాజకీయరంగు పులమడం ఎంతవరకు న్యాయబద్ధమని ప్రశ్నించారు. హోం మంత్రి అనితపై అవ్వాకులు చవ్వాకులు మాట్లాడితే ఊరుకోబమని వెంకటేష్ తో పాటు పార్టీ శ్రేణులు కూటమి నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని చెంగల వెంకటరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,మాజీ జడ్పీటీసీ కురందాసు నూకరాజు, జనసేన అధ్యక్షులు వెలగా సుధాకర్ ,వైబోయిన వెంకట రమణ ,మండల మహిళా అధ్యక్షురాలు ,సర్పంచ్ మున్నిషా బేగం,ప్రగఢ బుజ్జి,నల్లల రత్నాజీ, నారాయణరావు, రమణ, బద్రి తదితరులు ఉన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి

మెరకముడిదాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

దీపావళి పండగ సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా మందుగొండు సామాగ్రి బాణా సంచా, అమ్మ కూడదని బుధ రాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ తెలిపారు. అనుమాన వచ్చిన షాపుల్లో తనిఖీ కూడా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎక్కడైనా ప్రమాదకరమైన సంఘటనలు జరిగితే చట్టపర మైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంతటి వారైనా ప్రభుత్వా అనుమతులు పొంది మందు గుండు సామాగ్రి విక్రయానికి అర్హులని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవనిన్నారు.

## రైతులు విచక్షణారహితంగా ఎరువులు వినియోగించడం పంటలకు తీవ్ర నష్టం



పాచిపెంట, అక్టోబర్ 17, ప్రభాతవార్త

రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడినట్లయితే భూమి ఆరోగ్యంతో పాటు మనుషుల ఆరోగ్యంకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతి రావు రైతులకు సూచించారు. పెట్టుబడులు అధికం అవుతా యని అనవసరంగా కోట్ల సబ్సిడీ దుర్వినియోగం అవుతుందని కాబట్టి రైతులు సరిపడినంత ఎరువులు మాత్రమే వాడుకోవాలని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండలంలో ఆత్మ ఆధ్వర్యంలో మతుమూరు మరియు కూన బంధవలస గ్రామాలలో వరి మొక్కజొన్న మరియు పత్తి పంటలలో ఆధునిక వ్యవసాయఆధునిక వ్యవసాయ రైతులు గట్లపై ఇంటి పెరట్లో కూరగాయలు పండించాలని తిండి గింజలను పూర్తిగా ప్రకృతి సేద్య పద్ధతులలో పండించుకోవాలని సూచించారు .ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనగరం శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట మార్పిడి విధానాలు మరియు అంతర పంటల ద్వారా నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. రైతులు సాగు ఖర్చులు తగ్గించే దిశగా ఆలోచనలు చేయాలని సూచించారు. విజయనగరం వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త తేజేశ్వరరావు మాట్లాడుతూ ఎరువులను సకాలంలో సరియైన పద్ధతిలో సరిపడినంత మోతాదులో మాత్రమే వాడుకోవాలని పురుగుమందులను విచక్షణారహితంగా పిచికారి చేయకూడదని కలుపు మందులు వాడకంలో సరియైన సూచనలు పాటించాలని రైతులు వ్యాపార వేత్త స్థాయికి ఎదిగే విధంగా పంటల సరళిని మార్చుకుని వినూత్న పద్ధతిలో కొనసాగాలని తెలిపారు. అనంతరం రైతులకు కూరగాయల నారు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం వరిలో దోమ పోటును నివారించడానికి ఎలాంటి ఖర్చు లేకుండా సమర్థవంతంగా పనిచేసే తూటి కాడ కషాయాన్ని తయారు చేయించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు గోపాలకృష్ణ వేణు ప్రకృతి సేద్య సిఆర్పి తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ నుండి రక్షణ కల్పించండి

### మీసాల పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలంటూ ఎస్పీ కి పిర్యాదు

గరివిడి, అక్టోబర్17, ప్రభాతవార్త

మండలలోని కోనూరుకి చెందిన మీసాల సూర్యనారాయణ అనే వ్యక్తి నుండి తమకు రక్షణ కల్లించాలని, అలాగే ఆయన పై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ జిల్లా ఎస్పికి కోనూరుకి చెందిన అలమండ సత్యం,అలమండ నారాయణరావు అనే వ్యక్తులు పిర్యాదు చేశారు. పిర్యాదు ప్రతులను పాత్రికేయులకి అందించారు. పిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి.. కోనూరుకి చెందిన మీసాల సూర్యనారాయణ, ఆయన భార్య నాగమణి,కుమారుడు సాగర్ మరో ఇద్దరు కలసి తమ పై దాడికి పాల్పడ్డారు. గృహ నిర్బంధం చేశారు. ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నారు. దాడి లో తన నేత్రం చూపు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.వందకు ఫోన్ చేసిన అనంతపురం పోలీసులు వచ్చి గృహ నిర్బంధం నుండి విముక్తి పరిచారు. గాయపడ్డ తమకు చీపురుపల్లి నుండి విజయనగరం, అనంతరం విశాఖపట్నం కెజిహెచ్కి చికిత్స నిమిత్తం తరలించారు. రౌడీయిజంతో దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసిన సూర్యనారాయణ నుండి తమకు ప్రాణహాని ఉందని వారు తమ పిర్యాదు లో పేర్కొన్నారు. అలాగే గరివిడి పోలీసులు తమ నుండి తెల్ల కాగితం పై సంతకాలు తీసుకొని బెయిల్ పొందే కేసులు నమోదు చేశారని పిర్యాదు లో పేర్కొన్నారు.దాడికి పాల్పడ్డ మీసాల సూర్యనారాయణ తదితరులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి తమకు రక్షణ కల్పించాలని ఎస్ పి కిచ్చిన పిర్యాదు లో అలమండ సత్యం, నారాయణ రావులు కోరారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ పరీక్షకు ఉపయుక్తం కె.ఎస్.బుక్లెట్

గరివిడి అక్టోబర్,17 ప్రభాత వార్త



నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ పరీక్షల్లో అత్యధిక మార్కుల సాధనకు మాజీ ఎమ్మెల్సీ ,విద్యా వేత్త కె.ఎస్.లక్ష్మణ రావు రూపొందించిన బుక్ లెట్ ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందని వక్తలన్నారు. స్థానిక గోదావరి దేవి షరాఫ్ ఉన్నత పాఠశాల లోపూర్వ ఎమ్మెల్సీ లక్ష్మణరావు రూపొందించిన పరీక్షల బుక్ లెట్ ని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎం వి ఎన్ వెంకట రావు,సాహితీ స్రవంతి అధ్యక్షుడు చీకటి దివాకర్, శ్రీరాం విద్యాపీఠ్ కరెస్పాండెంట్ బలిజేపల్లి రవి, ఎం ఈ ఓ లు పి.రామారావు, డి అప్పన్న, యూటీఎఫ్ నాయకులు డి.రాము లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు బుక్ లెట్ ప్రాధాన్యత ను వివరించారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఏ సత్య శ్రీనివాస్ అధ్యక్షత న జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు గొర్లె పద్మావతి, ఎం.రఘునాధరాజు, బడిగంటి బంగార్రాజు, ఏఎం.సుశీల, వి.మోహన రావు,మీసాల అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు. కాగా 35 ఉన్నత పాఠశాల లకు 300 పుస్తకాలు ఉచితంగా జెవివి, యూటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం మండలాలకు చెందిన విద్యార్థులకు ఈ పుస్తకాలు అందించారు.

## అన్న ప్రసాద వితరణ..



చీపురుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

చీపురుపల్లికి చెందిన అగస్త్య మూడవ పుట్టినరోజు సందర్భంగా వారిని అక్క ఆద్య తమ్ముళ్లు ఆది, అనంత్ వారు ఆర్థిక సహకారంతో చీపురుపల్లి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్లో 52 మందికి అన్న ప్రసాద్ వితరణ శుక్రవారం నాడు అందజేయడం జరిగినది. ఈ మధ్యనే 96 వసంతాలు పూర్తి చేసుకున్న వయోవృద్ధులు సిరియాల సత్యనా రాయణ అప్పలనాయుడు ఆశీర్వచనంలతో వారి చేతుల మీదుగా పంపకం జరిగినది. చీపురుపల్లి కి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుపుతున్న ఉచిత అన్నదాన పంపిణీ కార్యక్రమం నేటికి 700 రోజులు పూర్తి చేసుకున్నట్లు నిర్వాహకులువరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్నెంట్ సుధీర్, చీపురుపల్లి ప్రెస్క్లబ్ ప్రెసిడెంట్, విస్తుపల్లి రాజేష్, కుంచు రామకృష్ణ, వివి నారాయణ మూర్తి, కృష్ణమూర్తి, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవింద రాజులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థులు డాక్టర్లు కాకూడదా.. వైసిపి నిరసనగళం..

చీపురుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త



పేద విద్యార్థులు ఎంబిబిఎస్ చదువుకొని డాక్టర్లు కాకూడదా అని చీపురుపల్లి లని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు చీపురుపల్లి మండలంలోని గ్రామ వారీగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా గ్రామల వారీగా శుక్రవారం నాడు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీపురుపల్లి మండలం అలజంగి పంచాయతీ, పత్తికాయవలస పంచాయతీ లో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండలం వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు, యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ, పాల్గొన్నారు,రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణ వలన జరిగే నష్టాలను వివరించారు. ప్రజల నుండి సేకరించిన కోటి సంతకాలను గవర్నర్కు విజ్ఞాపన పట్టణం ద్వారా అందజేయను ఉన్నామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పరిషత్ ప్రెసిడెంట్(శ్రీనివాసరావు), మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సూచనల మేరకు ప్రతి గ్రామానికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటు చెయ్యడం వలన కలిగే నష్టాలను, ఇబ్బందులను ప్రజలకు వివరిస్తున్నామని ఈ సందర్భంగా వారు వివరిస్తూ కోటి సంతకాల సేకరణ - 45 రోజుల ప్రజా ఉద్యమం. ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ను అడ్డుకుంటామని తెలిపారు .ప్రైవేటీ కరణ పేరుతో చంద్రబాబు ప్రభుత్వం భారీ కుట్రకు తెరలేపారు. అని విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయటమేనా సుపరిపాలన అంటే, పిపిపి పేరుతో తమ పార్టీ నాయకులకు మెడికల్ కాలేజీలను కట్టబెట్టాలని చూస్తున్నారని అని విమర్శించారు, అభివృద్ధి చేయటం అంటే తమ పార్టీ నాయకులకు అభివృద్ధి చేయడం కాదు అని తెలుగుదేశం వారి కొక్క నిర్వహించను ప్రజలకు అని దుయ్యబట్టారు. పేదలకు ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తుంటే వైయస్సార్ సిపి నేతలు చూస్తూ ఊరుకోరు అని విద్య, వైద్యం రెండు కళ్లుగా జగన్ గారి హయాంలో పాలన సాగింది అని అన్నారు. కూటమి నాయకులు చేసే కుటిల రాజకీయాలను ప్రజలకి తీసుకెళ్లాం అని అన్నారు,ప్రభుత్వ మెడికల్ కాళాశాలలు వస్తే అనుబంధంగా బోధనాస్పత్రులు వస్తాయి.సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు పేదలకు ఉచితంగా అందుతాయి అని అన్నారు,కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ నిర్ణయం ఉపసంహరించేవరకు మా పోరాటం కొనసాగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర బిసి విభాగం జాయింట్ సెక్రెటరీ ధన్నాన జనార్దన,సర్పంచ్ రఘుమండ త్రినాథ,రేవల్ల సత్తిబాబు,గవిడి సురేష్, రవి శంకర్,రామ, పనస వినాయక్,వెంకీ,రాంకీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సీజేఐ పై దాడిని ఖండిస్తున్నాం.. అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన



రామభద్రపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

చట్టాలను అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఇటీవల సీజేఐ జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి అమానుష చర్య అని అంబేద్కర్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం సముదాయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఇక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళు లు అర్పించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సోరు సాంబయ్య మాట్లాడుతూ న్యాయస్థానం సాక్షిగా న్యాయ మూర్తిపై బూటు విసిరిన న్యాయవాది రాజేష్ కిషోర్ పై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. అలస్యం ప్రదర్శించి అలస్యంగా కేసు నమోదు అయ్యేలా చేయడం, ఆ కేసులో నిందితులను ఇప్పటివరకు అరెస్ట్ చేయక పోవడం వంటి చర్యలను ఖండిస్తున్నామని, వెంటనే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసేలా గవర్నర్ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేసారు.అనంతరం అక్కడనుండి ర్యాలీ చేస్తూ 3 రోడ్ల కూడలి వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆ సంఘం కార్యదర్శి గోపాలరావు,రామస్వామి,ఈశ్వరరావు,తోడు,లోకేష్ పాల్గొన్నారు.

## నేడు ఎం రావివలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

మెరకముడిదాం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండల స్థాయిలో 29 పంచాయతీల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 9 గంటలకు ఎం రావివలస గ్రామంలో చెట్లు నాటడంతో పాటు స్వచ్ఛమైన గాలి థీమ్ పై అవగాహన కల్పించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి భాస్కరరావు తెలిపారు. ర్యాలీ ప్రతిజ్ఞ మానవహారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## క్యూఆర్ కోడ్‌తో అక్రమమద్యానికి అడ్డుకట్ట.. ఎక్సైజ్ సీఐ సిహెచ్ చక్రవర్తి..



చీపురుపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త

ప్రభుత్వం నూతన పాలసీ ప్రకారం అమలు జరుపుతున్న సురక్ష యాప్ ద్వారా అక్రమమద్యానికి అడ్డుకట్ట పెడుతున్నామని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి శు క్రవారం వివరించారు. చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో మద్యం షాపుల యజమానులకు సిబ్బందికి సురక్ష సద్వినియోగం పైన అవగాహన నిర్వహించారు. ఏ ఒక్క షాపులోనైనా అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## కొత్త పనులు గుర్తింపునకు పటాల ద్వారా అవగాహన ఏపీ ఓ కేశవరావు

బలిజిపేట అక్టోబర్ 17 ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2026 - 2027 ఆర్థిక సంవత్సరా నికి సంబంధించిన పనులు గుర్తింపునకు సామాజిక పటాల ద్వారా ముందుగా అవగాహన కల్పించడం జరుగుతుంది. మండలానికి కావలసిన 58 కోట్ల రూపాయల పనులను గుర్తించాలని ఆర్ శ్రీవాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు సూచించారు. అన్ని గ్రామ పంచాయతీలు సంబంధించి ముందుగా అవగాహనపరిచి గ్రామ పంచాయతీకి సంబంధించిన లేబర్ బడ్జెట్‌కి పనులను గుర్తించాలని ఉపాధి సిబ్బందికి ఆదేశించారు. గ్రామపంచాయతీ ప్రజల ప్రతినిధులు, పెద్దలు కేశవరావు ఏపీవో, సాంకేతి నాయకులు, సదర గ్రామ పంచాయతీల క్షేత్ర సహాయకులు పాల్గొనడం జరిగింది.

## తోటపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంనకు నూతన కార్యనిర్వాహణాధికారి



పార్వతీపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో వేంచేసి యున్న స్వయంభు ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయమునకు నూతన కార్య నిర్వహణ అధికారిగా బండ్లమూడి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిరి. ప్రస్తుతం శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంనకు కార్య నిర్వ హణ అధికారిగా పనిచేయుచున్న బి.శ్రీనివాస్ తోటపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంనకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ శాఖ శ్రీయుత కమిషనర్ వారి ఉత్తర్వులు మేరకు వి.వి.సూర్యనారాయణ కార్యనిర్వాహణాధి కారి నుండి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిరి. నూతన కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాస్‌కి టీటీడీఎస్టీ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డా.డొల్లు పారి నాయుడు, ఆలయ కాబోవు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, రిటైర్డ్ ఆర్.ఐ మార్కొండ వాసుదేవరావు, సభ్యులు సంబంగి సత్యనారాయణ, టిటిడిఎస్టీ సభ్యులు అభినందనలు తెలిపారు.

## గ్రామ అభివృద్ధిపై అందరూ సహకరించాలి : ఎమ్మెల్సీ రఘురాజు..

శృంగవరపుకోట,అక్టోబర్16, ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధిపై అధికారులు,ప్రజలు సహకారించా లని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు.శుక్రవారం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ భర్తాపురం గ్రామ సచివాలయంలోని మండల పరిషత్ ఆధ్వర్యంలో జనరల్ రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ రఘురాజు పాల్గొని మాట్లాడుతూ గ్రామ సమస్యలు పరిష్కరించ వలసిన భాధ్యత అధికారులకు ఉందని అందువలన గ్రామ సభలో వచ్చిన పిర్యాదులకు వారు స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు.అడ్డతీగ గ్రామ నుంచి పలువురు జిందాల్ నిర్వాసితులు మాట్లాడుతూ పరిశ్రమ ఏర్పాటు చేయలేదని అందువలన మాభూములు అప్పగించాలని కోరారు.ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర,రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## జయంతి నాడు సేవా కార్యక్రమాలు మంచి సాంప్రదాయం : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



నెల్లిమర్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జయంతి, వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప సాంప్రదాయం అని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి అన్నారు. మాజీ జెడ్పిటిసి, టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ దంతు లూరు శంకర సీతారామరాజు (సింగు బాబు) 75వ జయంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు దంతులూరి అజయ్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని కొండవెలగాడ గ్రామంలో శుక్రవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తొలుత స్వర్గీయ సింగుబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ డాక్టర్ పి.వి.వి. సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు), టిడిపి నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, కంది చంద్రశేఖర రావు, పతివాడ అప్పలనారాయణ, మహంతి చిన్నమనాయుడు, పతివాడ తమ్మి నాయుడు, పల్లె భాస్కరరావు, అదీప్ రాజు,జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, జనా ప్రసాద్, గదల అచ్చం నాయుడు, కరుమజ్జి గోవిందరావు,అంబల్ల అప్పలనాయుడు, పతివాడ గోవిందరావు, కార్యక్రమ నిర్వాహకులు దంతులూరి అజయ్ బాబు, గిరిబాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను) కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విజయనగరం రెడ్ క్రాస్ సంస్థ వైద్య ప్రతినిధులు రక్త సేకరణ చేశారు.

## జిల్లా ఎస్పీ దామోదర్‌ను కలిసిన టిడిపి నేత రవి శేఖర్



నెల్లిమర్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జిల్లా నూతన ఎస్పిగా బాధ్యతలు చేపట్టిన ఏ ఆర్ దామోదర్ ను టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవి శేఖర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను జ్ఞాపికగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిస్థితులపై ఆయన కొద్దిసేపు ఎస్పీతో మాట్లాడారు. జిల్లాలో గంజాయి వ్యాపారంపై ఉక్కు పాదం మోపాలని, యువత సన్మార్గంలో నడిచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని రవి శేఖర్ ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

## నందెమ్మ మహోత్సవంలో అన్నసమారాధన



సాలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త


సాలూరు పట్టణ అక్కేనవీధిలో గౌరీ శంకర (నందెమ్మ) మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం ఉత్సవ కమిటీ సభ్యులు అన్నసమారాధన నిర్వహించారు.భక్తులు రామమంది రం వద్ద నెలకొల్పిన గౌరీ శంకరుల (నందెమ్మ) ప్రతిమలను ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు దర్శించు కుని ప్రత్యేక పూజలు చేసారు. అక్కడ మధ్యాహ్నం కమిటీవారు అన్నసమారాధన నిర్వహించగా టౌన్ చుట్టుపక్కల నుండి వచ్చిన సుమారు 5 వేల మంది భక్తులు నందెమ్మ అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే ఎంతో ఘనంగా నిర్వహించిన అన్న సమారాధనలో పాల్గొన్న ఉత్సవ కమిటీవారిని పట్టణ ప్రజలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వీధి పెద్దలు యూత్ కమిటీ వారు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు అంటే ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యమా : ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

కురుపాం, అక్టోబర్17,ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులు ఇద్దరు చనిపోగా, 180 మందికి పైగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్న ప్రభు త్వము కళ్ళు మూసుకొని ఉందని గిరిజన విద్యార్థులు అంటే ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా అని శాసనమండలి ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ బొచ్చ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కురుపాం గురుకుల పాఠశాలలో పువ్వాల అంజలి, తోయక కల్పన అనేఇద్దరు విద్యార్థినిలు మృతి చెందారు. వీరికి నష్టపరిహారంగా వైఎస్ఆర్ పార్టీ తరపున ఒక్కొక్క కుటుంబానికి రూ,5లక్షల చెక్కులను అందజేశారు. కురుపాం మండలము దండుసూర గ్రామంలో జరిగిన సమావేశానికిమాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అధ్యక్షతన అధ్యక్షత న సమేవేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఒకేసారి ఓకే ఇన్స్టిట్యూట్లో ఇంతమంది విద్యార్థులకు వ్యాధి సోకడం అనేది చరిత్రలో ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు .ప్రాణాలు కాపాడవలసిన ప్రభుత్వము చిన్నారుల ప్రాణాలతో ఆడుకుంటుందని ఈ నిర్లక్ష్య వైఖరిని వదలాలని ప్రభుత్వాన్ని సూచించారు. ప్రభుత్వము మృతి చెందిన కుటుంబానికి నష్టపరిహారము ఇంతవరకు ప్రకటించకపోవడం హాస్యాస్పదంగా ఉందని మట్టి ఖర్చులు ఇచ్చామని అంటూ చేతులు దులుపుకొన్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని అన్నారు. ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ ఉప ముఖ్యమంత్రి సాలూరు మాజీ ఎమ్మెల్యే పీడిక రాజన్న దొర, వైసిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్ రాజు, మాట్లాడారు. బొబ్బిలి పాలకొండ పార్వతీపురం మాజీ ఎమ్మెల్యేలు చిన అప్పలనాయుడు, కళావతి, జోగారావు పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు కురుపాం నియోజకవర్గ ఎంపీపీలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పోలీసుల నిగాకు ఉపయోగపడే డ్రోన్ వితరణ చేసిన మహా మాయ యాజమాన్యం




లక్కవరపుకోట అక్టోబర్17,ప్రభాతవార్త

మండలంలోని రెల్లి గౌరమ్మ పేట గ్రామపరిదిలో గల మా మహా మాయ పె ్రో ఎల్లోయ్ కంపెనీ యజమాని అశోక్ కుమార్ అగర్వాల్ పోలీసుల నిఘాను నూతన సాంకేతిక ద్వారా పెంచేందుకు తనవంతుగా సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. కంపెనీ ఎచ్ ఆర్ మేనేజర్ కమలా కర్ రెడ్డి ద్వారా అదునాతన కెమెరాలతో కూడిన డ్రోన్ ను శుక్రవారం జిల్లా కేంద్రం లోని ఎస్ పీ కార్యాలయంలో ఎస్పీ ఏ దామోదర్‌కి అందజేశారు నేరాల నియంత్రణకి ఉపయోగపడే డ్రోన్ ను ఉపయోగ పడే అండీజేసిన అశోక్ కుమార్ అగర్వాల్ కి అభినందనలు తెలిపారు. అడిషనల్ ఎస్ పీ పి సౌమ్య లత విజయనగరం డి ఎస్ పి ఆర్ గోవిందరావు ఎస్ కోట రూరల్ సి ఐ ఎల్ అప్పలనాయుడు సి ఐ లీలా రావు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని గెలిపించండి...

గజపతినగరం, అక్టోబర్ 17 (ప్రభాతవార్త)



క్రీడల్లో గెలుపోటముల కన్నా క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, అంతిమముగా క్రీడా స్ఫూర్తిని గెలిపించాలని పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, సర్పంచ్ కే. పైడిపినాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీ సాయి గౌతమి హై స్కూల్ క్రీడామైదానంలో అండర్ 14, అండర్ 17 స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సర్వ సాధారణము అన్నారు. ఓటమికి కుంగి పోవద్దన్నారు. ఓటమి విజయానికి తొలి మెట్టు అన్నారు. ఓటమి ద్వారా నేర్చుకునే పాఠాలు జీవితంలో ఉన్నత స్థాయి లో నిలిచేలా చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ కరస్పాండెంట్ ఎస్.ఎస్. నాయుడు, ఎంపీటీసీ స్వామి నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డు విధానంతో రేషన్ పంపిణీలో అవకతవకలకు చెక్ : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం, అక్టోబర్17, ప్రభాతవార్త:

స్మార్ట్ కార్డు విధానంలో రేషన్ పంపిణీతో వినియోగదారులకు సక్రమంగా సరుకులు అందడమే కాకుండా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సిపురం గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొట్టాపు గౌరీ, గొట్టాపు వెంకటరమణ టిడిపినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 334 మంది క్రీడా పోటీలకు ఎంపిక

### ఆటల పోటీలను ప్రారంభించిన ఎంఈఓ 2

దత్తిరాజేరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



మండల స్థాయి క్రీడా పోటీలకు 334 మంది విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ తెలిపారు మరడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే. పోటీలను స్థానిక సర్పంచ్ రామలక్ష్మితో కలిపి రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు మండలంలోని ఏడు జిల్లా పరిషత్ హై స్కూల్ షికారుగింజ మోడల్ స్కూల్ కే కొత్తవలస ఎమ్మార్ యూ పి హై స్కూల్ ఎం జె పి దత్తిరాజేరు విద్యార్థి విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు వాలీబాల్ కో కో షటిల్ వంటి ఆటలను పీఈటీలు ఆడించారు. ఎంఈఓ టు మాట్లాడుతూ మండల స్థాయి క్రీడ పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లాస్థాయిలో జరిగే ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు క్రీడల్లో బాగా రాణించాలని విద్యార్థుల కు తెలిపారు అండర్ 19 విభాగం ఉమ్మడి విజయనగరం జిల్లా జనరల్ సెక్రెటరీ సిహెచ్ రాజేష్ కు సాలు వ కప్పి సన్మానం చేశారు స్కూల్ హెచ్ఎం మహేష్ పీఈటి చంద్ర రావు గ్రామ పెద్దలు శంకర్రావు కృష్ణ పాల్గొన్నారు.

## శిరస్త్రాణం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చు :ట్రాఫిక్ ఎస్సై పాపారావు



పార్వతీపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త

శిరస్త్రాణం ద్వారా ప్రమాద శాతం తగ్గుతుందని దానివల్ల ప్రాణం నిలబడుతుందని ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు అన్నారు. శు క్రవారం వాహన తనిఖీల్లో భాగంగా ప్రతి ద్విచక్ర వాహన దారుడుకి శిరస్త్రాణం ప్రాముఖ్యతను వివరించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతరం తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. వాహనాలు తనిఖీ ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని, ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా శిరస్త్రాణం అవసరమని అన్నారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం వలన వారు ప్రమాదంలో పడడమే కాకుండా ఎదుటివారిని కూడా ప్రమాదంలోకి నెట్టుతున్నారన్న సత్యాన్ని తెలుసుకోవాలని అన్నారు. వాహనదారులు తమ వాహనంపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించి సహకరించాలని అన్నారు. ఏఎస్ఐ శ్రీనివాసరావు, అర్జున్ దొర, పోల్ రాజు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా వరిచేనుకు మీనామృతం పిచకారి : ఏఓ శిరీషా

సాలూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త



సాలూరు మండలం తాడంగివలసలో డ్రంసీడర్ పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం డ్రోన్ ఉపయోగించి దశపర్ని కలిపిన మీనామృతం వరిచేనుకు స్ప్రేయింగ్ ఏఓ శిరీషా ఆధ్వర్యంలో రైతులు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం బొమ్మనేని శ్రీను అనే రైతు 5 ఎకరరాల పొలంకు డ్రోన్ ద్వారా మీనామృతం ప్రయోగాత్మకంగా స్ప్రేయింగ్ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతు దశపర్ని కషాయం వరిచేను పురుగు తెగులు కంట్రోల్లో ఉంటుందన్నారు.అలాగే గ్రోత్ ప్రమోటర్ గా ఉంటూ ఇంకా మీనామృతం కలపడం వలన గింజబరువు పెరుగుదలే కాకుండా దిగుబడి ఎక్కువ ఉంటుందని స్పష్టం చేశారు.ఇదే విధంగా రైతులు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో ఎక్కువపంట దిగుబడి పొందాలని కోరారు. వ్యవసాయశాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యలను పరిష్కరించండి..



కొమరాడ అక్టోబర్ 17 ప్రభాతవార్త

కొమరాడ మండలంలో రీ సర్వేలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లినట్లు కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఎస్ ఉదయ శేఖర్ పాత్రుడు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ. రీ సర్వేలో జరిగిన తప్పులు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొంతమందికి బ్యాంకులలో రుణాలు కూడా రెన్యువల్ జరిగిన పరిస్థితి ఏర్పడిందని జెసి దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. అలాగే చిన మార్కొండ పుట్టి, దిగువ గుణద, రాయ పురం గ్రామాల్లో నిత్యవసర వస్తువులు తీసుకునుటకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లేమన్నారు. ఆయా గ్రామాలలో స్టాక్ ఉంచి ప్రజలకు వెసులుబాటు కల్పించాలని విన్నవించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జెసి హామీ ఇచ్చినట్లు శేఖర్ పాత్రుడు తెలిపారు.


## మనస్థాపంతో వ్యక్తి ఉరి వేసుకుని మృతి



మక్కువ అక్టోబర్ 17 ప్రభాతవార్త

మండలంలో మక్కువ గ్రామం నాయుడు వీధికి చెందిన గొర్లె లక్ష్మణరావు ( 55) సంవత్సరాలు అతను తన పశువులు కట్టే ప్రదేశంలో చింత చెట్టుకి ఉరిపోసుకుని చనిపోవడం జరిగింది. మృతుడి కొడుకు గొర్లె అనంత కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్ఐ వెంకటరమణ తెలిపారు. గొర్లె లక్ష్మణరావు కొడుకు అనంత్ కుమార్ కు రెండేళ్ల క్రితం వివాహం జరిగినప్పటికీ వారిద్దరూ వేరువేరుగా ఉంటున్నారు. మృతిని కోడలు కుటుంబ సభ్యుల మీద గృహింస కేసు, మెయిం టినెన్స్ కేసు పెట్టడం జరిగింది. తమ కుటుంబ సభ్యుల మీద కేసులు కోడలు నమోదు చేయడంతో మనస్థాపం చెంది లక్ష్మణరావు శుక్రవారం తన పశువులు కట్టే కళ్ళంలో ఉన్న చింతచెట్టు కొమ్మకు ఉరిపోసుకుని చనిపోవడం జరిగింది. దీని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## అంగరంగ వైభవంగా మండల స్థాయి క్రీడోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే



లక్కవరపుకోట, అక్టోబర్ 16 ప్రభాతవార్త

లక్కవరపుకోట మండల కేంద్ర ఏపీ మోడల్ స్కూల్లో శు క్రవారం ఉదయం ఎల్ కోట మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీ లను శృంగవరపుకోట నియోజకవర్గ శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి లాంచన ప్రాయంగా ప్రారం భించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు కర్రెడ్ల ఈశ్వరరావు, బిజెపి నాయకులు నాయకులు డి సూర్యా రావు, ఎంఈఓ జి శ్రీనివాసరావు, ఏపీ ఎంఎస్ వైస్ ప్రిన్సిపాల్, ఎల్ సంజ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఏ వేణుగోపాలరావు, పాఠశాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎల్ కోట మండలం క్రీడా ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ క్రీడల్లో 7 విభాగాలు కబడ్డీ,ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్,చెస్ యోగ, అథ్లెటిక్స్ పోటీల్లో నువ్వా నేనాఅనట్టు క్రీడా కారులు అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీపడ్డారని ఇందులో గెలుపొందిన క్రీడాకారులు త్వరలో జరగబోవు విజయనగరం డివిజన్ సాయి పోటీల్లో వీరు పాల్గొంటారని అన్నారు. ఈ పోటీలను జి. శ్రీనివాస రావు (గోల్జాం,) గాడి రవికుమార్ గంగుబూడి వి. వెంకటరమణ (కొట్టాడ),జానపరెడ్డి సూరిదేవుడమ్మ (కేపీ రేగ,) జయలక్ష్మి (ఏపీ మోడల్ స్కూల్ ఎల్ కోట )లు న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు.

GMR Institute of Technology
An Autonomous Institute Affiliated to JNTUGV,Vizianagaram
GMRIT Training Tomorrow's Engineers Today

NOTIFICATION

Applications are invited for Admission into First Year B.Tech. for the year 2025-26(under Category-B Non NRI & unfilled NRI Seats)for the following coursesin online through APSCHE portal or in person on payment of registration fee of Rs.10,000/-.

Branch wise Category-B (Non NRI & unfilled NRI) Seats Details:

| Courses | CIV | EEE | MEC | ECE | CSE | INF | CSM | CAD |
|---|---|---|---|---|---|---|---|---|
| Intake | 120 | 120 | 120 | 180 | 240 | 120 | 120 | 60 |
| B.Category Intake | 36 | 36 | 36 | 54 | 72 | 36 | 36 | 18 |
| Tuition Fee Per Annum | Rs.2,33,400/- | | | | | | | |

Admissions schedule:
Last date for receipt of applications :23-10-2025
Publishing of Merit List :24-10-2025

The admissions shall be done as per the guidelines of APSCHE& G.O. No.32. For details please visit the college website.
Status of the College :Non Minority.

Dt.18.10.2025 PRINCIPAL

Visit us at www.gmrit.edu.in
GMR Nagar, Rajam - 532127, Vizianagaram-Dist., A.P, Ph: 08941-251592/593

## లైసెన్సులు లేకుండా బాణాసంచా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు : కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్



కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
లైసెన్సులు లేకుండా అక్రమంగా బాణసంచా నిల్వలు కలిగి ఉన్నా, బాణసంచా తయారు చేస్తున్నా, లైసెన్సు లేకుండా దీపావళి బాణసంచా అమ్మకాలు జరిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శుక్రవారం కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ తెలిపారు. పోలీస్ ఉన్నతాధికార్ల ఆదేశాలు మేరకు అటువంటి వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ తగిన జాగ్రత్తలతో దీపావళి జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అలాగే ఎవరికైనా ఇబ్బంది కలిగేటట్టు దీపావళి బాణసంచా కాల్చిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే బాణాసంచా కాల్చిన సమయాల్లో మరిన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ చింతాడ ప్రసాద్ పలు సూచనలు చేసారు.

## ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన మండల రైస్ మిల్లుల సంఘం



కోటబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిని ఆయన కార్యాలయంలో శుక్రవారం మండల రైస్ మిల్లర్లు సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల శేషగిరి మార్కెట్ కమిటి చైర్మన్‌గా నియమించడడంతో ఆయనకు మిల్లర్లు సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు ఎస్.లక్ష్మణరావు, కోరాడ గోవిందరావు, పెద్ద గోవింద, బోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ మృతి



కోటబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ హనుమంతు సింహాద్రినాయుడు (85) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన స్వగ్రామం విజాంపాడులో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన భార్య ఇప్పటికే మృతి చెందగా ముగ్గురు కుమారులు శేషగిరి, సుబ్రమణ్యం, తేజేశ్వరరావులు ఉన్నారు. ఆయన మృతి పట్ల సర్పంచ్ గురువెళ్ళి కేశవరావు, మాజీ సర్పంచ్ పూజారి శైలజ సత్యన్నారాయణలు, గ్రామ పెద్దలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టు జడ్జి గవాయిపై దాడికి ఎంఆర్‌పిఎస్ నిరసన



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
అత్యున్నత భారతీయ న్యాయస్థానం భారత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడైన భూషణ రామకృష్ణ గవాయిపై జరిగిన దాడికి నిరసిస్తూ ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి దీని వెనుక ఉన్న సభ్యులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సాయి కామేశ్వరరావుకు వీరఘట్టం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. సీజే మీద దాడి చేసిన వ్యక్తిపై న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దాని వెనుక ఉన్న సభ్యులను గుర్తించి వారికి కూడా శిక్షలు పడేలా దర్యాప్తు చేయాలని వారు కోరారు. ఇందుకోసం సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్య వాదులుగా గుర్తించబడే సీనియర్ జడ్జిలతో విచారణ చేయించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలన్నారు. దళితులకు ఆత్మగౌరవం రాజ్యాంగ రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడికి పాల్పడితే సామాన్య పౌరునికి రక్షణ ఎక్కడ ఉంటుందని వారు ప్రశ్నించారు. ఈ దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఆర్పిఎస్ జిల్లా ఇన్చార్జ్ బోస్ మన్మథ మాదిగతో పాటు కె.ప్రేమభూషణ్ రావు, నత్తల కళ్యాణ్ ప్రసాద్ మాదిగ, సైల రంజిత్ కుమార్ మాదిగ, నత్తల రాహుల్ కుమార్, నవిరి కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగలో జాగ్రత్తలు వహించండి



కంచిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
రానున్న దీపావళి పండుగలో దీపావళి బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక శాఖ స్టేషన్ ఆఫీసర్ సూర్యారావు అన్నారు. శుక్రవారం కంచిలి మండలం బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. దీపావళి ముందు సామాన్లు ఐఎస్ఐ మార్కు ఉన్నవే కొనాలని, దీపావళి సామాన్లు కాల్చేటప్పుడు నైలాన్ ఫ్యాషన్ దుస్తులతో బాణాసంచాలు కాల్చవద్దని, కాలని పదార్థాలతో ప్రయోగాలు చేయవద్దని అన్నారు. దీపావళి వెలుగుల పండుగని బాంబుల పండగ కాదని చెప్పారు. బాంబులు పెద్దలు సమక్షంలో కాల్చాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు కాంతారావు, రోజారమణి, చంద్రశేఖర్, నిరంజన్, చలపతి, సోమేశ్, గణేష్, కొసరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌ను కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి చైర్మన్‌గా పనిచేస్తున్న బి.ఆర్.నాయుడును శుక్రవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. ఇరువురు మధ్య ఆధ్యాత్మికకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈశ్వరరావుకు సనాతన ధర్మం పట్ల, ఆధ్యాత్మికత పట్ల ఉన్న ఆసక్తిని, ఆయన నిర్వహిస్తున్న నిత్య ఖర్చుల గురించి తెలుసుకుని చైర్మన్ అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మ ప్రచార వ్యాప్తి మరియు శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం టిటిడి చేపడుతున్న అనేక కార్యక్రమాలను ఎమ్మెల్యే ఎన్ఈఆర్‌కు టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు వివరించారు.

## సుమిత్‌కు ఘన సన్మానం



కవిటి, అక్టోబర్ 17, ప్రభాతవార్త
ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్–2025లో దేశవ్యాప్తంగా పోటీగా వచ్చిన ఆలోచనల మధ్య క్లిష్ట సమస్యల పరిష్కారంలో ప్రతిభను చాటి చెప్పి, మొదటి స్థానాన్ని సాధించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి చేత అవార్డు అందుకున్న రత్నాల సుమిత్ కుమార్‌ను శ్రీ చింతామణి సొండి కుల సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించారు.సంఘ ప్రతినిధులు ఆర్.బెలగాం గ్రామానికి వెళ్లి సుమిత్ కుమార్, ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం తరఫున దుస్సాలువ కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సొండికుల అధ్యక్షులు పాండవ రామారావు మాట్లాడుతూ సుమిత్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి యువతకు మార్గదర్శి కావాలని కోరారు. మొగిలిపూరి నాగేశ్వరరావు, పాండవ శేఖర్, పాండవ తారకేశ్వరరావు, మొగిలిపూరి రామకృష్ణ, సుధా మరియు జాడుపూడి–బెలగాం కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

ఆమదాలవలస, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):



ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే కూన రవికుమార్ పిలుపు మేరకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పిఏ పీవీకే రాజు, టీడీపీ సీనియర్ నాయకులు కూన అంజనేయులు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ దృష్టికి తీసుకెని వెళ్లామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే రవికుమార్ ఉంటారని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌదరి గోవిందరావు, గొండు రమణమూర్తి, నాగళ్ళ మురళి, బోనేల అప్పారావు, తోట రాము, పాల్గొన్నారు.

## సరుబుజ్జిలిలో అంగరంగ వైభవంగా నందన్న సంబరాలు



సరుబుజ్జిలి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త)
మండలంలోని సరుబుజ్జిలి గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి ప్రాచీన ఆచారంగా నందన్న సంబరాలు జరుపుకుంటారు. ఈ ఉత్సవాల్లో పగటి వేషాలు గ్రామస్తులకు పులకిస్తున్నాయి. సాయంత్రం గౌరమ్మ పాటలు, నందీశ్వర ఆలాపనలు గ్రామ స్తులు జరుపుకుం టారు. నాటి ఉత్సవాలతో సాంప్రదాయంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఆధునిక కాలంలో అంతమవుతున్న నాటక రంగానికి విరుద్ధంగా మేము సైతం నాటక కళలకు చిరునామా అని సరుబుజ్జిలి గ్రామ ప్రజలు అంటున్నారు. చుట్టు గ్రామాలలో కేవలం నందన్న సంబరాలు అంతమైనప్పటికీ మా గ్రామంలో శ్రద్ధగా చేస్తున్నామని అన్నారు. మా గ్రామంలో కళాపోషకులు ధవళ శ్రీనివాసరావు, వండనాల అప్పారావు, మెట్ట చిన్నాజీ, నానుపత్తిని రామకృష్ణ, చింతాడ రమణ, ఎంద సింహాచలం, ఎంద వరహాలునాయుడు, మావుడూరి శంకర్ నారాయణ, బెండి కామేశ్వరరావు, ఎంద అన్నం దొర, చిన్న పిల్లలు పగటి వేషాలు హాస్య నాటికలతో అలరిస్తున్నారు. గౌరీ పౌర్ణమి నుండి 15 రోజులు సరుబుజ్జిలి గ్రామంలో సందడిగా ఉంటుంది.

## అర్జీలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం (కాశీబుగ్గ), అక్టోబరు 17 ప్రభాతవార్త:
ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించే అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు సత్వర చర్యలు చేపట్టి ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కాశీబుగ్గ, టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు ఫిర్యాదుదారులు తమ వినతి పత్రాలను అందజేశారు. స్వీకరించిన వినతులను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదులల్లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి గొడవలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు ఫిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ సద్వినియోగం చేసుకోండి



సీతంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త
ప్రభుత్వం కల్పించే స్మార్ట్ రేషన్ కార్డ్ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేట సామాజిక భవనంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డు వలన నిత్యావసర సరుకులు ఎక్కడైనా విడిపించుకునే సౌలభ్యం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకన్య, జిసిసి మేనేజర్ దాసరి కృష్ణ, ఏఎంసి చైర్మన్ సంధ్యారాణి, టిడిపి ఇన్‌చార్జ్ పడాల భూదేవి. సవర మాలయ్య సీతంపేట సర్పంచ్ కళావతి, సవర తోట ముఖలింగం, ఇమరక పవన్, మండంగి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మూలపేటలో ప్రత్యేక పారిశుద్ధ్యం



సంతబొమ్మాళి, అక్టోబర్ 17 ప్రభాతవార్త
మండలంలోని తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మూలపేట గ్రామంలో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులతో పాఠశాల సమీపంలో, వీధులలో మురుగు కాలువలు శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకు పోయిన పూడిక తొలగించారు. వీధులను శుభ్రపరిచి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పార వేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## భారత విశ్వవిభూషణ అందుకున్న రమణ



జలుమూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
మండలంలోని లింగాలవలస గ్రామానికి చెందిన ఉత్తరాంధ్ర ఫేమస్ బుర్రకథ హాస్య నటుడు గంగరాపు వెంకటరమణకు భారత విశ్వ విభూషణ్ అవార్డు పురస్కారం దక్కింది. శుక్రవారం సాంస్కృతిక తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ ఆధ్వర్యంలో ఈ అవార్డులు త్యాగరాజ గానసభ హైదరాబాదులో బ్రహ్మశ్రీ దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా వెంకటరమణకు అందజేశారు. ఆయన కళా రంగంలో విశేషంగా రాణించడమే కాకుండా, గాయకుడిగా, సాంఘిక నాటక రచయిత దర్శకుడుగా రాణించాడు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ నా వృత్తి పట్ల మరెంతో బాధ్యత పెరిగిందని, రాష్ట్రస్థాయిలో చాలామంది గొప్ప కళాకారులు ఉన్నారని వారిని కూడా ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. నాటక రంగమే జీవిత ఆశ్రయంగా ముందుకు సాగుతున్న వెంకటరమణను గుర్తించడం వలన గ్రామస్తులు, కళాకారులు అభినందించారు.

## సాక్షి ఎడిటర్‌పై తప్పుడు కేసులు నమోదుపై రాజాం జర్నలిస్టులు నిరసన



రాజాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త
సాక్షి దినపత్రిక ఎడిటర్‌పై తప్పుడు కేసులు నమోదు చేసినందుకు గాను శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రాజాం పాత్రికేయులు నిరసన కార్యక్రమం చేపట్టి, నినాదాలు చేశారు. అనంతరం స్థానిక తహసిల్దార్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఉల్లాకుల. నీలకంఠేశ్వర్ యాదవ్, కల్లేపల్లి శ్రీనివాసరావు మిగతా పాత్రికేయులు పాల్గొన్నారు.

## నడగాంలో భూరీ సర్వే మళ్ళీ నిర్వహించాలని ప్రజల విజ్ఞప్తి



నరసన్నపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
నరసన్నపేట మండలం నడగాం పంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన రీసర్వేలో భాగంగా అనేక తప్పులు ఉన్నాయని వాటిని సవరించుకునేందుకు మళ్లీ నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. రీసర్వేలో భాగంగా సర్వేవారు భూమిపై ఉన్న రైతులు డేటా సేకరించారు కాని వాస్తవంగా భూమిపై వందల సంవత్సరాలుగా ఉంటున్న రైతుల పేర్లు కాకుండా వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వారి పేర్లు బట్టి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని నోటీసులు ఇచ్చియున్నారని అన్నారు. గతంలో వంశధారనది ఉధృతి కారణంగా చాలా ఇళ్లు వరదలో కొట్టుకు పోయిన కారణంగా చాలా మంది రైతులు తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లు పోగొట్టుకున్నారని, ఇప్పుడు చాలా మంది దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని వాటిని సరి చేయమని ప్రజలు కోరారు. రీ సర్వేలో సేకరించిన వివరాలును అనుసరించి పాస్ బుక్‌లు మంజూరు చేయవలసిందిగా, లేని యెడల మాకు సుమారు 100 సంవత్సరాల పైబడి ఉంటున్న రైతులకు పోజిషన్ సర్టిఫికేట్ ఇప్పించవలసిం దిగా మనవి చేసుకున్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



కంచిలి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
కార్తీక మాసంలో అయ్యప్ప పూజలు భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. కంచిలి స్టేట్ బ్యాంకు పైన గల రాజు గురుస్వామి సన్నిధానంలో గురువులు సూర్యనారాయణ స్వామి, తాతయ్య స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులందరూ అయ్యప్ప భక్తి పాటలను ఆలపించారు.


## అంబేద్కర్ గురుకుల హాస్టళ్ల పనులు వేగవంతం చేయండి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, అక్టోబరు 17 ప్రభాతవార్త:
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో అత్యవసరంగా చేయాల్సిన పనులను తక్షణమే వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న పనుల ప్రగతిపై శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమీక్షలో దుప్పలవలస (మైదానం పాత నిర్మాణాలు, రోడ్లు), శ్రీకాకుళం పెదపాడు (దోమతెరలు, డ్రైనేజీ, లీకేజీలు), ఆమదాలవలస (కొల్లివలస డార్మెటరీ, ప్రహరీ గోడ, శానిటేషన్, విద్యుత్తు), తామరపల్లి (ఆధునీకరణ, నీటి సరఫరా) హాస్టళ్లలో ఉన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులపై కలెక్టర్ చర్చించారు. ముఖ్యంగా కొల్లివలసలో మోడ్రన్ కిచెన్ కోసం రూ.15 లక్షలు, పలాస మమ్మతులకి రూ.10 లక్షలు అవసరమని అధికారులు తెలిపారు. నందిగాం హాస్టల్‌లో రూ.1.79 కోట్లతో జరుగుతున్న డైనింగ్ కం కిచెన్ హాల్, తరగతి గదుల నిర్మాణాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని గడువు విధించారు. మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుంచి నిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని హాస్టల్స్‌లో పారిశుధ్యం, మంచినీటి సౌకర్యం సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో, ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం, నాణ్యతలో రాజీ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో ఈఈ బి.రామకృష్ణ, డీఈఈ బి.శ్రీరాములు, జిల్లా కో ఆర్డినేటర్ వై.యశోద లక్ష్మి, వివిధ హాస్టళ్ల ప్రిన్సిపాల్స్‌కు పనుల పురోగతి నివేదికలు సమర్పించాలని సూచించారు.

## ప్రజల మద్దతుతో ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటం :మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్

కవిటి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):



ప్రజల మద్దతుతో ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాటం జరుగుతుందని మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలం లండారిపుట్టుగ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల మద్దతు సేకరించడానికి చేపట్టబడింది.జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్ నేతృత్వంలో కార్యక్రమం ప్రారంభమైంది. వారు గ్రామవాసులకు కోటి సంతకాల కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరించి, వినతిపత్రాలపై సంతకాలు సేకరించారు.అదేవిధంగా, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీలు మరియు అనుబంధ కమిటీల నియామకంపై చర్చలు కూడా జరిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్ ఉలాల భారతి దివ్య, రాష్ట్ర మహిళా సెక్రటరీ శిరీష, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నర్తు నరేంద్ర, మాజీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, వైస్ ఎంపీపీ పూడి నేతాజీ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## మీడియా సంస్థలపై దాడులు ఎంతమాత్రం తగదు

కొత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:



రాష్ట్రంలోని కొన్ని మీడియా సంస్థలపై దాడులు జరగడం, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచినట్లేనని కొత్తూరు మీడియా సంస్థల ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో పత్రికా కాపాడాలి...జర్నలిస్టులపై దాడులు మానుకోవాలంటూ నినాదాలు చేపట్టారు. సాక్షి దినపత్రికపై, పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు, దాడులు చేయటం ఎంతమాత్రం తగదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాపై దాడులు జరగడం సిగ్గుచేటని వారంతా అభివర్ణించారు. ఇటువంటి ఘటనలను సభ్యసమాజం సహించదన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం పట్ల కొత్తూరు మీడియా ప్రతినిధులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసారు. అనంతరం కొత్తూరు ప్రెస్ క్లబ్ సభ్యులు కొత్తూరు మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్ కొప్పల బాలకృష్ణకు వినతి పత్రాన్ని అందించారు.

## 100 శాతం అక్షరాస్యత సాధించాలి



సీతంపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
గిరిజన ప్రాంతాలలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని వయోజన విద్య డైరెక్టర్ వైకుంఠరావు స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేటలోని మండల మహిళా సమైక్య సమావేశ మందిరం ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ 2029 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 100 శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. ఉపాధి వేతనదారులు మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యులుగా తయారు కావాలన్నారు. వాలంటీర్లకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఎంపీడీవో బీబీ మిస్రో, ఏపిఎం కమలకుమారి. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



కవిటి, అక్టోబర్ 17, ప్రభాతవార్త
వృత్తిలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎంఈఓ ధనుంజయ మజ్జి, హెచ్ఎం శ్రీనివాస్ అన్నారు. మండలం కపాసుకుద్ది, ముత్యాలపేట పాఠశాలల నుంచి ఇతర పాఠశాలలకు బదిలీ అయిన ఉపా ధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మానంలో రంగారావు మాస్టారు, సురేష్ మాస్టారు, శ్రీదేవి మేడం, నివేదిత మేడం, మేరీ గ్రేస్ మేడం ఒకే వేదికపై సన్మానితులయ్యారు. ప్రధానోపాధ్యాయులు, మండల అధికారులు ఉపాధ్యాయుల కృషి, ప్రతిభకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం ఉపాధ్యాయులకు మానసిక మద్దతుగా నిలిచినది.

## వైద్యులు డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట

కంచిలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



ప్రభుత్వం ద్వారా గత ఏడాది ఇచ్చిన హామీలు నెరవేర్చని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 2800 పీహెచ్‌సీ వైద్యులు ఏపీపీహెచ్‌సీడీఏ ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టారు. ఛలో విజయవాడ పిలిపునిచ్చి ధర్నా చౌక్ కేంద్రంగా గత 13 రోజులు నుంచి సమ్మె చేస్తూ తమ న్యాయమైన హక్కులను ప్రభుత్వం గౌరవించి నెరవేర్చాలని కోరు తున్నా ప్రభుత్వం తమ వైపు చూడట్లేదని ప్రభుత్వ పీహెచ్‌సి వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ న్యాయమైన హక్కులు నెరవేరే వరకు సమ్మె విరమించమని తేల్చి చెప్పారు. టైమ్ బాండ్ ప్రమోషన్లు లేక ఒకే హోదాలో సేవలందిస్తున్న వైద్యాధికారులకు న్యాయం చెయ్యాలి, ఇన్ సర్వీస్ పీజీ కోటను పునరుద్దరించడం, నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు, గిరిజన ప్రాంతంలో సేవలందిస్తున్న వైద్యులకు 50శాతం మూలవేతనంను గిరిజన భత్యంగా మంజూరు చెయ్యడం, చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి 5000 భత్యం మంజూరు చెయ్యడం, స్థానికత్వం మరియు పట్టణ వైద్యాధికారులు సర్వీస్ అర్హత సమస్యలను పరిష్కరించడం మరియు ఇతర అన్ని దీర్ఘకాలిక సమస్యల పరిస్కారం కోసం గత 13 రోజులుగా డాక్టర్స్ సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కంచిలి మరియు ఎంఎస్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి తమ డాక్టర్ల నిరసనలకు ఏకీభవిస్తూ వారి డిమాండ్‌లను తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తమ నిరసన తెలిపారు.

## వీరఘట్టానికి సరికొత్త హంగులు

### సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, సుడా చైర్మన్



వీరఘట్టం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:
మండల కేంద్రం వీరఘట్టంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో సరికొత్త హంగులు ఏర్పడ్డాయి. సుడా సంస్థ 46 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను శుక్రవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సుడా చైర్మన్ కొరికాన రవికుమార్‌లు కలిసి ప్రారంభించారు. పాలకొండ రోడ్‌లోని పెట్రోల్ బంకు నుండి ఒట్టిగెడ్డ వంతెన వరకు సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ లైటింగ్‌తో వీరఘట్టం పట్టణమంతా ఎంతో సుందరంగా మెరిసిపోతూ ఇటు పాదచారులకు అటు వాహనదారులకు ఎంతో ఉపయోగకరంగా ఈ లైటింగ్ ఉండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలో వీరఘట్టాన్ని పరుగులు పెట్టిస్తా, అభివృద్ధిలో తన సొంత మండలం అయిన వీరఘట్టాన్ని పరుగులు పెట్టిస్తానని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి అంటే ఏమిటో తాను చేసి చూపించానని ఆయన అన్నారు. ముఖ్యంగా వీరఘట్టం మండలం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని ఇందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని ఆయన గుర్తు చేస్తూ మండల కేంద్రం వ్యాపార రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందే విధంగా రూపకల్పన చేయడమే కాకుండా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అన్ని కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజల సహకారంతో వీరఘట్టం పట్టణ రూపురేఖల్ని మారుస్తానని ఆయన చెబుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలు తమ సలహాలు కూడా అందించవచ్చునని ఆయన అన్నారు. సెంట్రల్ లైటింగ్‌తో వీరఘట్టం ఎంతో చూడముచ్చటగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, వీరఘట్టం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, వీరఘట్టం టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్లా హరిబాబు, తూముల రమేష్, జంపు శేఖర్, కూటమి నాయకులు చింత ఉమామహేశ్వరరావు, గొర్లె గౌరు నాయుడు, పొన్నాడ నాగేశ్వరరావు, మత్స వెంకటరమణ, వెలగాడ శ్రీనివాసరావు, సుడా సంస్థ అధికారులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీతో ఎంజాయ్ చేస్తారని గ్యారెంటీ ఇస్తున్నాం

## హీరో కిరణ్ అబ్బవరం



సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా కె- ర్యాంప్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కె- ర్యాంప్ సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు హైదరాబాద్ లో మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ యూనిట్ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ సతీష్ రెడ్డి మాట్లాడుతూ కిరణ్ అబ్బవరంను కొత్తగా చూపించాలనే ప్రయత్నంతో టీమ్ లోని ప్రతి ఒక్కరం వర్క్ చేశాం. అన్నీ అనుకున్నట్లుగా, చాలా ఫాస్ట్ గా 'కె- ర్యాంప్' మూవీ కంప్లీట్ చేశాం. ఒక ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ లో కిరణ్‌ని చూడబోతున్నాం. ఈ దీపావళి బాక్సాఫీస్ కు టాపర్ మా సినిమా కావాలని కోరుకుంటున్నా. మంచి ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. ఫ్యామిలీ అందరికీ నచ్చుతుంది. డైరెక్టర్ నాని తను అనుకున్న స్టోరీ కన్విక్షన్ తో రూపొందించారు. కిరణ్‌కి ఈ సినిమా మంచి హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ కామ్నా జెఠ్మలానీ మాట్లాడుతూ, ఈ సినిమాతో నాకు ఎమోషనల్ బాండింగ్ ఉంది. నేను చాలా గ్యాప్ తర్వాత కమ్ బ్యాక్ ఇస్తున్న సినిమా ఇది. మీ కోసం ఈ దీపావళికి పవర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ లోడ్ అవుతోంది. కిరణ్ ఒక పవర్ హౌస్ పర్ ఫార్మర్. ఆయనకు ఈ సినిమా పెద్ద సక్సెస్ ఇవ్వాలి. డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ ఫస్ట్ మూవీ చేసే అవకాశం కల్పించిన హాస్య మూవీస్ ను లైఫ్ లో మర్చిపోలేను. మమ్మల్ని రోజు ఫాలో చేసి చాలా ఫాస్ట్ గా షూటింగ్ చేసేలా మోటివేట్ చేశారు ప్రొడ్యూసర్ రాజేశ్. మా డీవోపీ సతీష్, ఎడిటర్ ఛోటా కె ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ వీళ్లందరి సపోర్ట్ వల్లే సినిమా ఇంత బాగా వచ్చింది. మీ అందరి సపోర్ట్ తప్పకుండా ఇస్తారని కోరుకుంటున్నా. అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ కె ర్యాంప్ మూవీ చూశాక ప్రేక్షకులు నన్ను మరింతగా ఇష్టపడతారు.ఇలాంటి మంచి రోల్ నేను చేయగలను అని నమ్మి అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ నానికి థ్యాంక్స్. అమా టీమ్ అంతా ఎంతో ప్యాషనేట్‌గా వర్క్ చేశారు. నాపై మీరంతా చూపిస్తున్న లవ్‌కు థ్యాంక్స్. ఈ నెల 18న కె ర్యాంప్ మూవీని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, కె- ర్యాంప్ మూవీకి మొదటి నుంచీ సపోర్ట్ అందిస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మేమంతా ఒక మంచి సినిమా చేశామనే నమ్మకం ఉంది. మంచి సినిమా చేసినప్పుడే మిమ్మల్ని థియేటర్స్ రమ్మని కాన్ఫిడెంట్ గా పిలుస్తాం. ఈ సినిమా అనుకున్నప్పుడే దీపావళి రిలీజ్ అని ఫిక్స్ అయ్యాం. ఖచ్చితంగా ఫ్యామిలీతో కలిసి నవ్వుకునే సినిమా అవుతుందని నమ్మాం. మేము అనుకున్న దానికంటే మూవీ ఇంకా బాగా వచ్చింది. మాకు వీలైనంత ప్రమోషన్ చేశాం. సాధ్యమైనంతగా మూవీని మీకు రీచ్ చేసేందుకు ప్రయత్నించాం. కె ర్యాంప్ మీ ఫ్యామిలీ అందరితో కలిసి కూర్చుని నవ్వుకునే మూవీ. నన్ను మా టీమ్ అందరినీ నమ్మండి సినిమా బాగా వచ్చింది. ఈ దీపావళి పండుగ కె ర్యాంప్ మూవీతో మరింత సరదాగా ఉంటుంది. నా ఫ్యాన్స్ అన్నా పిలిస్తే కరిగిపోతాను. అన్న మంచి సినిమా చేశాడని మీరు చెప్పుకునేలా ప్రతి సినిమాకు బెటర్ మెంట్ చేసుకుంటూ వస్తున్నా. మీరు గర్వపడేలా మూవీస్ చేస్తాను. ఈ నెల 18న థియేటర్స్ లో కె ర్యాంప్ ర్యాంపేజ్ చూస్తారు.. థియేటర్స్‌లోకి వెళ్లేముందు ఇది కంప్లీట్ ఎంటర్ టైనర్ అని గుర్తుపెట్టుకోండి. మీ టికెట్ డబ్బులు వృథా కావు. టికెట్ బుక్ చేయాలా వద్దా అనుకునేవారు కాన్ఫిడెంట్‌గా బుక్ చేసుకోండి మిమ్మల్ని గ్యారెంటీగా నవ్విస్తాం. ఈ సినిమాకు తప్పకుండా సక్సెస్ మీట్ ఉంటుంది. ఆ సక్సెస్ మీట్ లో నా టీమ్ అందరి గురించి మాట్లాడుతా అన్నారు.




**క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న అదితి..** తాజాగా బ్యూటీ అవార్డ్స్ 2025 ఈవెంట్ లో బేబీ డాల్ లా మెరిసింది. తెలుగు హీరోయిన్ అదితి రావు హైదరి తాజాగా బ్యూటీ అవార్డ్స్ 2025 ఈవెంట్ లో బేబీ డాల్ లా మెరిసింది. తాజాగా ముంబై జూహులోని జె డబ్ల్యూ మారియట్ బ్యూటీ అవార్డ్స్ తన 19వ ఎడిషన్ నిర్వహించింది. ఇక బ్యూటీ ప్రేన్యూర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ అందుకుంది.. అయితే ఈ అవార్డ్స్ వేడుకలో అదితి రావు హైదరి తన లుక్ తో అందరినీ ఆశ్చర్యపరచింది. బేబీ డాల్ లాంటి డ్రెస్సులో అద్భుతంగా కనిపించింది. గ్లామర్ అందాలు హైలైట్ అయ్యేలా టాప్ తో పాటు ఓ బెలూన్ లాంటి స్కర్ట్ తో స్టైల్ చేసింది. ఈ డ్రెస్ లో అదితీ రావు హైదరి అచ్చం బేబి డాల్ లాగే కనిపిస్తోంది. ఈ డ్రెస్ కి తగ్గట్టుగానే తన హెయిర్ కట్ కూడా మార్చుకుంది. డ్రెస్ కు తగ్గట్టుగా హెయిర్ కట్ చేయించుకొని తన కళ్ళతో హైలెట్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలను అదితి రావు హైదరి తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసుకోగా..ఈ ఫోటోలు చూసిన చాలా మంది జనాలు ఇదేంటి అదితి రావు హైదరి లుక్ ని ఇలా చేంజ్ చేసేసింది అని షాక్ అవుతున్నారు.

# 'తెలుసుకదా' దీపావళికి హ్యాపీ మెమొరీ అవుతుంది




స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ తెలుసు కదా. మిరాయ్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వం వహించారు. అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుసు కదా సినిమా నేను చేయాలని డిసైడ్ అయినప్పుడు నా మనసులో ఒక భయం ఉండేది. యాక్టర్‌గా కాదు రైటర్ గా భయం ఉండేది. ప్రతి సీన్లో పంచులు లేకపోతే థియేటర్ని హోల్డ్ చేయగలమా లేదా అనే భయం ఉండేది. . ఈ సినిమాని ఫ్రెండ్స్, పేరెంట్స్, ఫ్యామిలీ ఎవరితో కలిసి వెళ్లిన సరే ఎంజాయ్ చేస్తారు. వరుణ్ మిమ్మల్ని ఎంటర్టైన్ చేస్తాడు. శ్రీనిధి రాశి హర్ష ఈ పాత్రలన్నీ మీకు కనెక్ట్ అవుతాయి. దీపావళిని సేఫ్ గా సెలబ్రేట్ చేసుకోండి. తప్పకుండా ఈ దివాళికి సినిమాకి వెళ్ళండి. తెలుసు కదా సినిమా ఈ దీపావళికి మీకు హ్యాపీ మెమోరీ అవుతుంది.డైరెక్టర్ నీరజకోన మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నా ఫస్ట్ ఫిలిమ్. సినిమాకు వస్తున్నా రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఎమోషనల్ గా ఉంది. అందరి నుంచి అద్భుతమైన సపోర్టు వచ్చింది. ఆడియన్స్ సినిమాకు చానా అద్భుతంగా కనెక్ట్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్‌కి థాంక్స్. మా నిర్మాతలు విశ్వ, కృతి, హిరో సిద్దు, హీరోయిన్స్‌రాశి శ్రీనిధికి మా టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ వెరీ మచ్. టిల్లు మీ అందరిని నవ్విస్తే వరుణ్ అందరికీ కనెక్ట్ అవుతాడు. అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్

# 'ప్రభుత్వ సారాయి దుకాణం' పై మహిళా సమాఖ్య ప్రతినిధి ప్రెసిడెంట్స్ కంప్లైంట్

జాతీయ అవార్డు గ్రహీత నరసింహ నంది రచనా దర్శకత్వంలో ఎస్వీఎస్ ప్రొడక్షన్స్ శ్రీనిధి సినిమాస్ బ్యానర్ పై దైవ నరేష్ గౌడ, పరిగి స్రవంతి మల్లిక్ నిర్మాతలుగా ప్రేక్షకులు ముందుకు రారన్న చిత్రం ప్రభుత్వ సారాయి దుకాణం. ఇటీవల ఈ చిత్ర టీసర్ విడుదల కావడం జరిగింది. అయితే ఆ టీజర్ లోని డైలాగులు కొంత అసభ్యకరంగా ఉన్నాయంటూ చర్చలు వినిపించాయి. అలాగే ఈ చిత్ర టీచర్‌లో తెలంగాణ యాసను దుర్వినియోగం చేస్తూ ఆడవారిని అవమానిస్తూ డైలాగులు ఉన్నాయంటూ నేడు కొంతమంది మహిళలు స్పందించడం జరిగింది.

తెలుగు ఫిలిమ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి దామోదర ప్రసాద్‌ని కలిసి మహిళా సమాక్య ప్రతినిధులు కంప్లైంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా సమైక్య ప్రతినిధి దీపా దేవి మాట్లాడుతూ, "ప్రభుత్వ సారాయి దుకాణం అనే చిత్రం టీజర్‌లో మహిళలను కించపరుస్తూ డైలాగులు ఉన్నాయి. తెలంగాణలోని మహిళలు ఎంత నీచంగా మాట్లాడుతారా? అంతేకాక ఆడవారితో కూడా అటువంటి బూతులతో కూడిన డైలాగులు చెప్పించారు. భవిష్యత్తును ఎటు తీసుకువెళ్దాం అనుకుంటున్నారు? తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని ఏం చేద్దాం అనుకుంటున్నారు? ఈ చిత్రం విడుదలయితే మేము ఊరుకోము, ఖబర్దార్. దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత ఇటువంటి చిత్రాలు తీయడం అనేది చాలా తప్పు. మహిళలు మీకు అలా కనిపిస్తున్నారా? రాజకీయాలలోని మహిళల గురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈ సినిమాను విడుదల కానివ్వము. అవసరమైతే సంసార్ బోర్డును ముట్టడిస్తాం అన్నారు.మరొక మహిళ సమైక్య ప్రతినిధి నీరజ మాట్లాడుతూ రోజురోజుకు సినిమాలు తీసే విధానం దిగజారిపోతుంది. కేవలం డబ్బులు సంపాదించుకోవడం కోసం ఎలా పడితే అలా సినిమా తీస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సారాయి దుకాణం అనే టైటిల్ తో వస్తున్న చిత్రంలో తెలంగాణ యాసను అవమానిస్తున్నారు. ప్రపంచమంతా మన తెలంగాణ అభివృద్ధిని చూస్తుంటే ఇటువంటి నిజమైన భాషతో ఆడవారిని దూషిస్తూ ఇటువంటి సినిమాలు తీయడం, యువతను తప్పుదారి పట్టించేలా ఇటువంటి సినిమాలు తీయడం మంచిది కాదు. జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు ఇటువంటి చిత్రాలు చేయడం అనేది సరైనది కాదు. మీ ఇంట్లో ఆడవారు ఇటువంటి బూతులతో కూడిన భాషను ఉపయోగిస్తే మీరు ఊరుకుంటారా? ఈ సినిమాను నిలిపివేయకపోతే దర్శకుడు ఇంటిని ముట్టడిస్తాం. డబ్బు కోసం ఇటువంటి సినిమాలను చేయకండిఅని అన్నారు.ధనమ్మమాట్లాడుతూ,ఎంతో గౌరవంగా ఎన్నో పండుగలు వ్యవహరించే తెలంగాణ మహిళలను కించపరుస్తూ ఇటువంటి సినిమాలు చేయకండి. ప్రభుత్వ సారాయి దుకాణం సినిమాలో ఎన్నో బూతులు ఉన్నాయి. ఈ సినిమాను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాము. లేదంటే చాంబర్‌ను, సెన్సార్ బోర్డును ముట్టడిస్తాము.. అని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్ ముఖ్య కార్యదర్శి మాత్ర ప్రసాద్‌కి ఈ చిత్రాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతూ మహిళా సమస్యల ప్రతినిధులు దీపా దేవి, పద్మ, నీరజ, ధనమ్మ, చంద్రమ్మ, నసీమా తదితరులు వినతిపత్రం అందజేశారు.




# పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్‌గా శివాజీ ఫస్ట్ లుక్ రిలీజ్



శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ పై రెండవ ప్రాజెక్టుగా సుధీర్ శ్రీరామ్ రచన దర్శకత్వంలో వింటేజ్ బ్లాక్ బస్టర్ కపుల్ నటుడు శివాజీ, లయ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మరోసారి ఈటీవీ విన్ తో కలిసి శివాజీ పనిచేస్తున్నారు. 90ఖ్బి వెబ్ సిరీస్ లో శివాజీతో కలిసి నటించిన బాల నటుడు రోహన్, అలీ, ధనరాజ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్ గా కనిపించనున్న శివాజీ ఎంతో నిజాయితీపరుడైన వ్యక్తి. తప్పుని సమర్ధించని మనస్తత్వం, అన్యాయాన్ని సహించలేని క్యారెక్టర్. తన వల్ల మాత్రమే కాదు, ఏ ఒక్కరి వల్ల కూడా జనం ఇబ్బంది పడకూడదు అని ఆలోచించే మనిషి. భార్య బిడ్డలే ఇతని ప్రపంచం. వాళ్ళని ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమిస్తాడు. వాళ్ళ దాకా వస్తే ప్రాణం ఇవ్వడానికైనా వెనుకాడని మనిషి.

దీపావళి పండుగ సందర్భంగా ఈ చిత్రం నుండి పోస్టర్ విడుదలైంది. ఆ పాస్టర్ చూస్తుంటే గ్రామీణ వాతావరణంలో శ్రీరామ్ తన కుటుంబంతో కలిసి దీపావళి పండుగ చేసుకునేందుకుగాను దీపావళి పటాసులు తీసుకుని వెళుతున్నట్లు అర్థమవుతుంది. ఇక ఈ చిత్ర టైటిల్, చిత్రానికి సంబంధించిన ఇతర విశేషాలు చిత్ర బృందం వెల్లడించాల్సి ఉంది.

# రెడ్ డ్రెస్‌లో బుట్ట బొమ్మ.. ఫిదా అవుతున్న అభిమానులు



రెడ్ డ్రెస్‌లోబుట్ట బొమ్మలా కనిపిస్తున్న పూజహెగ్డేని అలా చూస్తూఉండిపోతున్నారు ఫాలోవర్స్. అంతేకాకుండా తన రొమాంటిక్ లుక్ తో స్మైలింగ్ ఫేస్ తో చూసే వాళ్లందర్నీ తన చూపుతోనే కట్టిపడేస్తుంది. ఈ డ్రెస్సు లో పూజ హెగ్డే ఫ్యాషన్ తో పాటు ట్రెడిషన్ ని కూడా ఎంత ఫాలో అవుతుందో అర్థం చేసుకోవచ్చు.గ్లామర్ గా కనిపించడంతోపాటు ట్రెడిషన్ ని ఫాలో అవుతూ పూజ హెగ్డే వేసుకున్న డ్రెస్సుపై చాలా మంది కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. అలా ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా ఉండే పూజ హెగ్డే తాజా స్టైలిష్ ఫోటోలకి మాత్రం చాలా మంది అభిమానులు ఫిదా అయిపోతున్నారు .

# సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేసిన 'జటాధర' ట్రైలర్

నవ దళపతి సుధీర్ బాబు మోస్ట్ ఎవైటెడ్ సూపర్‌నేచురల్ ఫాంటసీ థ్రిల్లర్ జటాధార నవంబర్ 7న థియేటర్లలోకి రానుంది. సూపర్‌స్టార్ మహేష్ బాబు ఈ సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ప్రేక్షకులకు టెర్రిఫిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది.

పురాతన కాలంలో సంపదను దాచడానికి 'పిశాచ బంధనం" అనే ఘోర మంత్రాన్ని ఉపయోగించేవారు. ఇది ఆ సంపదను కాపాడేందుకు రాక్షసాత్మల్ని ఆహ్వానించే మంత్రం. భూతాలు లేవని నిరూపించాలనుకునే ఒక స్కెప్టిక్ ఘోస్ట్ హంటర్, ఒకరి లోభం కారణంగా ఈ బంధనాన్ని భంగం చేస్తాడు. దీంతో"ధన పిశాచ" అనే శాపగ్రస్త దయ్యం మేల్కొంటుంది. ఒక చిన్నారి బలి జరగబోతోందన్న భయంకర కలతో, ఆ హంటర్ ఒక దుష్ట శక్తిని అడ్డుకోవడానికి బయలుదేరుతాడు. ఈ అల్లకల్లోలానికి అర్థం కాని దశలో ప్రారంభమవుతుంది శివుడు, సృష్టి .. వినాశనానికి ప్రతిరూపమైన ఆ దివ్య శక్తి. ట్రైలర్‌లో భూతపిశాచాలు, శాపగ్రస్త ఆలయాలు, ఆధ్యాత్మిక యుద్ధాలు కళ్ళు తిప్పుకోలేని విధంగా చూపించారు. ముఖ్యంగా సుధీర్ బాబు నేలపై వున్న రక్తం త్రాగుతూ తపస్సులోకి వెళ్ళే సన్నివేశం గూస్ బంప్స్ తెప్పించింది.



పాత్ర కోసం ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. సోనాక్షి సిన్హా ధన పిశాచిగా అదరగొట్టింది. అవసరాల శ్రీనివాస్, శిల్పా శిరోద్కర్ పాత్రలు ఆసక్తి రేకెత్తిస్తున్నారు.వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హారర్ ఎలిమెంట్స్ తో పాటు భారతీయ పురాణ వైభవాన్ని అద్భుతంగా చూపిస్తున్నాయి. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ గ్రాండ్ గా వుంది. రాజీవ్ రాజ్ సంగీతం ప్రతి రీచువల్ సీన్‌లోనూ టెన్షన్, థ్రిల్‌ని పెంచింది. జీ స్టూడియోస్ ,ప్రేరణ అరోరా ) సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం, డివోషనల్ ఫాంటసీ హారర్ జానర్ ని రిడిఫైన్ చేసేలా వుంది. ట్రైలర్ సినిమాపై బజ్ మరింతగా పెంచింది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది .

# రామాయణ ట్రైలర్‌పై క్రేజీ రూమర్స్




బాలీవుడ్ సినిమా అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న అవైటెడ్ చిత్రమే 'రామాయణ'. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా సాయి పల్లవి హీరోయిన్‌గా దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ భారీ విజువల్ వండర్ పై మంచి అంచనాలు ఉన్నాయి. ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ తోనే సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమా గ్లోబల్‌గా కూడా ఆకట్టుకుంటుంది అని అంతా నమ్ముతున్నారు.అయితే ఓ క్రేజీ బజ్ ఈ సినిమాపై ఇప్పుడు వినిపిస్తుంది. దీని ప్రకారం రామాయణ ట్రైలర్ కి ఆల్రెడీ ముహూర్తం ఫిక్స్ చేసినట్టు తెలుస్తుంది. అందుకోసం మేకర్స్ గ్లోబల్ వేదిక ఎంచుకున్నారట. ప్రముఖ హాలీవుడ్ ఈవెంట్ కామిక్ కాన్ ఈవెంట్ లో వచ్చే ఏడాది జూలై లో ఈ ట్రైలర్‌ని లాంచ్ చేయనున్నట్టుగా ఇపుడు వినిపిస్తుంది. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది. అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో యష్, సన్నీ డియోల్, కాజల్ అగర్వాల్‌లు కూడా నటిస్తున్నారు .